


# న్యూస్-9

సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 16 వెల : 4 శనివారం 28 డిసెంబర్ 2024 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

● పార్థివదేహం వద్ద మంత్రులతో కలసి శ్రద్ధాంజలి



న్యూఢిల్లీ,డిసెంబర్ 27: మాజీ ప్రధాని, ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సీఎంతోపాటు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి దామోదర రాజనర్సింహ, తెలంగాణ ఎంపీలు ఢిల్లీలోని మోతీలాల్ నెహ్రూ మార్గ్ వద్ద ఉన్న మన్మోహన్ సింగ్ నివాసానికి చేరుకున్నారు. పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్‌కు భారతరత్న ఇవ్వాలని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి డిమాండ్ చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం భారతదేశ ప్రజలకు తీర్చలేనటువంటి లోటన్నారు. 1991లో పీవీ నరసింహారావు ప్రధాని మంత్రిగా ఉన్నప్పుడు మొట్ట మొదటిసారిగా మన్మోహన్ సింగ్‌ను ఆర్థిక శాఖ మంత్రి నియమించారని గుర్తు చేశారు. 15 టన్నుల బంగారాన్ని కుదవపెట్టి ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చారన్నారు. భారతదేశ ఆర్థిక పరిస్థితి కుదేలైన సమయంలో ప్రధానిగా పీవీ నరసింహారావు, ఆర్థిక శాఖ మంత్రిగా మన్మోహన్ సింగ్ వచ్చారని వెల్లడించారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడానికి గల ముఖ్య కారకుడు

వివరాలు 2లో





# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

● ఇంటికి వెళ్లి నివాళి అర్పించిన రాష్ట్రపతి ముర్ము
● ప్రధాని మోడీ, అమిత్ షా తదితరుల శ్రద్ధాంజలి
● కేబినెట్ భేటీలో ఘనంగా నివాళి
● వారంపాటు దేశంలో సంతాపదినాలు
● అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు
● ప్రధాన కార్యాలయాలపై జాతీయజెండా అవనతం

/న్యూఢిల్లీ,డిసెంబర్ 27: భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నేత మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి ప్రధాని మోదీ, హోంశాఖ మంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా తదితర ప్రముఖులు నివాళులర్పించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతిపై రాజకీయ, సినీ ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూయడంతో దేశ ప్రజలు శోకసంద్రంలో మునిగిపోయారు. ఆయన పార్థివదేహానికి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్రమోదీ నివాళులర్పించారు. శుక్రవారం ఉదయం మన్మోహన్ నివాసానికి వెళ్లిన వీరు.. ఆయన భౌతికకాయం వద్ద అంజలి ఘటించారు. ఆయన కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ప్రధాని మోదీ మాట్లాడుతూ.. 'ఆర్థికవేత్తగా, సంస్కరణల

వివరాలు 2లో

# మన్మోహన్ కేబినెట్‌లో పనిచేయడం అదృష్టం

● తెలంగాణతో ఆయనది ప్రత్యేక అనుబంధం
● రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారని కెసిఆర్ ప్రకటన
● మన్మోహన్ అంత్యక్రియల్లో బిఆర్ఎస్ నేతలు
● ఘనంగా నివాళి అర్పించనున్న కెటిఆర్ బృందం
● కెసిఆర్ ఆదేశాలతో హస్తినకు పయనం



హైదరాబాద్,డిసెంబర్27: మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు భారత రాష్ట్ర సమితి నేతలు హాజరు కానున్నారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్, పార్టీ ఎంపీలు, ప్రతినిధులు నివాళులర్పించనున్నారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కావాలని కేటీఆర్, ఎంపీలను ఆ పార్టీ అధినేత ఆదేశించారు. ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్టుగా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారన్నారు. ఆయనతో తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని కేసీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు వరకు మన్మోహన్ అందించిన సహకారం తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోదు. తెలంగాణ కోసం పోరాడిన సమయంలో ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ అండగా నిలిచారు. మన్మో హన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో ఆయన అందించిన సహకారం

వివరాలు 2లో




## ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...




# నిజమైన రాజనీతిజ్ఞుడు మన్మోహన్

● దేశం కోసమే తన జీవితాన్ని ధారపోశారు ● మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తాం ● సీడబ్ల్యూసీ ప్రత్యేక సమావేశంలో తీర్మానం

/న్యూఢిల్లీ,డిసెంబర్ 27: మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతిపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సంతాప తీర్మానం చేసింది. మన్మోహన్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తామని సీడబ్ల్యూసీ తీర్మానం చేసింది. ఆయన నిజమైన రాజనీతిజ్ఞుడని, దేశం కోసమే తన జీవితాన్ని దారపోశారని గుర్తు చేసుకు న్నారు. ఏఐసీసీ కార్యాలయంలో సీడబ్ల్యూసీ సభ్యులు సమావేశమై సంతాప తీర్మానం చేశారు. శనివారం జరిగే మన్మోహన్‌సింగ్ అంతిమ సంస్కారాల నిర్వహణపై కూడా చర్చించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే, సోనియా, రాహుల్ గాంధీ, ప్రియాంక, తదితర నేతలంతా పాల్గొన్నారు. భారతదేశ రాజకీయ, ఆర్థిక రంగంలో మన్మోహన్ ఒక మహోన్నత వ్యక్తి అని, ఆయన చేసిన కృషి దేశాన్ని మార్చివేసిందని తెలిపింది. అందుకే ప్రపంచ వ్యాప్తంగా ఆయనకు గౌరవాన్ని తెచ్చిపెట్టిందని గుర్తుచేసుకున్నారు. 1990 ప్రారంభంలో ఆర్థిక మంత్రిగా భారతదేశ ఆర్థిక సరళీ కరణకు రూపశిల్పి అని కొనియాడారు. అసమానమైన దూర దృష్టితో వరుస సంస్కరణలను ప్రారంభించారన్నారు. దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి రక్షించడమే కాకుండా ప్రపంచ మార్కెట్లకు



కూడా తలుపులు తెరిచాయని స్మరణచేసుకున్నారు. నియంత్రణ సడలింపు, ప్రైవేటీకరణ మరియు విదేశీ పెట్టుబడుల ప్రోత్సాహం వంటి విధానాల ద్వారా భారతదేశం వేగవంతమైన ఆర్థిక వృద్ధికి పునాది వేశారని నేతలు నెమరువేసుకున్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా ఉద్భవించిందని కొనియాడారు. ఇది ఆయన ప్రతిభ, దార్శనికతకు నిదర్శనం అని సీడబ్ల్యూసీ పేర్కొంది. నిజమైనరాజనీతిజ్ఞుడుమన్మోహన్ సింగ్ అని పేర్కొంది.

## న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్







## మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# మన్మోహన్‌కు రేవంత్ నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సింగ్ అని మల్లు రవి కొనియాడారు. ఆ ఐదు సంవత్సరాలు ఆర్థిక ఇబ్బందులను బయటపడి ప్రగతి పథంలో ముందుకు వెళ్ళిందన్నారు. మన్మోహన్ సింగ్ అంటేనే సంస్కరణలకు పెట్టింది పేరని.. దేశం ఒక మహా నేతను కోల్పోయిందన్నారు. మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణల అడుగుజాడల్లోనే తదుపరి వచ్చిన ప్రధాన మంత్రులు నడుచుకున్నారని స్పష్టం చేశారు. ఆయనను గొప్ప ప్రధానిగా గుర్తించి సేవలను అందరూ తలచుకుంటున్నారన్నారు.

# మన్మోహన్‌కు ప్రముఖుల నివాళి

(మొదటి పేజీ తరువాయి)

సారథిగా మన్మోహన్ సింగ్‌ను దేశం గుర్తుంచుకుంటుంది. ఆర్‌బీఐ గవర్నర్ సహా అనేక కీలక పదవుల్లో దేశానికి సేవలందించారు. పీవీ హయాంలో ఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక ముఖచిత్రాన్ని మార్చివేశారు. దేశం, ప్రజల పట్ల ఆయన సేవాభావం స్మరించుకోదగినది. విలక్షణ పార్లమెంటేరియన్‌గా ఆయన సేవలు అందించారు. ఎన్నో కీలక పదవులు చేపట్టినా నిరాడంబర జీవితం గడిపారు. జాతీయ, అంతర్జాతీయ అంశాలపై ఆయనతో చాలాసార్లు మాట్లాడా. ఆయన మృతి విచారకరం. నా తరఫున, దేశ ప్రజల తరఫున శ్రద్ధాంజలి ఘటిస్తున్నా' అని మోదీ తెలిపారు. అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం ప్రకటించింది. మోడీ అధ్యక్షతన కేంద్ర కేబినేట్ అత్యవసరంగా సమావేశమై ఘనంగా నివాళి అర్పించింది. వారంపాటు సంతాపదినాలు ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. రాష్ట్రపతి భవన్ సహా అన్ని ప్రభుత్వ భవనాలపై జాతీయ పతాకాన్ని సగానికి అవనతం చేశారు. అటు ఏఐసీసీ ప్రధాన కార్యాలయంపైనా జాతీయజెండాను సగానికి దించారు. కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఏడు రోజుల పాటు కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుంది. 92 ఏళ్ల మన్మోహన్ సింగ్ వయసురీత్యా తలెత్తిన అనారోగ్య సమస్యలతో గత రాత్రి ఇంటివద్ద అకస్మాత్తుగా స్పృహ కోల్పోయారు. దీంతో కుటుంబసభ్యులు ఆసుపత్రిలో చేర్చగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. మన్మోహన్ పదేళ్ల పాటు దేశానికి ప్రధానిగా సేవలందించారు. అంతకుముందు ఆర్‌బీఐ గవర్నర్‌గా వ్యవహరించారు. ప్రధానిగా పీవీ నరసింహారావు హయాంలో ఆర్థిక మంత్రిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. మన్మోహన్ సింగ్ అంత్యక్రియలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించనున్నట్లు ఇప్పటికే కేంద్రం వెల్లడించింది. ఆయన మృతికి సంతాప సూచికంగా 7 రోజులు సంతాప దినాలను ప్రకటించింది. ప్రజల సందర్శనార్థం శనివారం ఆయన భౌతికకాయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యాలయానికి తీసుకురానున్నారు. శనివారం రాజ్‌ఘాట్ సమీపంలో ఆయన అంతిమ సంస్కారాలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్గాలు వెల్లడించాయి.

# అల్లు అర్జున్ బెయిల్ పిటీషన్ విచారణ

- సోమవారానికి వాయిదా వేసిన కోర్టు
- వర్చువల్‌గా పాల్గొన్న బన్నీ

/హైదరాబాద్,డిసెంబర్27: నటుడు అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణను నాంపల్లి కోర్టు సోమవారానికి వాయిదా వేసింది. బెయిల్ పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి పోలీసులు సమయం కోరారు. సంధ్య థియేటర్ ఘటనలో నాంపల్లి కోర్టులో జరిగిన విచారణకు వర్చువల్‌గా అల్లు అర్జున్ హాజరయ్యారు. విచారణను జనవరి 10కి నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. గతంలో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది. రిమాండ్ గడువు ముగియడంతో కోర్టు ముందుకు అల్లు అర్జున్ హాజరయ్యారు. డిసెంబర్ 4న ఆర్ టిసి క్రాస్ రోడ్డులో సంధ్య థియేటర్ లో పుష్ప 2 సినిమా విడుదల కావడంతో పాటు హీరో అల్లు అర్జున్ అక్కడికి రావడంతో తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందిన విషయం తెలిసిందే. మొత్తంగా టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రస్తుతం మధ్యంతర బెయిల్ మీద బయట ఉన్న అల్లు అర్జున్ రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం నాంపల్లి కోర్టులో పిటిషన్ వేశారు. మరోవైపు రెండు వారాల జ్యుడీషియల్ రిమాండ్ గడువు సైతం పూర్తి కావడంతో హైకోర్టు మధ్యంతర బెయిల్ ఇచ్చిన విషయాన్ని నాంపల్లి కోర్టుకు తెలిపారు. రెగ్యూలర్ బెయిల్ పిటిషన్ కోసం అల్లు అర్జున్ తరఫున ఆయన లాయర్లు కోర్టులో పిటిషన్ వేశారు. నాంపల్లి కోర్టు ఈ పిటిషన్ విచారణ స్వీకరించింది. కోర్టులో విచారణ ప్రారంభం కాగా, కౌంటర్ ధాఖలు చేసేందుకు పబ్లిక్ ప్రాసిక్యూటర్ సమయం కోరారు. దాంతో నాంపల్లి కోర్టు తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. అల్లు అర్జున్ నేరుగా కాకుండా వర్చువల్ గా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారణకు హాజరయ్యారు. మొదట అల్లు అర్జున్ విచారణకు వస్తారని నాంపల్లి కోర్టు వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. అయితే వర్చువల్‌గా హాజరు అవుతారని ఆయన తరఫున లాయర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లగా, అల్లు అర్జున్ అభ్యర్థనను కోర్టు మన్నించింది. నాంపల్లి కోర్టు విధించిన జ్యుడీషియల్ రిమాండ్ గడువు నేటితో ముగియనుందని విచారణ జరిపారు. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా 4వ తేదీన సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో రేవతి అనే మహిళ చనిపోగా, ఆమె కుమారుడు కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. థియేటర్ వద్ద తొక్కిసలాట కేసు విచారణనూ సైతం నాంపల్లి కోర్టు వాయిదా వేసింది. జనవరి 10వ తేదీన తదుపరి విచారణను చేపట్టనున్నట్లు కోర్టు వెల్లడించింది. అల్లు అర్జున్ రిమాండ్ పై సైతం అదేరోజు విచారణ జరగనుంది.

# మన్మోహన్ కేబినేట్‌లో పనిచేయడం అదృష్టం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్‌కు భారాస తరఫున ఘన నివాళులు' అని కేసీఆర్ పేర్కొన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు బీఆర్‌ఎస్ ముఖ్య నేతలు ఢిల్లీకి బయల్దేరారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాజ్యసభ ఎంపీలు, పలువురు నాయకులు శుక్రవారం సాయంత్రం ఢిల్లీకి బయల్దేరి వెళ్లారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళులర్పించనుంది. అంత్యక్రియల్లో పాల్గొని మన్మోహన్ సింగ్‌కు బీఆర్‌ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారని కేసీఆర్ పేర్కొన్నారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న నాకు, టీఆర్‌ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను. ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్‌ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివ దేహానికి ఘన నివాళు లర్పించిన మంత్రి పొన్నం ప్రభాకర్...



న్యూఢిల్లీ,డిసెంబర్ 27: భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన అత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. భారతదేశం ఆర్థికవేత్త, నిరాడంబరి ఒక గొప్ప మహెూన్నత వ్యక్తిని కొల్పోయిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. దేశ రూపురేఖలే మార్చేసిన ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని ఆయన సేవలను కొనియాడారు. దశాబ్ద పాలనలో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని తిరుగులేని శక్తిగా మార్చారని పేర్కొన్నారు. ఉపాధి హామీ చట్టం, ఆహార భద్రత, సమాచార హక్కు చట్టం ఇలా ఎన్నో సంస్కరణలు చేసి దేశ రూపురేఖలు మార్చారని మంత్రి పొన్నం ప్రభాకర్ కొనియాడారు. ప్రధానిగా ఉన్న సమయంలోనే 15వ లోకసభలో తాను పార్లమెంట్ సభ్యుడిని అని ఎన్నో సమావేశాల్లో ప్రధాని తో కలిసి పాల్గొన్నానని ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్లమెంట్ లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టే సమయంలో నేతలందరినీ ఒక్కతోటి పైకి తీసుకురావడానికి సమావేశం ఏర్పాటు చేసి తెలంగాణ పట్ల తనకంటూ ఉన్న అభిమానాన్ని చాటుకున్నారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కీలక పాత్ర వహించిన మన్మోహన్ సింగ్ ఇకలేరు అనే వార్త తీవ్రంగా కలిసి వేస్తుందని, తెలంగాణ ప్రజల గుండెల్లో మన్మోహన్ సింగ్ చిరస్థాయిగా నిలుస్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసు

- 31 వరకు కెటిఆర్‌ను అరెస్ట్ చేయొద్దు
- హైకోర్టులో విచారణ..31కి వాయిదా



/హైదరాబాద్,డిసెంబర్27: ఫార్ములా ఈకార్ రేసింగ్ కేసులో మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ వాయిదా పడింది. కేటీఆర్‌ను ఈనెల 31 వరకు అరెస్ట్ చేయవద్దంటూ హైకోర్టు ఆదేశించింది. విచారణను డిసెంబర్ 31కి వాయిదా వేసింది. కాగా.. ఫార్ములా ఈరేస్ కేసుకు సంబంధించి ఇప్పటికే హైకోర్టు డిసెంబర్ 30 వరకు కేటీఆర్‌కు నాట్ టు అరెస్ట్ ఇచ్చిన విషయం తెలిసిందే. కేటీఆర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని, అరెస్ట్ చేయవద్దని గత విచారణలో హైకోర్టు ఆదేశించింది. శుక్రవారం ఫార్ములా ఈరేస్ కేసు హైకోర్టులో విచారణకు రాగా.. ఏసీబీ అధికారులు కౌంటర్ దాఖలు చేశారు. అలాగే ఏసీబీ మరో పిటిషన్ కూడా దాఖలు చేసింది. కేటీఆర్ నాట్ టు అరెస్ట్ ఆదేశాలను ఎత్తివేయాలని పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌కు సంబంధించి కౌంటర్ దాఖలు చేయాల్సిందిగా కేటీఆర్, రాష్ట్ర ప్రభుత్వానికి న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను డిసెంబర్ 31 వరకు వాయిదా వేసింది. ఇప్పటి వరకు 30 వరకు ఉన్న నాట్ టు అరెస్ట్‌ను.. మరొక్క రోజుకు హైకోర్టు ధర్మాసనం పొడిగించింది. ఈనెల 31న నాట్ టు అరెస్ట్ పిటిషన్‌పైన అలాగే ఫార్ములా ఈ రేసింగ్‌కు సంబంధించి నమోదైన కౌంటర్‌పై కూడా హైకోర్టు పూర్తి స్థాయిలో విచారణ జరపనుంది. ఇప్పటి వరకు ఫార్ములా ఈరేస్ వ్యవహారానికి సంబంధించి సుదీర్ఘంగా వాదనలు వినిపించిన తర్వాత కేటీఆర్‌కు హైకోర్టు స్వల్ప ఊరటనిచ్చింది. అయితే దాన్ని కూడా ఎత్తివేయాలని, పూర్తి స్థాయిలో విచారణ జరపాలని ఏసీబీ పిటిషన్‌లో పేర్కొంది. ఈ సమయంలో కేటీఆర్‌కు బెయిల్ మంజూరు చేసినా, రిలీఫ్ ఇచ్చినా, నాట్ టు అరెస్ట్ ఇచ్చినా విచారణకు ఇబ్బందికర వాతావరణం ఉంటుందని ఏసీబీ వెల్లడించింది. నాట్ టు అరెస్ట్‌ను ఎత్తివేయాలని ఏసీబీ మరో పిటిషన్‌ను వేసింది. ఆ పిటిషన్‌కు సంబంధించి ప్రతివాదిగా కేటీఆర్‌ను చేర్చారు. దీంతో కేటీఆర్ కౌంటర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. డిసెంబర్ 31న ఫార్ములా ఈ కార్ రేస్‌పై ప్రభుత్వం వేసిన పిటిషన్‌పైన వాదనలు కొనసాగుతాయి. అలాగే నాట్ టు అరెస్ట్‌పై కేటీఆర్ కౌంటర్ దాఖలు చేసిన తర్వాత వాదనలు జరుగనున్నాయి. ఈ రెండు అంశాలపై డిసెంబర్ 31న ఇరువర్గాల వాదనలు విన్న తర్వాత తెలంగాణ హైకోర్టు ఎలాంటి నిర్ణయం తీసుకోబోతుంది అనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

# నోరు తెరిస్తే సీఎం రేవంత్‌వి పచ్చి అబద్ధాలు

- బీసీల జనాభా ఎంతో తెలియకుండా

రిజర్వేషన్ ఎలా ప్రకటిస్తారు : ఎమ్మెల్సీ కవిత

/హైదరాబాద్, డిసెంబర్27: సీఎం రేవంత్‌రెడ్డి పచ్చి అబద్ధాలు ఆడుతాడని, అందులో భాగంగానే ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చాడని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. బీసీల రిజర్వేషన్ పెంపుపై స్పష్టత ఇవ్వకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరపడానికి వీల్లేదని కవిత అన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డి డిక్లరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ పేర్కొన్నదని చెప్పారు. బీసీ సంఘాలతో హైదరాబాద్‌లోని తన నివాసంలో ఎమ్మెల్సీ కవిత సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. బీసీల జనాభా ఎంతో తెలికుండా హామీ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు. జనాభాలో సగానికిపైగా బీసీలు ఉన్నారని చెప్పారు. కానీ 42 శాతం అని కాంగ్రెస్ ఎలా చెబుతుందో అంతుపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండానే ఎన్నికలు నిర్వహిస్తారా.. అనే అనుమానాలు కలుగుతున్నాయని చెప్పారు. 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా ఎన్నికలు నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీ డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఇచ్చిన తర్వాత, బీసీ జనాభాను వెల్లడించిన తర్వాతే ఎన్నికలపై ఆలోచన చేయాలని డిమాండ్ చేశారు.

# మన్మోహన్ మృతికి కాంగ్రెస్ సంతాపం

- వారంపాటు రాజకీయ కార్యకలాపలకు దూరం
- పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్,డిసెంబర్27: మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతితో వారం రోజుల పాటు సంతాప దినాలుగా కాంగ్రెస్ ప్రకటించింది. ఇప్పటికే రాష్ట్రంలో ప్రభుత్వం కార్యాలయాలకు, విద్యాసంస్థలకు శుక్రవారం సెలవును ప్రకటించారు. నేటి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాలతో పాటు జనవరి 3వ తేదీ వరకు అన్ని రాజకీయ కార్యక్రమాలు రద్దు చేస్తున్నట్లు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మన్మోహన్ సింగ్ మృతికి ఆయన సంతాపం తెలిపారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పేర్కొన్నారు. మన్మోహన్ సింగ్ ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో అనేక ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. డాక్టర్ మన్మోహన్ సింగ్ సద్గుణం, నిష్కళంకమైన చిత్తశుద్ధి ఉన్న వ్యక్తి అని అన్నారు. నవ భారతదేశానికి నిజమైన వాస్తుశిల్పిలలో డాక్టర్ మన్మోహన్ సింగ్ ఒకరని అన్నారు. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం వార్త తనను తీవ్ర దిగ్భ్రాం÷–రతికి గురిచేసినట్లు తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గ్టటెక్కించిన మహా ఆర్థిక మేధావిగా ఆయన్ను కొనియాడారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మరిచిపోదన్నారు. నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలన్నారు.




# న్యూ ఇయర్ గిఫ్ట్‌ల పేరుతో మోసం

- సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి
- హెచ్చరించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



/హైదరాబాద్,డిసెంబర్27: కొద్దిరోజుల్లో కొత్త సంవత్సరంలో అడుగుపెట్టబోతున్నాము. అయితే కొత్త సంవత్సర వేడుకలపై సైబర్ కేటుగాళ్లు ఫోకస్ పెట్టారు. న్యూయర్ విషెస్ అంటూ అమాయకులను దోచుకునే ప్లాన్‌లో ఉన్నారు. దీనిపై ముందుగానే అలర్ట్ అయిన సైబర్ క్రైం అధికారులు ప్రజలకు తగు సూచనలు జారీ చేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర ప్రజలకు సీనియర్ ఐపీఎస్, టీజీ ఆర్టీసీ ఎండీ వీ.సీ.సజ్జనార్ ఎక్స్ వేదికగా హెచ్చరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షల పేరుతో ఉన్నదంతా దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు ఎ÷–లాన్ వేశారని, అలర్ట్‌గా ఉండాలని తెలిపారు. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వారి చేతికి చిక్కి ఖాతాలు ఖాళీ చేసుకోవడమే కాదు, ఫోన్లలో ఉన్న వ్యక్తి గత సమాచారం అంతా పోగొట్టుకోవాల్సి వస్తుందన్నారు. న్యూ ఇయర్ విషెస్ చిత్రాలు, సందేశాలను మీ పేరుతో సహా తయారు చేసుకొని ఇతరులకు పంపవచ్చని, ఇందుకోసం ఈ కింది లింకుపై క్లిక్ చేసి వివరాలు నమోదు చేస్తే చాలని స్మార్ట్ ఫోన్లకు సందేశాలు పంపిస్తున్నారు. పొరపాటున వాటిపై క్లిక్ చేశారంటే తిప్పలు తప్పవన్నారు. ఆండ్రాయిడ్ ప్యాకేజీ కిట్(ఏపీకే) ÷ల్స్ రూపంలో పంపే ఈ గూఢచర్య అప్లికేషన్ ఒకసారి ఫోన్లోకి జొరబడిందంటే అందులోని సమస్త సమాచారం నేరగాళ్ల అధీనం లోకి వెళ్లిపోతుందన్నారు.

# రౌడీ షీటర్లను ఉక్కుపాదంతో అణిచి వేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా






**వరంగల్ :** ప్రజలకు ఇబ్బందులకు గురిచేస్తూ, చట్టవ్యతిరేక కార్యకలపాలకు పాల్పడే వ్యక్తులకతో పాటు రౌడీషీటర్లను ఉక్కుపాదంతో అణిచివేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. నెలవారి సమీక్షాలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ శుక్రవారం కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపిలు,అదనపు డిసిపి,ఎసిపిలు,ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ ,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, అస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రొడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసంఏవిధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. ఈ సమావేశంలో నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకొవాల్సిన ముందస్తూ చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడంతో పాటు, అధికారులకు పోలీస్ కమిషనర్ పలుసూచనలు చేస్తూ పెండిరగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకొవాల్సి వుంటుందని. మిస్సింగ్ కేసుల పరిష్కారం కోసం ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని, నిజాయితీగా పనిచేయాలని, సివిల్ పంచాయితీలకు దూరంగా వుండాలని, తప్పుడు కేసు నమోదు చేయవద్దని, పోలీసులు అప్రమత్తంగా లేకుంటే శాంతి భద్రతలు అదుపు తప్పుతుందని. ప్రధానంగా ముందస్తూ సమాచారంతో పాటు, రౌడీ షీటర్ల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమచారం సేకరించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిసిపిలు రాజమహేంద్రనాయక్, రవీందర్, ఏఎస్పి మనాన్ భట్, అదనపు డిసిపి రవితో పాటు ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ కుటుంబాన్ని పరమార్శించిన సీఎం చంద్రబాబు, పాల్గొన్న నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



ఢిల్లీలో శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, తోటి టీడీపీ ఎంపీలు, కేంద్ర మంత్రులతో కలిసి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి భారత మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి పూలమాలతో నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మృతి చెందిన మన్మోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా వేట సాగించాలి

**- అతిక్రమిస్తే కఠిన చర్యలు - ధవళేశ్వరం, బొబ్బర్లంక గ్రామస్తులతో కొత్తపేట డీఎస్పీ గోవిందరావు**



**డా. బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట:** ఆత్రేయపురం మండలం బొబ్బర్లంక - ధవళేశ్వరం సరిహద్దుల్లో కాటన్ బ్యారేజి వద్ద మత్స్యకారులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చేపలు, రొయ్యల సీడ్ వేట సాగించాలని కొత్తపేట డీఎస్పీ వై.గోవిందరావు సూచించారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి.వి.కృష్ణారావు ఆదేశాల మేరకు గోవిందరావు అధ్యక్షతన గురువారం కొత్తపేట డీఎస్పీ కార్యాలయంలో బొబ్బర్లంక, ధవళేశ్వరం గ్రామాలకు చెందిన ఫిషర్ మేన్ సొసైటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు వర్గాల వారితో పోలీసులు చర్చించారు. రొయ్యల సీడ్ వేట కోసం ఘర్షణలు పడకుండా ఎవరి పరిధిలో వారు వేట సాగించాలని సూచించారు. ఏదైనా సమస్య ఉన్నట్లయితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని వివాదాలు, గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ వివాద పరిష్కారం కోసం తదుపరి సమావేశంలో చేపల వేట, రొయ్యలు వేటకు సంబంధించి సూచనలు ఇస్తామని అప్పటివరకు శాంతియుతంగా వేట సాగించాలని సూచించారు.ఎవరైనా నిబంధనలను అతిక్రమించి ప్రవర్తించినట్లయితే వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రావులపాలెం రూరల్ సిఐ, సి.హెచ్.విద్యాసాగర్, ఆత్రేయపురం ఎస్సై ఎస్.రాము ఆత్రేయపురం తహాశీల్దార్ రాజేశ్వరరావు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధానమంత్రి మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో ఘనంగా నివాళులు

**మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి**



**మంథని, చేరాలరవీందర్,డిసెంబర్ -27 (న్యూస్ 9):** మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి మృతికి సంతాపంగా శుక్రవారం రోజు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌక్ లో వారి చిత్రపటానికి పూలమాలవేసి కొవ్వొత్తులతో ఘన నివాళు లర్పించిన మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి, బూడిద తిరుపతి, బెజ్జంకి డిగంబర్ లతో పాటు తదితరులు ఉన్నారు.

# పీఎం కిసాన్ అర్హత పొందేందుకు రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి

**కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడి**





కొత్తపేట : భూమి ఉన్న రైతులు పీఎం కిసాన్ అర్హత పొందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీలో చేయించుకోవాలని కొత్తపేట నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వెల్లడించారు త్వరలో నమోదు కార్యక్రమం మొదలవుతుందని భూమి ఉన్న రైతులు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాల్సిందిగా ఆయన కోరారు. రిజిస్ట్రే చేయించుకున్న వారికి రైతుకు ఒక యూనిక్ ఐడి అనేది క్రియేట్ చేయబడుతుందని ఈ నెంబర్ ద్వారానే పీఎం కిసాన్ రైతు పథకానికి అర్హత పొందుతారని సత్యానందరావు తెలియజేశారు.అగ్రికల్చరల్ ఏ.డి.ఈ యమ్.వెంకట రామారావు మండలంలోని వాడపాలెం సత్యానందరావు స్వగృహానికి శుక్రవారం నాడు విచ్చేసి పై విషయాలను ఎమ్మెల్యే బండారుకు తెలియజేశారు. ప్రతినెల రైతులకు సంబంధించిన విషయాలను పొందుపరుస్తూ ముద్రించిన పాడి పంటలు పుస్తకాన్ని ఎమ్మెల్య కి అగ్రికల్చర్ ఏడిఏ అందించారు.రైతులకు సంబంధించిన అనేక విషయాలను బండారు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతు భరోసా పేరును అన్నదాత సుఖీభవ గా పేరు మార్చిన సంగతే అందరికీ విధితమే..ఈ పథకం పొందాలన్నా కూడా ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా కలిగి ఉండాలని అగ్రికల్చర్ కొత్తపేట ఏడిఈ యమ్.వెంకట రామారావు తెలియజేశారు.ప్రతి గ్రామంలో రైతు సేవా కేంద్రాల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ కార్యక్రమం జరుగును. భారత ప్రభుత్వం చేపడుతున్న ఫార్మర్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం అగ్రికల్చర్ అసిస్టెంట్ లేదా హార్టికల్చర్ అసిస్టెంట్ అధికారి నమోదు చేయదురు. భూమి గల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.ఈ ఫార్మర్ రిజిస్ట్రీ కు కావలిసిన పత్రాలు ఆధార్ కార్డు నకలు,పట్టాదారు పాస్ బుక్ లేదా 1బి అడంగల్ నకలు. మొబైల్ నెంబర్ కి వచ్చే ఓటిపి నెంబర్ ద్వారా రిజిస్ట్రేషన్ నమోదు అవుతుందన్నారు .రైతు తప్పనిసరిగా మొబైల్ ఫోన్ తీసుకుని వెళ్లాలన్నారు జనవరి నెలలో రైతులకు అందించే పీఎం కిసాన్ డబ్బులు జమ కావాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవలసినదిగా అగ్రికల్చరల్ ఏడిఏ వెంకట రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో గుబ్బల మూర్తి,ఆత్మ ఎటిఎం , యమ్. నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# టీబీ రహిత సమాజ నిర్మాణం అందరి బాధ్యత

**సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి...**




**మంథని / పెద్దపల్లి, చేరాల రవీందర్ నేత, డిసెంబర్-27 ( న్యూస్ 9):** క్షయ ( టీబి )రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని దేశంలో 324 జిల్లాల్లో నిర్వహిస్తుందని అందులో పెద్దపెల్లి జిల్లా ఉందని దానిని పెద్దపల్లి జిల్లా ప్రజలు ఉపయోగించుకోవాలని పెద్దపల్లి జిల్లా టిబి సీనియర్ చికిత్స పర్యవేక్షకులు దేవ తిరుపతి తెలిపారు. జిల్లాలోని రాఘవపుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కొత్తపల్లి లో పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలోని కొత్తపల్లి గ్రామంలో ప్రభుత్వం నిక్షయ్ శిబిర్100 రోజుల పథకంలో భాగంగా జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీమతి అన్న ప్రసన్న కుమారి ఆదేశాల మేరకు జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ కె,వి.సుధా కర్ రెడ్డి ఆధ్వర్యంలో క్షయ శిబిరాన్ని నిర్వహించారు.దీర్ఘకాలిక వ్యాధిగ్ర స్తులలో స్క్రీనింగ్ పరీక్షలు, లక్షణాలున్నటువంటి వారి నుండి కఫాన్ని సేకరించి ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.పి.పి.ఎం కె.ప్రభాకర్,ఎం,ఎల్,హెచ్, పి, శ్రీ హర్ష ,హెచ్.ఈ.ఓ సాంబయ్య,తిరుపతమ్మఏ,ఎన్,ఎం. సరోజ, ఆశాలు సరోజ,స్వప్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల కొవ్వొత్తు లతో సంతాపం తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- మండల పార్టీ అధ్యక్షులు అయిలి ప్రసాద్**

**- మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమాదేవి - సురేష్ రెడ్డి - పాక్స్ చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, చేరాల రవీందర్ నేత, డిసెంబర్ -27( న్యూస్ 9):** మంథని డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం పట్ల కొవ్వొత్తు లతో సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ



డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు. వారు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు.ఒక ఆర్థిక వేత్తగా,ఒక అధ్యాపడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా,రాజ్యసభ సభ్యుడిగా,ప్రతిపక్ష నాయకుడిగా,ప్రధానమ ంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని కొనియాడారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం పూడ్చలేనిదని అన్నారు. మన్మోహన్ సింగ్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆయిలి ప్రసాద్,మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సీనియర్ కాంగ్రెస్,యూత్ కాంగ్రెస్ నాయకులు కుడుదుల వెంకన్న, బూడిద శంకర్,ఎరుకల ప్రవీణ్,కొండ శంకర్,పెరవేణ లింగయ్య,మంథని సత్యం,రావికంటి సతీష్,మంథని రాకేష్,కొత్త శ్రీనివాస్, మంథని సురేష్,లైసెట్టి రాజు,పర్శవేనా మోహన్, ఎరుకల రమేష్ బాబు,పోరండ్ల రంజిత్,బూడిద రమేష్,చంద్రు విజయ్,రామ్ రాజశేఖర్,ఆరేల్లి కిరణ్,తాటి శ్రీధర్,కుడుదుల రాము,పార్వతి కిరణ్,మంథని శ్రీనివాస్,అక్కాపాక సాధి, జంజర్ల శైలేందర్,రాధారపు నితీష్,అర్ల జ్ఞాని,జాఫర్, ఏసాన్,రమేష్,శ్రీనివాస్,సురేష్,రాకేష్, శివకృష్ణ, సాయికిరణ్,నగేష్,సుదర్శన్,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో కన్నుల పండువగా అయ్యప్ప స్వామి శోభయాత్ర

మండల పూజ ఉత్సవంలో నృత్యాలు చేసిన దీక్షాపరులు...



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -27 ( న్యూస్ 9):** శ్రీ అయ్యప్ప స్వామి శోభయాత్రను దీక్షాపరులు, భక్తులు మంథని పట్టణంలో శుక్రవారం కన్నుల పండువగా నిర్వహించారు.స్వామి దింతన తోం.. తోం.. అయ్యప్ప దింతన తోం.. తోం.. స్వామియే అయ్యప్ప.. శరణమప్ప అయ్యప్ప.. అంటూ దీక్షా పరులు అయ్యప్ప స్వామి శోభ యాత్రను మంథని పుర వీధుల గుండా వైభవంగా నిర్వహించారు.స్థానిక అయ్యప్ప ఆలయంలో స్వామి వారికి ఉదయం అరట్టు మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.మంథని గోదావరి నది తీరంలో ఉదయం స్వామి ఉత్సవ విగ్రహానికి దీక్ష పరులంతా చక్ర స్నానాన్ని కన్నుల పండువగా జరిపించారు.ఆనంతరం ప్రత్యేకంగా ఆలంకరించిన మండపంలో వివిధ రకాల పూలతో స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి ఎరుకలగూడెం,బస్టాండ్, అంబేద్కర్‌క్,గాంధీక్, పెంజేరుకట్టల మీదుగా ఆలయం వరకు స్వామి శోభయాత్రను దీక్షా పరులు, భక్తులు ఎంతో వైభవంగా నిర్వహించారు.డీజే సౌండ్స్?తో అయ్యప్ప స్వామి పాటలకు దీక్షా పరులు ఆనందోత్సవాల మధ్య నృత్యాలు చేస్తూ.. స్వామిని స్మరిస్తూ పాటలు పాడారు.స్వామి ప్రత్యేక రథ ఆలంకరణ,దీక్షా పరుల నృత్యాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. శోభయాత్రలో వెళ్తున్న స్వామి వారిని భక్తులు దర్శించుకోవడంతో పాటు కానుకలు,హారతులిస్తూ, కొబ్బరి కాయలు కొడుతూ, స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. శోభయామానంగా జరిగిన స్వామి వారి ఊరేగింపులో పూజారులు నాగేంద్రశర్మ, భద్రయ్య,దీక్షా పరులు నొడ్నాల శ్రీనివాస్, ఎంఎస్.రెడ్డి,కంది కృష్ణారెడ్డిలతో పాటు పలువురు దీక్షా పరులు, ఆలయ కమిటీ సభ్యులు,అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

# నిరుపేద వ్యవసాయ కార్మికులందరికీ 12 వేలు ఇవ్వాలి

**లబ్ధిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి - వ కా స జిల్లా కార్యదర్శి బూడిద గణేష్**



**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్-27 (న్యూస్ 9):** వ్యవసాయ కార్మిక సంఘం పెద్దపెల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ అధ్యక్షతన ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.... ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఉపాధి హామీ పథకం ద్వారా వంద రోజులు పూర్తిచేసిన కూలీలకు 12000 ఇస్తామని ప్రకటించడాన్ని వ్యవసాయ కార్మిక సంఘం ఖండిస్తుందని అన్నారు ఈ పథకంలో కేవలం ఉపాధి కూలీల మాత్రమే తీసుకుంటామని అనడం సరికాదని అన్నారు రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు వ్యవసాయ కార్మికులు 40 లక్షల మంది ఉంటే కేవలం 15 లక్షల మందికి మాత్రమే ఈ పథకం వర్దింపజేస్తామనడం నిరుపేదలను పథకానికి దూరం చేయడమేనని అన్నారు ఉపాధి హామీ పథకాన్ని ఆధారంగా తీసుకుంటే మున్సిపాలిటీ పట్టణాల్లో ఉండే పేదలు ఈ పథకానికి దూరమైతారని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి గ్రామాలలో భూమిలేని వారిని గుర్తించి భూమిలేని కార్డు ఇవ్వాలని సూచన చేశారు. ప్రభుత్వ నిబంధనలను సవరించి గ్రామసభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన నిరుపేదలకు పథకం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్,బి.ఎస్.పి నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్,దళిత ఐక్యవేదిక నాయకులు బూడిద తిరుపతి,విద్యార్థి సంఘం జేఏసీ నాయకుడు బెజ్జంకి దిగంబర్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏల్పుల సురేష్, డి.వై.ఎఫ్.ఐ జిల్లా ఉపాధ్యక్షులు గొరింకుల సురేష్,సామాజిక ఉద్యమ నాయకులు ఇరువురాల ప్రసాద,అంబేద్కర్ సంఘం నాయకులు జంజర్ల శ్రీనివాస్, నందు, తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెడ్తం...

**పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్న ఏసీపీలు - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని, చేరాలరవీందర్, డిసెంబర్ -27( న్యూస్ 9):** కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లా పని చేస్తున్న పోలీసులు తమ పద్దతి మార్చుకోకపోతే పక్కాగా పోలీస్‌స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డులు పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ హెచ్చరించారు. శుక్రవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రామగుండం, మంచిర్యాల ఏసీపీలు దేశంలో అత్యుత్తమైన పోలీస్‌శాఖకే మచ్చ తెచ్చారని, ఒక వార్డు మెంబర్ కాని ఓ కాంగ్రెస్ నాయకుడికి ఇంటికి వెళ్లి శాలువాలు కప్పించుకున్నారని ఆయన అన్నారు. ఒకప్పుడు పోలీస్ అధికారులు వస్తే పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి మర్యాదపూర్వకంగా శాలువాలు కప్పే వారని, కానీ ఈనాడు నాయకుడి ఇండ్లలోకి వెళ్లి పోలీసులే శాలువాలు కప్పించుకునే దౌర్భాగ్యంఎక్కడా చూడలేదన్నారు. రామగుండం, మంచిర్యాల ఏసీపీలు పోలీస్ వ్యవస్థను అపహస్యం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎవరిపేరు చెప్పితే వాళ్లపై కేసులు పెడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలోయాక్టివ్‌గా పనిచేస్తున్న వారిపై కేసులు పెట్టి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన తెలిపారు. రామగిరికి చెందిన పూదరి సత్యనారాయణగౌడ్‌పై గత ఆరు మాసాల్లో 9కేసులు నమోదు చేశారని, అందులో 4కేసులు ఒక్కరోజే పెట్టారన్నారు. ఒక్కటే అంశంపై ఒక్క వ్యక్తిపై నాలుగు కేసులు నమోదు చేశారని, అయితే ఒక్క అంశంపై కేసులు పెట్టవద్దనే నిబంధనలు ఉన్నా మంచిర్యాల, రామగుండం ఏసీపీలు బేఖాతరు చేశారన్నారు.దేశంలో గొప్ప రాజ్యాంగం ఉందని, ఆ రాజ్యాంగాన్ని రాహుల్ గాంధీ చేతిలో పట్టుకుని తిరుగుతున్నాడని, అయితే మంథనిలో మాత్రం ప్రజాస్వామ్యం మాత్రం ఖూనీ చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటీవల జనగామలో ఓ వీఏఓను కలెక్టర్ తొలగిస్తే కోర్టు ఆశ్రయించాడని, ఈ క్రమంలో వీఏఓ ఎలాంటి అవినీతికి పాల్పడలేదని రుజువు కావడంతో కలెక్టర్‌పై కేసుకు కోర్టు సిఫారసు చేసిన విషయాన్నిపోలీసులు గమనించాలన్నారు. కోర్టులు, వ్యవస్థలు ఉన్నాయని, వాటిని మరిచి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. గతంలో 2010లో ఎలాగైతే పోలీసుకు కాంగ్రెస్ కండువా కప్పామో అదే రీతిలో పోలీస్ స్టేషన్‌లకు కాంగ్రెస్ పార్టీ బోర్డుల ఏర్పాటుకు సిద్దం అవుతున్నామన్నారు. చందుపట్ల రణధీర్ అనే వ్యక్తి పూదరి సత్యనారాయణగౌడ్, మల్క రామారావుపై ఫిర్యాదు చేస్తే 420 చీటింగ్ కేసు పెట్టారని, అందులో ఎవరికి సంబంధం లేదన్నారు. అలాగే మరో కేసులో పూదరి సత్యనారాయణగౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని, అసలు అక్కడ ఎస్సీలే లేరని ఆయన వివరించారు. ఇలా భయభ్రాంతులకు గురి చేయాలని చూస్తే ఎవరూ భయపడరని అన్నారు. ప్రభుత్వంలో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు తాము చెల్లించే పన్నులేనని, ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరించడం సరికాదన్నారు. కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి వాళ్లు ఎవరి పేరు చెప్పితే వాళ్లపై కేసులు పెట్టడం మానుకోవాలని, ఇప్పటి వరకు నమోదైన కేసులపై స్పందించలేదని, పోలీసులు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వెళ్లి అక్కడే తేల్చుకుంటామని ఆయన స్పష్టం చేశారు. రాజ్యాంగంపై ప్రమాణం చేసి వచ్చింది కాంగ్రెస పార్టీకి పని చేయడానికా అని ఆయన ప్రశ్నించారు. దిగజారి కాంగ్రెస్ నాయకుడి ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడం ఎందుకని ఆయన ఎద్దేవా చేశారు. పోలీసులు నమోదు చేసిన కేసులు, కాంగ్రెస్ నాయకుల ఇండ్లకు వెళ్లి శాలువాలు కప్పించుకోవడంపై డీజీపీకి, సీఎంకు, గవర్నర్‌కు, చీఫ్ జస్టిస్‌కు దరఖాస్తు చేస్తామని, అలాగే అన్ని వేదికలను ఆశ్రయిస్తామని ఎవరిని విడిచిపెట్టమని ఆయన స్పష్టం చేశారు.ఈ సమావేశం లో కౌన్సిలర్ కాగితపు సమ్మయ్య,ఏగోలపు శంకర్ గౌడ్, పోతుపెద్ది కిషన్ రెడ్డి, తగరం శంకర్ లాల్, శంకేషి రవీందర్, పూదరి సత్యనారాయణ గౌడ్, నూనె కుమార్, బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్



**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -27( న్యూస్ 9):** మంథని నియోజక వర్గం ముత్తారం మండలంలోని ఓడేడు గ్రామంలో శుక్రవారం రోజు శ్రీపతి ఉమా – జగన్ నివాసంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. అయ్యప్ప స్వామి ఆశీర్వాదంతో మంథని నియోజకవర్గం ప్రజలందరూ సుఖశాంతులతో, అష్టైశ్వర్యాలతో,పాడి పంటలతో మంథని ప్రాంతం సుభిక్షంగా ఉండాలని ఆ స్వామి వారి ఆశీర్వాదం అందరిపై ఉండాలని కోరుకున్నట్లు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తెలిపారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు

### కలవేన శ్రీకాంత్ ముదిరాజ్



**మంథని / పెద్దపల్లి, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -27 ( న్యూస్ 9):**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్నారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నామని...దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావని ఆయన సేవలను ఈ సందర్భంగా గుర్తుకు చేశారు.కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ చేసిన సేవలు దేశం ఎన్నటికి మరిచిపోదని పేర్కొన్నారు.నిజాయితీ, మంచితనం, సమర్థవంతంగా పని చేయడంలాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి నేర్చుకోవాలని సూచించారు.ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. తన ప్రగాఢ సానుభూతి తెలియ జేసిన పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ కలవేన శ్రీకాంత్.

## శీలం రాజ్ కుమార్ కు ఎల్ ఓ సి మంజూరు చేయించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు

### - 2.5 లక్షల ఎల్ఓసి పత్రాలు అందజేత



**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -27(న్యూస్ 9):** పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని శ్రీపాదకాలనికి చెందిన శీలం రాజ్ కుమార్ అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో వైద్య%శీ% పొందుతూ సహాయం కొరకు రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు తెలపగా వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రెండున్నర లక్షలు మంజూరు చేయించి తన వ్యక్తిగత సహాయకుని తో హైదరాబాద్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం రోజు వారి కుటుంబ సభ్యులకు ఎల్ వో సి పత్రాలు అందజేశారు. మంత్రి శ్రీధర్ బాబుకు వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి మృతి సంతాప సందేశం తెలిపిన రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న

**- సీఎన్సీ పట్టణ అధ్యక్షులు కాటం సత్యం - యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్**




**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -27 ( న్యూస్ 9):**
మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీపాద భవన్ కార్యాలయంలో శ్రద్ధాంజలి ఘటించి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు రోడ్డ బాపన్న , సిఎన్సి పట్టణ అధ్యక్షులు కాటం సత్యం, నియోజకవర్గ యువజన అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, పార్టీ నాయకులు మాట్లాడుతూ....మన దేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారు నిన్న రాత్రి మృతి చెందడం పట్ల మన రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సెలవు దినంగా ప్రకటించింది. ఆయన ఆర్థిక మంత్రిగా, వాణిజ్య మంత్రిగా, ఆర్థిక సలహాదారుగా మన దేశం ఆర్థిక సంక్షోభంలో ఉన్నప్పుడు ఆర్థిక సంస్కరణలు తీసుకోవాల్సిన నాయకులు , రెండు సార్లు ప్రధానమంత్రిగా చేసిన ఘనత మన్మోహన్ సింగ్ గారికి దక్కుతుందన్నారు. భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం చాలా బాధాకరమని, ప్రభుత్వాన్ని ఎటువంటి సమస్య లేకుండా నడిపిన సమర్థ నాయకుడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులోనూ కీలక పాత్ర పోషించి... మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషి చేసిన మహానుభావుడు. విద్య హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ చట్టం వంటి కీలక నిర్ణయాలు ప్రధాని మన్మోహన్ సింగ్ కాలంలోనే అమల్లోకి వచ్చాయని, నేడు భౌతికంగా మన్మోహన్ సింగ్ గారు దూరమైన ఆయన, ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరం పునర్ అంకితమవుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉచిత గర్భ కోష్ వ్యాధుల చికిత్స శిబిరం



**వర్ధన్నపేట, డిసెంబర్ 27 (న్యూస్ 9)** వర్ధన్నపేట మండలం కట్రియాల గ్రామములో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించ నైనది ధమ్మన్నపేట పశువైద్య అధికారి డా.మలోత్ రాజేందర్ నాయక్ హాజరై ఈ శిబిరం నకు వచ్చిన పాడి పశు వులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో 56 పశు వులు రాగా 18 ఎదకు రాని 22 దూడలకు నట్టల నివారణ మందులు 2 గేదెలకు కృత్రిమ గర్భధారణ 8 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపారు.ఈ కార్యక్రమంలో నరుకుడు వెంకటయ్య , ఏ ఏం సి . చైర్మన్ వర్ధన్నపేట గోపాలమిత్ర సూపర్వైజర్ ఏంపటి రాజేశ్వర్ రావు, గోపాలమిత్రులు,మల్లెపాక సంపత్,సుదగోని గోపాల్,గుజ్జరి రాజు,మైదం రజిత,పాడి రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# రోడ్డు ప్రమాదంలో ఐదు ఆవులు మృతి

**- ముక్కోటి దేవతా స్వరూపమే గోమాత...**
**- గోవుల రక్షణకు చెర్యలేవి....?**
**- గోమాత ను రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది....!**
**- గోవులను వదులుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి...?**
**- ఈ పాపానికి బాధ్యులెవరు...?**





**మంథని, చేరాలరవీందర్ నేత, డిసెంబర్ -27 ( న్యూస్ 9):** ప్రత్యేక్ష దైవంగా పూజించపడే గోవుల సంరక్షణ విషయంలో ఇటు యజమానులు అటు ప్రభుత్వాలు నిర్లక్షంగా వ్యవహారిస్తుండడం గోవుల పాలిట శాపంగా మారింది.శు క్రవారం ఉదయం మంథని మున్సిపల్ పరిధిలోని గంగాపురి సమీపంలో వాహనం ఢీకొనడంతో ఐదు ఆవులు మృతి చెందిన సంఘటన చూసిన వారందరికీ కంటతడి పెట్టించింది. హృదయాన్ని కలిసి వేసే ఈ సంఘటనకు గో యజమానులు, మున్సిపల్ పాలకులు, వాహనదారుడు ముగ్గురుని బాధ్యులుగా “తలా పాపం తిల పిరికేడు” అన్న చందంగా ప్రజలు భావిస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అయ్యో పాపం అనే వారే తప్పితే కఠిన చర్యలు తీసుకోవడంలో సంబంధిత శాఖలు ముందుకు వెళ్లకపోవడం గో యజమానుల ఆగడాలకు ఊతమిచ్చినట్లు అవుతుంది. సమీప ప్రాంతంలోని సీసీ కెమెరాలు పరిశీలించి ఈ ప్రమాదానికి కారణమైన వాహనదారున్ని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి ప్రమాదాలు మరొక్కసారి జరగకుండా ముఖ్యంగా మున్సిపల్ పాలకులు అధికారులు నితిష్టమైన కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గోమాతను ఎంతో పవిత్రంగా భావించే (పూజించే) మన దేశంలో గోవులకు ఈ దుస్థితి నెలకొనడం శోచనీయం. గోవులు రోడ్ల పైన అన్నమో రామచంద్రా అంటూ పడిగాపులు గాస్తుండడం అందరినీ కలిచి వేస్తుంది. హొటల్ వద్ద, టీ కొట్టుల వద్ద, ఆసుపత్రుల వద్ద, ప్రయాణ ప్రాంగణాల వద్ద, ఎక్కడ భోజనాలు జరుగుతుంటే అక్కడ నడిరోడ్లపై పచార్లు కొడుతూ గోవులు కాలం వెలదీస్తున్నాయి. గోవుల యజమానులు ఉదయం పాలు పితుక్కుని దర్జాగా బయటికి వదిలి పెడుతున్నారు. వాటి సంరక్షణ పై ఎలాంటి బాధ్యత తీసుకోకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనంగా పేర్కొనవచ్చు. స్థానిక మున్సిపాలిటీ గ్రామపంచాయతీ వారు గోమాత యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో వారు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. బజార్ల పై గోవులు కనపడితే వాటిని బంజర్ దొడ్లలకు గాని లేదా గోశాలకు గాని తలిస్తే గో యజమానుల నిర్లక్ష్యాన్ని అరికట్టిన వారవుతారని మున్సిపల్ పాలకులు గ్రహించకపోవడం శోచనీయం. కొందరు మాత్రం గోవులను చేరదీసి వాటికి పౌష్టికాహారాన్ని అందిస్తుండడంతో అవి ఉదయాన్నే యజమాని ఇంటి నుండి సరాసరి వారి ఇంటి వద్దకు వచ్చి పుష్టిగా వారు పెట్టిన పదార్థాలను ఆరగించి వెళు తున్నాయి. గోవులు ఘోషించిన నాడు మానవుని మనగాడకే ప్రమాదం వాటిల్లే పరిస్థితులు ఏర్పడతాయని ప్రతి ఒక్కరూ గ్రహించాలి. నడిరోడ్లపై సంచరిస్తున్న గోవులను కొందరు దుర్మార్గులు వాటిని చంపుకోతినే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా గో వద కేంద్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. గోవులు ప్రకృతికి ఒక వరం లాంటివి. సమాజంలో ఉన్న ధనవంతులు, రాజకీయ నాయకులు, చట్టం, న్యాయవ్యవస్థ వారి వారి పరిధిలో గో సంరక్షణపై త్రికరణ శు ద్ధితో పనిచేస్తే గోవులు ఎదుర్కొంటున్న ఈ దుస్థితిని పూర్తిగా మార్చి వేయవచ్చని గోమాత ప్రేమికుల అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గో సంరక్షణకై ఎన్ని చట్టాలు తీసుకువచ్చినా అవి కింది స్థాయిలో అమలు కాకపోవడం స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యానికి దర్పణం పడుతుంది. ఇప్పటికైనా స్థానికంగా ఉన్న గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు గో సంరక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టి, గోమాత యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి చర్యలు చేపడితే తప్ప ఈ సమస్యకు పరిష్కారం లభించదు. ప్రతినిత్యం చట్ట సభల్లో ఎన్నో చట్టాలు తీసుకువస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గోవుల సంరక్షణకై పగడ్బందీగా కట్టుదిట్టమైన చట్టాలు తీసుకువచ్చి గోవులను రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేయాలి

### ఎమ్మార్పీఎస్ టీవీఎంఎస్పి ఇన్చార్జ్ మాసాని గోపాల్



**వర్ధన్నపేట, డిసెంబర్ 27 (న్యూస్ 9)** పర్వతగిరి మండల కేంద్రంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఇటీవల కాలంలో ఎస్సీ వర్గీకరణ పై సుప్రీం కోర్టు సానుకూల తీర్పు ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణిపై పర్వతగిరి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టీవీఎంఎస్పి ఇన్చార్జ్ మాసాని గోపాల్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వర్గీకరణ ధ్యేయంగా గత 30 ఏళ్లుగా పనిచేస్తున్న మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మాదిగ దండోరా అనే నినాదంతో ఎన్నో ఆటుపోట్లను అవరోధాలను ఎదుర్కొని బహుజన అభివృద్ధికి కోసం పోరాడి సాధించుకునే దిశగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని తెలుపుతూ వర్గీకరణ పోరాటం తుది దశకు చేరుకోవడంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ధోరణిపై కృష్ణ మాదిగ ఆదేశ్ ఆదేశానుసారంగా ఫిబ్రవరి 3వ తేదీన జరిగే లక్ష డప్పులు వేల గొంతుకలు అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని త్వరగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని మాదిగ మాదిగ ఉపకులాలు నిర్వహించబోతున్నామని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ బిరు మహేందర్ మాదిగ మరియు బరిగెల బాబు మాదిగలు తెలిపారు ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు బొట్ల భాస్కర్ మాదిగజంగిలి బాబు మాదిగ తెలంగాణ అంబేద్కర్ సంఘ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జొన్న నరసన్న, మాదిగ మాజీ సర్పంచ్ చిన పాక శ్రీనివాస్, మాదిగ గోలి సుధాకర్ మాదిగ, జిల్లా ధర్మయ్య మాదిగ దెబ్బట నరసయ్య మాదిగ, మాసాని యాకూబ్ మాదిగ, జిల్లా కనకయ్య మాదిగ, జీడి గట్టయ్య మాదిగ, బోట్ల కనకరాజు మాదిగ, బొట్ల మధు మాదిగ, చిన్న పెల్లి శీనుమాదిగ, తాళ్ల రమేష్ మాదిగ, గారే జయరాజు మాదిగ, లక్ష డప్పులు వేయి గొంతుకలు సంస్కృతిక వర్ధన్నపేట ఇంచార్జ్ యాలాద్రి మాదిగ, డప్పు యుగేందర్ మాదిగ, డెక్క అశోక్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యాకయ్య మాదిగలు తదితరులు పాల్గొన్నారు

## ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్

### జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం – జక్కి శ్రీకాంత్



**వర్ధన్నపేట, డిసెంబర్ 27 (న్యూస్ 9)**
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మాజీ మండలాధ్యక్షుడు , జాతీయ జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ మాట్లాడుతూ భారతదేశాన్ని ఆర్థిక సంక్షోభం నుండి కాపాడిన ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడిగా పేరున్నా గొప్ప ఆర్థికవేత్త భారతదేశ మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరమని ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఆర్బిఐ గవర్నర్గా ఆర్థిక శాఖ మంత్రిగా ఈ దేశానికి ప్రధానిగా విదేశానికి సేవలు అందించడం జరిగిందని ప్రధానమంత్రి కాలంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం సమాచార హక్కు చట్టం విద్యా హక్కు చట్టం లాంటి ఎన్నో చట్టాలను తయారు చేసిన ఘనత మన్మోహన్ సింగ్ కి చెందుతుందని అన్నారు. ఇలాంటి గొప్ప నాయకుడికి భారత ప్రభుత్వం భారత దేశ అత్యున్నత గొప్ప పురస్కారమైనా భారతరత్న తో ఆయనను గౌరవించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మాదిగ ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు మిద్దపాక రవీందర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మరిపట్ల అంజయ్య, మాదిగ రాజ్యాధికార పోరాట సమితి రాష్ట్ర నాయకులు ఈరల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జనగాం చంద్రమౌళి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాకోబు నాయక్, సంకినేని సుధాకర్, రమేష్, యువజన నాయకులు వినయ్, రాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటన్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**వర్ధన్నపేట,డిసెంబర్ 27 (న్యూస్9)** మాజీ ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ మృతికి సంతాపంగా హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం నందు శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు దేశానికి ఆయన చేసిన సేవలను



స్మరించుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటనీ,దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి మన్మోహన్ గారని,ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనత వారికే దక్కుతుందని,ఎటువంటివివాదాలు లేకుండా 10 సంవత్సరాలు ప్రధానిగా పనిచేసి వివాహ రహితుడగా పేరు పొందారని,తెలంగాణ రాష్ట్ర ఏర్పాట కూడా శ్రీమతి సోనియా గాంధీ ,మరియు అప్పటి పోరాడని మన్మోహన్ సింగ్ సారథ్యంలోనే సాధ్యం కావడం జరిగిందనీ,కేంద్ర మంత్రిగా వారు చేసిన సేవలు దేశం ఎన్నటికీ మార్చిపోదని,సోనియా గాంధీ కి ప్రధానిగా అవకాశం వచ్చినప్పటికి మన్మోహన్ సింగ్ ఆర్థిక మంత్రిగా తీసుకు వచ్చిన ఆర్థిక సంస్కరణల దృష్ట్యా ప్రధాని పదవిని వారికి ఇవ్వడం జరిగిందని,వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని కోరుకుంటున్నట్లు ఈ సంధర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల డివిజన్ స్థాయి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు కుటుంబాలకు ఎస్పీ పరామర్శ

**ములుగు :** అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టు నేతలు బడే చొక్కారావు, కొయ్యాడ సాంబయ్య ఇళ్లను జిల్లా ఎస్పీ శబరీష్ శుక్రవారం సందర్శించారు. తాడ్వాయి మండలం కాల్వపల్లిలో బడే చొక్కారావు ఇంటికి వెళ్లి.. తల్లి బతుకమ్మకు నిత్యావసరాలు అందించారు. గోవిందరావుపేట మండలం మొద్దులగూడెంలో సాంబయ్య ఇంటికి కూడా వెళ్లారు ఎస్పీ. సాంబయ్య భార్య సుజాతకు నిత్యావసర సరుకులు అందించారు.ఈ సందర్భంగా ఎస్పీ శబరీష్ మాట్లాడుతూ.. బడే చొక్కా రావు, కొయ్యాడ సాంబయ్య అడవి వీడి జనంలోకి రావాలని ఎస్పీ శబరీష్ పేర్కొన్నారు. చొక్కా రావు, సాంబయ్యపై ఉన్న రివార్డులతో పాటు ఇండ్ల మంజూరుకు ములుగు ఎస్పీ హామీ ఇచ్చారు.

## లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్ మృతి

**హైదరాబాద్:**పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రసంస్థ లష్కరే తోయిబా డిప్యూటీ చీఫ్ హాఫీజ్ అబ్దుల్ రెహ మాన్ మక్కి మరణించారు. అతడు ముంబై ఉగ్రదాడి ప్రధాన సూత్రధారి హాఫీజ్ సయీద్ బావమరిది. అతడు గత కొంత కాలంగా మధుమేహంతో బాధపడుతున్నాడు. ఇవాళ ఉదయం గుండెపోటుతో లాహోర్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మరణించినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి.16 ఏళ్ల క్రితం అంటే 2008 నవంబర్ 26న పాకిస్థాన్ కేంద్రంగా పనిచేసే లష్కరే తోయిబా ముఠాకు చెందిన 10 మంది ఉగ్రవాదులు ముంబైలో మారణహోమానికి పాల్పడ్డారు. కొబాలా సముద్ర తీరం వెంబడి దక్షిణ ముంబైలోకి ప్రవేశించిన ఈ ముఠా తాజ్ మహల్ ప్యాలెస్ హొటల్ సహా అనేక ప్రాంతాల్లో విచక్షణారహితంగా దాడులు జరిపారు. ఈ దాడుల్లో 166 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ 26/11 ముంబై ఉగ్ర దాడులకు మక్కి ఆర్థిక సాయం అందించారు.మే 2019లో మక్కిని పాకిస్థాన్ ప్రభుత్వం అరెస్ట్ చేసింది. లాహోర్‌లో గృహనిర్బంధంలో ఉంచింది. 2020లో టెర్రర్ ఫైనాన్సింగ్‌కు సంబంధించిన కేసుల్లో పాకిస్థాన్ కోర్టు అతడిని దోషిగా తేల్చింది. ఈ మేరకు జీవిత ఖైదు విధించింది.

## ఏపీలో కరెంట్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ పోరుబాట

**అమరావతి :** కరెంట్ ఛార్జీల పెంపుపై వైసీపీ పోరుబాటను నిర్వహించింది. చంద్రబాబు నాయకత్వం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే భారీగా విద్యుత్ ఛార్జీలు పెంచిందని ఆరోపిస్తు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహించింది. రాష్ట్రప్రజలపై రూ. 15 వేల కోట్ల అదనపు భారం మోపిందని ఆరోపించింది. ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# వరంగల్ జిల్లాలో పులి సంచారం.. రైతులు జర జాగ్రత్త..!

**వరంగల్ :** తెలంగాణలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో పులుల సంచారం అధికమై పోయింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, ములుగు జిల్లాల్లో పులులు సంచరిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా వరంగల్ జిల్లాలో పులి సంచారం కలకలం సృష్టిస్తోంది. నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామ శివారులో పులి సంచరిస్తున్నట్లు అధికారులు నిర్ధారించారు. స్థానికంగా ఉన్న పంట పొలాల్లో పులి పాదముద్రలను అధికారులు గుర్తించారు. పులి సంచారం నేపథ్యంలో రైతులు, స్థానికులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

ఇటీవల తాడ్వాయి అడవుల్లో సంచరించిన పెద్దపులి మళ్లీ జాడ లేకుండా పోవడం అనుమానాలకు తావిస్తోం ది. పది రోజులుగా వైల్డ్‌లైఫ్ అధికారులు పులి పాదముద్రలను గుర్తించగా, గత శనివారం లవ్వాల అటవీ ప్రాంతం మీదుగా లింగాల అడవుల్లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. అప్పటినుంచి కదలికలు కానరాకపోవడంతో పెద్దపులి క్షేమమేనా? వేటగాళ్లతో ప్రమాదం పొంచి ఉందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రెండేళ్ల క్రితం ఇదే లింగాల ప్రాంతంలో ఓ పులి వేటగాళ్ల ఉచ్చుకు బలైన నేపథ్యంలో అటవీ అధికారులు



పులి జాడ కోసం అన్వేషిస్తున్నారు. రెండేళ్ల క్రితం మహారాష్ట్ర అడవుల నుంచి తాడ్వాయి మండలంలోని అడవులకు వచ్చిన పులి ఇదే లింగాల అటవీ ప్రాంతంలో వేటగాళ్లు అడవి జంతువుల కోసం అమర్చిన ఉచ్చుకు బలైంది. నాలుగు నెలల తర్వాత స్పెషల్ పార్టీ పోలీసులకు పులి ఎముకలు కనిపించడంతో అధికారులకు సమాచారమిచ్చారు. వారు పరిశీలించి అది పులి కళేబరంగా నిర్ధారించి ట్రాప్‌లు ఏర్పాటు చేసిన వారిని గుర్తించి కేసులు నమోదు చేశారు.అయితే పది రోజుల క్రితం తాడ్వా యి అడవుల్లోకి ప్రవేశించిన పులి ఇప్పటివరకు ఇతర ప్రాంతాలకు వెళ్లలేదు. దీంతో అధికారులకు సవాల్‌గా మారింది. గతంలో జరిగిన సం ఘటన పునరావృతం అవుతుందేమోనని ఆందోళన చెందుతున్నారు. పులి సురక్షితంగా ఇతర ప్రాంతాలకు వెళ్లేలా అటవీ గ్రామాల ప్రజలను ఎప్పటికప్పుడు కలుస్తూ పులికి హాని తలపెట్ట వద్దని, ఒకవేళ పులి వల్ల ఏదైనా నష్టం జరిగితే అటవీ శాఖ భరిస్తుందని అవగాహన కల్పిస్తున్నారు. కానీ వేటగాళ్లు అవి పాటిస్తారా అనే అనుమానం లేకపోలేదు. శనివారం లవ్వాల అటవీ ప్రాంతంలో పులి పాదముద్రలు గుర్తించినప్పటికీ రెండు రోజులుగా పులి జాడ కనిపించడం లేదు. అధికారులు బృందాలుగా ఏర్పడి రెండు రోజులుగా నాలుగు వైపులా పులి జాడ కోసం వెతుకుతున్నారు. అయినప్పటికీ పులి జాడ లేకపోవడంతో అధికారుల్లో కలవరం మొదలైంది. పులి సురక్షితంగా ఉందా? లేదా వేటగాళ్ల ఉచ్చుకు చిక్కిందా? అని తలలు పట్టుకుంటున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పులి జాడ కోసం విస్తృతంగా గాలిస్తున్నా ఫలితం ఉండడం లేదు. దీంతో పులి కనిపించకపోవడం జిల్లా వైల్డ్‌లైఫ్ అధికారులకు నిద్రలేకుండా చేస్తున్నది.

# వీడిన పార్శిల్ మృతదేహం చిక్కుముడి.. అదుపులో నిందితులు



**అమరావతి :** ఏపీ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన పశ్చిమ గోదావరి జిల్లా యండగండిలో పార్శిల్‌లో వచ్చిన మృతదేహం కేసును పోలీసులు ఛేదించారు. ఈ సందర్భంగా కేసుకు సంబంధించిన వివరాలను పశ్చిమగోదావరి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మీవెల్లడించారు. ఆస్తిని కాజేసేందుకు వేసిన పన్నాగంలో పర్లయ్య అనే అమాయకుడిని హత్య చేశారని వివరించారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు శ్రీధర్ వర్మ, రెండో భార్య రేవతి, ప్రియురాలు సుష్మ పాత్ర ఉందన్నారు.ఎండకల్లి గ్రామంలో నివాసముంటున్న తులసి అనే మహిళ ఇంటికి పార్శిల్ రాగా అందులో శవం ఉండడం రాష్ట్రవ్యాప్తంగా కలకలం సృష్టించింది. ఘటనా స్థలాన్ని సందర్శించిన ఎస్పీ ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు మొదలు పెట్టారు. ముందుగా మృతదేహం ఎలా వచ్చిందన్న కోణంలో దర్యాప్తు మొదలు పెట్టామని ఎస్పీ వెల్లడించారు.రంగరాజుకు ఇద్దరు కుమార్తెలు తులసి ,రేవతి ఉన్నారు. రంగరాజుకు 2.50 ఎకరాల పొలం, కొంత స్థలం , బంగారం ఉన్నాయి. కూతుళ్ల మధ్య కొంతకాలంగా గొడవలు నడుస్తున్నాయని పోలీసులు తెలిపారు. తులసికి విడాకులై ఇంటి వద్ద ఉంటుంది. రెండో కుమార్తె రేవతికి 2016లో శ్రీధర్ వర్మతో పెళ్లి జరిగింది. అయితే కొన్ని రోజులకు రేవతితో దూరంగా ఉంటున్న శ్రీధర్ ఇదివరకే రెండు పెళ్లిళ్లు జరిగిన సుష్మతో ఫేస్‌బుక్‌లో పరిచయం పెంచుకుని ఆమెతోనే సహజీవనం చేస్తున్నాడు. ప్రస్తుతం ఇద్దరు కలిసే ఉంటున్నారు.ఇటీవల ఇంటిని నిర్మించుకుంటున్న తులసికి ఆర్థిక అవసరాలను గుర్తించి సహాయం కోసం సోషల్ మీడియాలో ప్రకటన ఇచ్చుకుంది. తులసి అవసరాన్ని గుర్తించిన శ్రీధర్ తులసిని భయపెట్టి ఆస్తి కాజేసేందుకు పక్కా స్కెచ్ వేసి అమాయకుడైన పర్లయ్యకు మద్యం తాగించి గొంతుకు సెలైన్ తాడు బిగించి దారుణంగా హత్య చేశాడు.చెక్కపెట్టెలో డెడ్‌బాడీ చూపించి ఆస్తి పత్రాలపై సంతకాలు చేయాలని బెదిరించాడని, ఆమె అంగీకరించకపోవడంతో అక్కడి నుంచి నిందితుడు వెళ్లిపోగా తులసి పోలీసులకు ఫిర్యాదు చేసిందని ఎస్పీ అద్నాన్ నయీం అస్మీ తెలిపారు. ఈ కేసులో డెడ్‌బాడిని తులసికి పంపించేందుకు ప్రియురాలు సుష్మ సహకరించిందన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు క్రమంలో మచిలిపట్నంలో లాడ్జీలో ఉన్న నిందితుడిని, సుష్మ, ఆమె కూతురును పట్టుకున్నట్లు వెల్లడించారు.

# రూ.10వేల కోట్లు వచ్చినయ్!

**అప్పును మంజూరు చేసింది.**
**టీజీఐఐసీకి రుణం ఇచ్చిన ఐసీఐసీఐ సంస్థ ఖాతాలో జమ అయిన సొమ్ము**
**400 ఎకరాల తనఖాతో రుణ సేకరణ**
**10 ఏళ్లలో తిరిగి చెల్లించనున్న టీజీఐఐసీ**
**ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి రాకుండా రుణం పొందేందుకు భూమిని బదిలీ చేసిన సర్కార్**
**రైతు భరోసా, రైతు కూలీలకు 12వేల భృతికి ఈ నిధులను వినియోగించనున్న ప్రభుత్వం**

**హైదరాబాద్ :** తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ(టీజీఐఐసీ)కు ఐసీఐసీఐ బ్యాంకు రూ.10వేల కోట్ల అప్పును మంజూరు చేసింది. ఈ మేరకు రుణం తాలూకు సొమ్ము ఇటీవలే టీజీఐఐసీ బ్యాంకు ఖాతాలో పడినట్లు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. టీజీఐఐసీ నుంచి ఈ నిధులు ప్రభుత్వానికి బదిలీ అయ్యాక.. సంక్షేమ పథకాలకు ఉపయోగించుకోనుంది. ముఖ్యంగా రైతు భరోసా, రైతు కూలీలకు రూ.12వేల భృతి పథకాలకు వినియోగించవచ్చని



తెలుస్తోంది. వడ్డీతో కలిపి మొత్తం రుణాన్ని సొంతంగా చెల్లిస్తానన్న షరతుతో టీజీఐఐసీ ఈ రుణాన్ని తీసుకుంది. ఇందుకోసం 400 ఎకరాల భూమిని టీజీఐఐసీకి ప్రభుత్వం బదిలీ చేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25లో ఉన్న 400 ఎకరాల భూమి టీజీఐఐసీకి బదిలీ చేస్తూ జూన్ 26న జీవో 54ను జారీ చేసింది.కోకాపేట పరిసర గ్రామాల్లో నిర్వహించిన వేలం పాటలో పలికిన ధరలను పరిగణనలోకి తీసుకుని ఎకరాకు రూ.75 కోట్లుగా రేటును నిర్ణయించింది. ఈ భూమిని ఐటీ పరిశ్రమలు, ఇతర అవసరాల కోసం వినియోగించాలని తెలిపింది. ఈ క్రమంలోనే భూమిని బ్యాంకుల వద్ద తనఖా పెట్టి రూ.10వేల కోట్ల రుణాన్ని తీసుకునేందుకు టీజీఐఐసీ.. బ్యాంకులతో సంప్రదింపులు జరిపింది. కరూర్ వైశ్యా బ్యాంకు, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంకులురుణాలు ఇవ్వడానికి ముందుకొచ్చాయి. ఐసీఐసీఐ బ్యాంకు వార్షిక వడ్డీ(9.6 శాతం) తక్కువగా ఉండడంతో ఆ బ్యాంకు నుంచి రుణం తీసుకోవడానికి టీజీఐఐసీ సిద్ధమైంది. ఈ మేరకు బ్యాంకుతో ఒప్పందం కూడా పూర్తయింది. దీని ప్రకారం నెలాఖరులోగా అప్పు అందాల్సి ఉంది. అన్నట్లుగానే... ఐసీఐసీఐ నుంచి టీజీఐఐసీకి రుణం సొమ్ము అందింది.టీజీఐఐసీ ద్వారానే తిరిగి చెల్లింపు...ప్రస్తుతం తీసుకున్న రూ.10వేల కోట్ల అప్పును తిరిగి టీజీఐఐసీ సొంతంగా చెల్లిస్తుందని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. ప్రభుత్వం గచ్చిబౌలిలోని 400ఎకరాల భూమిని టీజీఐఐసీకి కేటాయించింది. ఎకరాకు రూ.75కోట్ల చొప్పున మొత్తం రూ.30వేల కోట్ల విలువైన భూముల్ని బదిలీ చేసింది. అంటే ప్రభుత్వం ఒక రకంగా ఆ భూమిని టీజీఐఐసీకి అమ్మేసినట్లే. దానికి సంబంధించిన మొత్తాన్ని చెల్లించే ప్రక్రియలో భాగంగా టీజీఐఐసీ రూ.10వేల కోట్ల రుణాన్ని తీసుకుంది. ఈ మొత్తాన్ని కొన్ని రోజుల్లోనే ప్రభుత్వానికి బదిలీ చేయనుంది. అయితే, ప్రభుత్వమే ఈ భూమిని నేరుగా కూడా తాకట్టు పెట్టి రుణం తీసుకునే అవకాశం ఉన్నా.. అలా చేస్తే ఆ రుణం కూడా ఎఫ్ఆర్‌బీఎం పరిధిలోకి వస్తుంది.

# నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం



**హైదరాబాద్:** నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. కానిస్టేబుల్ వేధింపులు భరించలేక రీసెర్చ్ స్కాలర్ ఆత్మహత్య చేసుకుంది. తన మరణానికి కానిస్టేబుల్ అనిల్ అతని భార్య కారణం అంటూ సెల్ఫీ వీడియో (%ావశ్రీటఅవ జఱఅవశీ%)లో పేర్కొంది. హబ్సిగూడలోని ఐఐసీటీలో ప్రాజెక్ట్ అసిస్టెంట్‌గా మృతురాలు దీప్తి పనిచేస్తోంది. అదే ఐఐసీటీలో దీప్తి తండ్రి సంగీత్ రావు పనిచేసి పదవీ విరమణ పొందారు. ఈ క్రమంలో ఐఐసీటీలో అనిల్ భార్యకు ఉద్యోగం ఇప్పిస్తానని కానిస్టేబుల్ వద్ద సంగీతరావు రూ. రెండు లక్షలు తీసుకున్నారు. అయితే కొన్ని నెలలు గడిచినా ఉద్యోగం ఇప్పించకపోవడంతో తీసుకున్న డబ్బు తిరిగి ఇవ్వాలని కానిస్టేబుల్ అనిల్ దీప్తిపై ఒత్తిడి చేశారు. డబ్బులు తిరిగి ఇవ్వకపోవడంతో అనిల్ దీప్తిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసులతో వేధింపులకు గురి చేశారు. దీంతో కానిస్టేబుల్ వేధింపులు భరించలేక దీప్తి సెల్ఫీ వీడియో తీసుకొని సూసైడ్ చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.ండు వేర్వేరు రోడ్డు ప్రమాదాలు..కాగా సూర్యాపేట జిల్లా, హుజూర్ నగర్ మండలం, గోపాలపురంలో రోడ్డు ప్రమాదం జరిగింది. అర్ధరాత్రి డివైడర్‌ను బైక్ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరు యువకులు మృతి అక్కడికక్కడే మృతి చెందారు. మృతులు గరిడేపల్లి మండలం, కీతవారిగూడెం గ్రామానికి చెందిన దుర్గాప్రసాద్ (26), శీలం ఉపేందర్ (24) గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాల్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.అలాగే మంచిర్యాల జిల్లా, బెల్లంపల్లి పట్టణంలోని జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది. మినీ డీసీఎం – కారు ఢీ కొన్నాయి. ఈ ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.కాగా మంచిర్యాల జిల్లా, కాసిపేట మండలం, దేవాపూర్‌లోని అచ్యుతరావు గూడలోని ఓ ఇంట్లో ప్రమాదవశాత్తు సిలిండర్ పేలి పూరి గుడిసె దగ్ధమైంది. ఇది గమనించిన స్థానికులు మంటలను ఆర్పివేశారు. సుమారు రూ. 50 వేల వరకు ఆస్తి నష్టం సంభవించినట్లు సమాచారం. పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

# మన్మోహన్ పాత్రను రిజెక్ట్ చేయాలనుకున్నా : అనుపమ్ ఖేర్

**హైదరాబాద్:**భారత మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ (92) కన్నుమూసిన విషయం తెలిసిందే. గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్‌లో చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. మన్మోహన్‌సింగ్ మృతిపై రాష్ట్రపతి, ప్రధాని సహా పలువురు ప్రముఖులు, రాజకీయవేత్తలు సంతాపం వ్యక్తంచేశారు. తాజాగా నటుడు అనుపమ్ ఖేర్ కూడా మన్మోహన్ గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించాడు. ఈ క్రమంలోనే మన్మోహన్‌సింగ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'ను బాలీవుడ్ సీనియర్ నటుడు అనుపమ్ ఖేర్ గుర్తుచేసుకున్నారు. ఈ సినిమాలో మన్మోహన్ పాత్రలో నటించాడు అనుపమ్ ఖేర్.మన్మోహన్ సింగ్ చాలా తెలివైన వ్యక్తి. ఎంతో నిజాయతీపరుడు, గొప్ప నాయకుడు. ఆయనను కలిసే అవకాశం నాకు రెండు సార్లు వచ్చింది. అయితే ఆయన జీవిత ఆధారంగా తెరకెక్కిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్' సినిమాలో నేను మన్మోహన్ పాత్రలో నటించాను. మొదట ఈ సినిమా కోసం చిత్రబృందం




నన్ను సంప్రదించినప్పుడు నేను ఒప్పుకోలేదు. నా పర్సనల్ కారణాలతో పాటు రాజకీయ ఒత్తిడులకు తలవంచి ఈ ప్రాజెక్ట్‌ను వదిలేద్దమనుకున్నాను. కానీ ఒక గొప్ప వ్యక్తి జీవిత చరిత్రలో నటించే అవకాశం అందరికి రాదని ఈ సినిమాను అంగీకరించాను. నేను చేసిన గొప్ప సినిమాల్లో ఇదోకటి. ఆ చిత్రం వివాదాస్పదం అయ్యి ఉండవచ్చు.. కానీ ఆయన మాత్రం వివాదాలు లేనివాడు అంటూ అనుపమ్ చెప్పుకోచ్చాడు.అనుపమ్ ఖేర్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్'. ఈ సినిమాకు విజయ్ గుట్టే దర్శకత్వం వహించగా.. సంజయ్ బారు రచించిన 'ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్: ది మేకింగ్ అండ్ అన్ మేకింగ్ ఆఫ్ మన్మోహన్ సింగ్' అనే నవళ ఆధారంగా ఈ సినిమా వచ్చింది. 2019లో విడుదలైన ఈ చిత్రం తీవ్ర విమర్శలను ఎదుర్కోంది. మన్మోహన్ సింగ్ కూడా ఈ సినిమాపై స్పందిస్తూ.. ఇందులో చెప్పినవన్ని అబద్దాలు అంటు చెప్పుకోచ్చాడు.

# 2025లో ప్రభుత్వ సెలవులు ఇవే.. జనవరి 1న హాలీడే




**హైదరాబాద్ :** 2025 ఏడాదికి సంబంధించిన సాధారణ, ఐచ్ఛిక సెలవుల జాబితాను తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసింది. వచ్చే ఏడాదిలో మొత్తం 27 సాధారణ, 23 ఐచ్ఛిక సెలవులు ఇస్తున్నట్టు ప్రభుత్వ ఉత్తర్వులో పేర్కొన్నారు. జనవరి 14న సంక్రాంతి, మార్చి 30న ఉగాది, ఆగస్టు 27న వినాయకచవితి, అక్టోబర్ 3న దసరా, 20న దీపావళి పండుగల నేపథ్యంలో సెలవులు ప్రకటించారు. కొత్త ఏడాది సందర్భంగా జనవరి 1న ప్రభుత్వం సెలవు ప్రకటించింది. ఇందుకు బదులుగా ఫిబ్రవరి 10న రెండో శనివారాన్ని పనిదినంగా ఉత్తర్వుల్లో పేరొన్నది.

## ఏపీలో సంక్రాంతి సెలవులపై ప్రభుత్వం క్లారిటీ

**అమరావతి :** ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి సెలవులపై ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు పండుగ సెలవులు ఇస్తున్నట్లు ఎస్సీ ఈఆర్టీ డైరెక్టర్ కృష్ణారెడ్డి తెలిపారు. 2024–25 అకడమిక్ క్యాలెండర్ ప్రకారమే సెలవులుంటాయని వెల్లడించారు. వర్షాల కారణంగా కొన్ని జిల్లాలోని విద్యాసంస్థలకు ఇప్పటికే స్థానిక అధికారులు సెలవులు ప్రకటించినందున ఈసారి 11వ తేదీ నుంచి 15వరకు, 12 నుంచి 16వ తేదీల్లో సంక్రాంతి హాలిడేస్ సెలవులు ఇచ్చారంటూ జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని తెలిపారు. సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. 2025 సెలవుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసింది. షెడ్యూల్ మొత్తం 23 సాధారణ సెలవులు, 21 ఆప్షనల్ హాలిడేస్ ఉన్నాయన్నారు.



## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి నివాళిగా నిమ్స్ ఓపీ సేవలు బంద్




**హైదరాబాద్ :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికి దేశమంతా నివాళులర్పిస్తోంది. హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి కూడా మన్మోహన్‌సింగ్‌కు నివాళులర్పించింది. అయితే మాజీ ప్రధాని మృతికి నివాళిగా శుక్రవారం ఓపీ(ఔట్ పేషెంట్) సేవలను నిలిపివేస్తున్నట్లు నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఎన్ బీరప్ప ప్రకటించారు. కేవలం ఎమర్జెన్సీ, క్యాజువలిటీ సర్వీసులు మాత్రమే పని చేస్తాయని పేర్కొన్నారు. ఓపీ సాధారణ సేవలు డిసెంబర్ 28 నుంచి అందుబాటులోకి వస్తాయని డాక్టర్ బీరప్ప స్పష్టం చేశారు.ఓపీ సేవలను ఆకస్మికంగా నిలిపివేయడంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన తాము ఎక్కడ చూయించుకోవాలని ఆందోళన వ్యక్తం చేశారు. ఓపీ సేవలు బంద్ చేస్తున్నట్లు ఎలాంటి ప్రకటన చేయకపోవడం, ఇక్కడికి వచ్చాక సేవలు నిలిపి వేసినట్లు తెలియడంతో రోగులు, వారి అటెండర్లు నిమ్స్ డాక్టర్లపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

## వైకుంఠ ద్వార దర్శనాలకు వారికి మాత్రమే అనుమతి : టీటీడీ

**తిరుమల :** జనవరి 10 నుంచి 19వ తేది వరకు వైకుంఠ ద్వారదర్శనాలకు వచ్చే భక్తులకు టీటీడీ కీలక సూచనలు చేసింది. పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు టోకెన్లు, టికెట్లు ఉన్న భక్తులకు మాత్రమే అనుమతి ఉంటుందని వెల్లడించింది. భక్తులకు కేటాయించిన దర్శన తేదీ రోజున మాత్రమే భక్తులు తిరుమల దర్శనానికి రావాలని టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి కోరారు. ఈ మేరకు అధికారులతో నిర్వహించిన సమీక్షలో పలు సూచనలు చేశారు.వైకుంఠ ద్వార దర్శనాలకు తిరుమలలో చేస్తున్న ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వైకుంఠ ద్వార దర్శన టోకెన్లు జారీ చేయనున్న 9 కేంద్రాల్లో భక్తులకు అసౌకర్యం కలగకుండా టీ, పాలు, కాఫీ పంపిణీ చేయాలని ఆదేశించారు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా పది రోజుల పాటు వీఐపీ బ్రేక్ దర్శనాలు రద్దు, చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ, ఎన్ఆర్ఐ, మొదలైన విశేష దర్శనాలు పది రోజుల పాటు రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. గోవింద మాల భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవని, వైకుంఠ ద్వార దర్శన రోజుల్లో గదుల అడ్వాన్స్ రిజర్వేషన్ రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు.భక్తులకు ఇబ్బంది తలెత్తకుండా లడ్డూ విక్రయ కేంద్రంలో ప్రతి రోజూ 3.50 లక్షల లడ్డూలను అందుబాటులో ఉంచాలని అన్నారు. చలి తీవ్రతకు భక్తులు ఇబ్బంది పడకుండా విశ్రాంతి గృహాల్లో వేడి నీరు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మూడు వేల మంది యువ శ్రీవారి సేవకులు, స్కౌట్ అండ్ గైడ్స్ సేవలను వినియోగించుకోవాలన్నారు.



న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
news9telangana@gmail.com www.news9-india.com
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## దిగ్గజ వ్యాపారవేత్త ఒసాము సుజుకి కన్నుమూత



**హైదరాబాద్:** ప్రముఖ వ్యాపారవేత్త, దిగ్గజ వాహన తయారీ సంస్థ సుజుకి మోటార్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఒసాము సుజుకి కన్నుమూశారు. గత కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్న ఆయన ఇవాళ తుది శ్వాస విడిచినట్లు కంపెనీ అధికారికంగా ప్రకటించింది. లింఫోమా బ్లడ్ క్యాన్సర్‌తో మరణించినట్లు తెలిపింది. 1930 జనవరి 30న జపాన్‌లోని గెరోలో ఒసాము జన్మించారు. 1958లో షోహో సుజుకీని ఆయన వివాహం చేసుకున్నారు. సుజుకీ కుటుంబానికి వారసులు లేకపోవడంతో వివాహం అనంతరం ఆ కంపెనీ పగ్గాలు చేపట్టారు. ఆ కంపెనీకి చెందిన బైక్‌లు, కార్లను ప్రపంచ వ్యాప్తంగా విస్తరించడంలో కీలకపాత్ర పోషించారు. దాదాపు 40 సంవత్సరాలకు పైగా సుజుకి మోటార్ కార్ప్‌కు నాయకత్వం వహించారు. 2021 సంవత్సరంలో ఆయన పదవీ విరమణ ప్రకటించారు. డిసెంబర్ 25న ఆయన క్యాన్సర్‌తో మరణించినట్లు కంపెనీ ఇవాళ ప్రకటించింది.

## మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు హాజరు కానున్న బీఆర్ఎస్ నేతలు

**హైదరాబాద్ :** భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలకు బీఆర్ఎస్ ముఖ్య నేతలు హాజరు కానున్నారు. ఆర్థిక సంస్కరణల పితామహుడు మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలోని పార్టీ ఎంపీలు, నాయకుల బృందం ఘన నివాళు లర్పించనుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్, ఎంపీలు, ప్రతినిధుల బృందం మన్మోహన్ సింగ్ అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. మన్మోహన్ సింగ్‌కు బీఆర్ఎస్ నేతలు ఘనంగా వీడ్కోలు పలకనున్నారు. ఈ సందర్భంగా అధినేత కేసీఆర్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక సంస్కరణల ఆర్కిటెక్ట్‌గా మన్మోహన్ సింగ్ దేశానికి అమోఘమైన సేవలందించారు. దాంతో పాటు తెలంగాణకు ప్రత్యేకమైన అనుబంధం మన్మోహన్ సింగ్‌తో ఉంది. వారి కేబినెట్‌లో మంత్రిగా పనిచేసిన నాకు వారితో వ్యక్తిగత అనుబంధముంది. వారెంతో స్థితప్రజ్ఞత కలిగిన దార్శనికులు. తెలంగాణ ఉద్యమ సమయం నుంచి రాష్ట్ర ఏర్పాటు దాకా వారందించిన సహకారం తెలంగాణ సమాజం మరువదు. తెలంగాణ కోసం పోరాడుతున్న



నాకు, టీఆర్ఎస్ పార్టీకి ప్రతి సందర్భంలో మనోధైర్యాన్ని నింపుతూ వారు అండగా నిలిచారు. వారు ప్రధానిగా ఉన్న సమయంలోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగింది. రాష్ట్ర ఏర్పాటులో సానుకూల వైఖరితో నాకు వారందించిన సహకారం మరువలేను.

ఈ నేపథ్యంలో తెలంగాణ సమాజానికి అత్యంత ఆప్తుడైన మన్మోహన్ సింగ్‌కు ఘన నివాళులు అర్పించాలని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయించింది. వారి కడసారి వీడ్కోలు సందర్భంగా అంత్యక్రియల్లో పాల్గొనాలని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌ను, ఎంపీలను ఆదేశించాను. ఈ మేరకు వారు హాజరుకానున్నారు అని కేసీఆర్ తెలిపారు.

## ప్రజల మనోభావాలు దెబ్బతీసే వ్యాఖ్యలు సహించం..



**హైదరాబాద్:** తెలంగాణలో స్థిర నివాసం ఏర్పరుచుకున్న ఆంధ్రప్రాంత వాసులపై వివాదాస్పద వ్యాఖ్య లు చేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి వ్యాఖ్యలు గర్హనీయమని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు శిక్షణ తరగతుల్లో నేర్చుకుంది ఇదేనా కనీసంఈ వార్తను కూడా చదవండి: 'పట్ట'నంత నిర్లక్ష్యం.. సర్టిఫికెట్ల కోసం విద్యార్థుల పడిగాపులుఏం మాట్లాడుతున్నాం అనే విజ్ఞత లేకపోవడం చాలా దురదృష్టంకరమన్నారు. హైదరాబాద్ మహానగరంలో సినీ పరిశ్రమ ద్వారా లక్షల మంది ఉపాధి పొందుతున్నారని అందరూ మన బిడ్డలేనని దచేసి ఆంధ్ర, తెలంగాణ భావన తేవద్దని హితవు పలికారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే భూపతిరెడ్డి తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజఫతేనగర్ డివిజన్ గౌతమ్‌నగర్‌లోని ఆల్ అన్సారి సొసైటీ ఆధ్వర్యంలో 210 గజాలలో వారిసొంత స్థలంలో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ పనులను గురువారం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ సతీష్ గౌడ్ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతే పేద ప్రజల వివాహాల కోసం కమ్యూనిటీహాల్ నిర్మించడం అభినందనీయమని కమిటీ సభ్యులను అభినందించారు. కమిటీ హాల్ నిర్మాణానికి తనవంతు సహకారాన్ని అందిస్తామన్నారు. కార్యక్రమంలో జహీర్ సల ఉద్దీన్, అధ్యక్షుడు ఎండీగౌస్, ఉపాధ్యక్షుడు యూసఫ్, ఎండీ ఖలీల్ గోరేమియా, నిస్సార్, అహ్మద్, ఎండీ ముజీబ్, అక్రం తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయించడమే ఏకైక లక్ష్యం



**హైదరాబాద్:** ఎస్సీ వర్గీకరణ సాధన కోసం 30 ఏళ్లుగా రాజీలేని పోరాటం చేశామని, మాదిగల పోరాటంలో న్యాయబద్ధతను గ్రహించి సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉందని చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగఅన్నారు. గురువారం అల్వా ల్ లోతుకుంటలో ఎమ్మార్పీ ఎస్ తెలంగాణ రాష్ట్ర అనుబంధ సంఘాల కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథి గా హాజరయ్యారు. ఈ వార్తను కూడా చదవండఈ సందర్భంగా మంద కృష్ణమాదిగ మాట్లాడుతూ సుదీర్ఘ పోరాటం వల్ల దక్కిన విజయ ఫలాలను అందుకునే సమయంలో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి మాల సామాజికవర్గంలోని కొంతమంది స్వార్థపరులు కుట్రలకు తెరలేపారని ఆరోపించారు. ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను ఎదుర్కొవడానికి మాదిగ కళానేతలతో వెయ్యి గొంతులు-లక్ష డప్పుల కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. కొన్నేళ్లుగా సమాజ వికాసం కోసం మోగిన డప్పులు ఈసారి జాతి విముక్తి కోసం మోగబోతున్నాయన్నారు. వెయ్యి గొంతులు- లక్ష డప్పులు కార్యక్రమంతో వర్గీకరణ వ్యతిరేకుల కుట్రలను తిప్పికొడుతామన్నారు. డప్పులను సంకకు వేసుకొని లక్షలాదిగా మాదిగ బిడ్డలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాకారుడు ఏపూరి సోమన్న, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్‌నరేష్ మాదిగ, మచ్చ దేవేందర్, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ, జాతీయ ప్రధానకార్యదర్శి కోళ్ల శివ మాదిగ, బిక్షపతి మాదిగ, మహిళా రాష్ట్రనాయకురాలు లతమాదిగ, బైరవపోగు శివకుమార్‌మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# 'రంబుల్'.. పెయిన్‌ఫుల్.. స్ట్రిప్స్ ఏర్పాటుపై జనం ఆగ్రహం



**హైదరాబాద్:** వాహనాల వేగాన్ని నిరోధించడానికి ఉద్దేశించిన సిల్వర్‌వైట్ స్ట్రిప్స్ (రంబుల్‌స్ట్రిప్స్ స్పీడ్ బ్రేకర్స్)ను అల్వాల్ అనేక ప్రాంతాల్లో ప్రధాన రోడ్లతోపాటు అంతర్గత రోడ్లపై ఇష్టానుసారంగా వేస్తున్నారు. దీంతో వాహనదారులు వెన్నెముక దెబ్బతిని బ్యాక్ పెయిన్‌తో బాధపడుతున్నారు. నిత్యం ట్రాఫిక్‌జామ్‌లతో ఇబ్బందులకు గురవుతున్న రోడ్లపై రంబుల్ స్ట్రిప్స్ వేయడం సరికాదని వాహనదారులు వాపోతున్నారు. రంబుల్ స్ట్రిప్స్ వాహదారుల వేగాన్ని నియంత్రించి, ప్రమాదాలు జరగకూడదనే ఉద్దేశంతో ఏర్పాటుచేశారు. అయితే పట్టణ, గ్రామీణప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ చర్యల్లో భాగంగా ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ మార్గదర్శకాల ప్రకారం హైవేలు, ప్రమాదాలు జరిగే ప్రదేశాల్లో వాహనదారుల వేగాన్ని నియంత్రించడంలో భాగంగా రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలి. జాతీయ రహదారులపై, రాష్ట్ర రహదారులపై నిబంధనల ప్రకారం రంబుల్ స్ట్రిప్స్‌ను వేయాలని మార్గదర్శకాల్లో పేర్కొంటున్నారు. కానీ ఎక్కడ పడితే అక్కడ పలు రోడ్లపై ఏర్పాటు చేయడంతో వాహనదారులు, ఆటోప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో రోడ్లమీద స్పీడ్‌బ్రేకర్స్ తక్కువసైజ్‌లో ఉండేవి. ప్రస్తుతం సగం అడుగు( హాఫ్ ఫీట్)ఎత్తు వరకు ఉన్నాయని వాహదారుడు సునీల్‌రెడ్డి పేర్కొన్నారు. ఒకవైపు రంబుల్ స్ట్రిప్స్‌తో ఇబ్బందులు మరోవైపు రోడ్లపై ఉన్న గుంతలతో తీవ్ర అసహనానికి గురవుతున్నారు.

మార్గదర్శకాల ప్రకారం..ఎత్తు 20 నుంచి 30 ఎంఎం(మిల్లిమీటర్), 200- 300 మిల్లిమీటర్ల వెడల్పు, ఒక మీటర్ గ్యాప్‌లో ఆరు సంఖ్యల మధ్య ఒక ప్రదేశంలో ఉండాలని మార్గదర్శకాల్లో చెబుతుండగా, రంబుల్ స్ట్రిప్స్‌ను మాత్రం ఇష్టానుసారంగా అవసరంలేని ప్రాంతాల్లో కూడా వేస్తున్నారు. దీంతో ప్రతి రోజు వాహనదారులు వెన్నునొప్పి, డిస్క్ వంటి సమస్యలతో తరుచూ బాధపడుతున్నారు. రామంతాపూర్ స్ట్రీట్‌నెంబర్-8 హబ్సిగూడ మార్గంలో ఒకే రోడ్డుపై పదుల సంఖ్యల్లో రంబుల్ స్ట్రిప్స్ వేశారు. దీంతో ముఖ్యంగా మహిళలు తీవ్రమైన బ్యాక్ పెయిన్‌తో బాధపడుతున్నారు. అయితే పాఠశాలలు, నివాసాప్రాంతాల్లో ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో వీటినేస్తే బాగుటుందని స్థానికులు సుధారావు సూచించాడు. ప్రజల నుంచి వసూలుచేస్తున్న పన్నులను ప్రజాల ఆరోగ్యంపై పడేవిధంగా చేయడం సరైంది కాదని ఆమె పేర్కొన్నారు. రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసే ముందు స్థానికంగా ప్రమాదాలు జరుగుతున్నాయా అని ఆలోచించి వేయాలని వాహనదారులు, ప్రయాణికులు పేర్కొంటున్నారు.- రాజీవ్ రహదారి, సుచిత్ర, కొంపల్లి- బొల్లారం, అల్వాల్ లయోలా కళాశాల, తదితర ప్రాంతాల్లో అడ్డదిడ్డంగా వేసిన రంబుల్ స్ట్రిప్స్ కారణంగా బయటకు వెళ్లాలంటేనే వాహనదారులు భయపడుతున్నారు. వెన్నుముకపై ప్రభావం.. పడకుండా ఏర్పాటు చేయాలివెన్నుముకపై ప్రభావం పడకుండా ఏర్పాటు చేయాలిఅవసరమున్న ప్రాంతాల్లో, నిత్యం ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ మార్గదర్శకాల ప్రకారం రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలి.- పరాంకుశం మాధవ్, మాజీ కౌన్సిలర్ అల్వాల్‌వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలుఇండియన్ రోడ్డు కాంగ్రెస్ (ఐఆర్‌సీ) నిర్దేశించిన మార్గదర్శకాలకు భిన్నంగా అధిక మందంతో అధిక సంఖ్యలో అమర్చిన ప్రస్తుత రంబుల్ స్ట్రిప్స్‌లో సాంకేతిక పరమైన లోపాలను జీహెచ్‌ఎంసీ గుర్తించింది. ప్రజల ఇబ్బందులను పరిష్కరించడానికి కూకట్‌పల్లి జోన్ పరిధిలో సర్కిళ్లవారీగా వేసిన రంబుల్ స్ట్రిప్స్‌పై సర్వే నిర్వహించాం. 15 మిల్లీమీటర్ ఉన్న వాటిని 5 మిల్లీమీటర్‌కు సరిచేస్తాం. అనవరంగా వేసిన ప్రాంతాల్లో పూర్తిగా తొలగిస్తాం.

# పోలీసుల ఆత్మహత్య.. అంతుచిక్కని మిస్టరీ

**కామారెడ్డి, డిసెంబర్ 27:** జిల్లాలో ముగ్గురి ఆత్మహత్యల కేసులో మిస్టరీ ఇంకా వీడలేదు. ఓ ఎస్సై, మహిళా కానిస్టేబుల్, ఓ యువకుడి ఆత్మహత్యలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ మరణాలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మృతుల సెల్ ఫోన్ డాటా, వాట్స్ ఆప్ చాటింగ్స్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. అలాగే ఈ ముగ్గురి బంధువులు, స్నేహితులను విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో ముగ్గురి పోస్టుమార్టం రిపోర్టులు కీలకం కానున్నాయి. ఇద్దరు పోలీసుల, ఓ యువకుడి ఆత్మహత్య రహస్యాన్ని చేధించేందుకు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో సదాశివనగర్ సీఐ సంతోష్, ఎస్సై రంజిత్‌లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. మరోవైపు నిన్న ఉదయం 11 గంటలకు కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బైక్‌పై బీబీపేట నుంచి బయలుదేరినట్లు పోలీసులు గుర్తించారు. నిఖిల్ తన బైక్‌ను ఎక్కడ పెట్టాడనేది తేలాల్సి ఉంది. అలాగే ఎస్ఐ సాయికుమార్ భార్య వాంగ్మూలం కీలకంగా మారనుంది. ఇవాళ ఎస్ఐ సాయికుమార్ స్వగ్రామం మెదక్ జిల్లా కొల్చారంకు దర్యాప్తు బృందం వెళ్లి సమాచారాన్ని సేకరించనుంది. భిక్కనూరు, కామారెడ్డి, బిబిపేట, అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు సమీపంలోని హొటల్‌లలో సీసీ ఫుటేజ్‌లను దర్యాప్తు బృందం పరిశీలించనుంది. వారి ఆత్మహత్యకు కారణాలేంటి.. ప్రేమ వ్యవహారమా?..లేక వివాహేతర



సంబంధమా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. కాగా.. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం కుప్రియల్ గ్రామ శివారులోని అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువులో దూకి ఎస్సై సాయికుమార్, కానిస్టేబుల్ శృతి, కంప్యూటర్ ఆపరేటర్ నిఖిల్ బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసుల ఆత్మహత్య న్యూస్ వైరల్‌గా మారింది. మెదక్ జిల్లాకు చెందిన సాయికుమార్ 2018లో ఎస్సై అయ్యారు. ప్రస్తుతం భిక్కనూరు ఎస్సైగా విధులు నిర్వహిస్తున్నారు. అలాగే 2014 బ్యాచ్‌కు చెందిన శృతి బీబీపేట పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తోంది. శృతికి గతంలో వివాహం జరుగగా.. ఆ తరువాత విడుకులు తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే సాయికుమార్, శృతికి మధ్య వివాహేతర సంబంధం ఉందనే ప్రచారం ఉంది. ఆ తరువాత శృతికి నిఖిల్‌తో స్నేహం ఏర్పడి అది ప్రేమకు దారి తీసిందని.. ఇరువురు పెళ్లి చేసుకోవాలని భావించినట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన సాయికుమార్ నిన్న మధ్యాహ్నం శృతి దగ్గరకు వెళ్లారని.. ఆ తరువాత శృతి, నిఖిల్, సాయి కుమార్ కలిసి అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్దచెరువు వద్దకు వెళ్లినట్లు సమాచారం. అనంతరం వీరి మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా.. క్షణికావేశంలో శృతి చెరువులో దూకి ఆత్మహత్యకు యత్నించగా.. ఆమెను కాపాడబోయి సాయికుమార్, నిఖిల్ కూడా చెరువులో దూకినట్లు పోలీసులు భావిస్తున్నారు. మొక్కలు, నాచు తీగల మధ్య చిక్కుకుపోయి సాయికుమార్, నిఖిల్ ఊపిరాడక చనిపోయి ఉంటారని పోలీసులు ఓ అంచనాకు వచ్చారు. వీరి మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబసభ్యులకు అప్పగించారు. కాగా.. శృతి మొహంపై గాయాలు ఉన్నాయని సాయికుమార్, నిఖిల్ కలిసి తమ కుమార్తెను హత్య చేశారని ఆమె తల్లి ఆరోపిస్తోంది.

మొత్తానికి ఈ ముగ్గురి ఆత్మహత్యలు పోలీసులకు సవాల్ అని చెప్పుకోవచ్చు. అసలు ఎందుకు ఆత్మహత్యకు చేసుకున్నారు... వివాహేతర సంబంధమే కారణమా లేక మరేదైనా ఉందా అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. త్వరలో ఈ మిస్టరీని చేధిస్తామని పోలీసులు చెబుతున్నారు.

# తెలంగాణను వణికిస్తున్న పులులు



**హైదరాబాద్, డిసెంబర్ 27:** తెలంగాణ రాష్ట్రాన్ని పులులు వణికిస్తున్నాయి. ఎప్పుడు ఎక్కడి నుంచి పులులు దాడి చేస్తాయో తెలియక ప్రజలు భయంతో అల్లాడిపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఇంటి నుంచి కాలు బయటకు పెట్టాలంటేనే వెనక్కి జంకుతున్నారు. తాజాగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం శివారులో పులి సంచారం తీవ్ర కలకలం రేపింది. మిర్చి పంట పొలంలో పులి అడుగులు గుర్తించిన రైతులు, కూలీలు తమ పనులను ఆపేసి భయంతో ఇళ్లకు పరుగులు తీశారు. వెంటనే గ్రామస్తులు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. పులి సంచారంపై అటవీ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు స్పందించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. తక్షణమే ఫారెస్ట్ అధికారులు గ్రామానికి వచ్చి పులి పాదముద్రలు సేకరించి.. పులినా కాదా నిర్ధారించాలని గ్రామస్తులు కోరుతున్నారు. రుద్రం గూడెం శివారులో ఈరోజు ఉదయం పులి కదలికలను రైతులు గుర్తించారు. మిర్చి తోటలో పులి పాదముద్రలను చూసిన వ్యవసాయ కూలీలు భయంతో అక్కడ నుంచి బయటకు పరుగులు తీశారు. పులి గుర్తులతో పాటు పులి గాండ్రింపు శబ్దాలు కూడా విన్నామని స్థానిక రైతులు, కూలీలు చెబుతున్నారు. పులి సంచారంతో మిర్చిని ఏరేందుకు వచ్చిన రైతులంతా పరుగులు పెట్టారు. గత రెండు వారాలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో పులి సంచారం కొనసాగుతోంది. గోదావరిని దాటి వచ్చి తడ్వాయి మండలం వెంకటాపురంలో పులి సంచారం కలకలం రేపుతోంది. పులిని పట్టుకునేందుకు ట్రాక్ చేస్తున్నామని అటవీ శాఖ అధికారులు చెబుతున్నపటికీ పులి వారికి చిక్కని పరిస్థితి. అయితే ఇక్కడ సంచరించిన పులి రుద్రగూడెంలో సంచరించిన పులి ఒక్కటేనా అనేది తెలియాల్సి ఉంది. అటవీ అధికారులకు రైతులు సమాచారం ఇవ్వగా మరికాసేపట్లో వారు అక్కడకు చేరుకునే అవకాశం ఉంది. అయితే ఆ పాదముద్రలు పులివా లేక మరేదైనా జంతువుదా అనే విషయాన్ని అటవీ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. రుద్రగూడెం గ్రామం అటవీ ప్రాంతానికి దగ్గరైనప్పటికీ అన్నీ కూడా మిర్చి తోటలు, పత్తి వ్యవసాయం చేసే పంట పొలాలు కాబట్టి ఈ ప్రాంతానికి పులి వచ్చే సూచనలు తక్కువగా ఉంటుంది.. ఈ విషయాన్ని అటవీశాఖ అధికారులు నిర్ధారణ చేశాకే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. అయితే పెద్ద పెద్ద అడుగులు, పులి గాండ్రిపులు వినిపిస్తున్నాయని రైతులు తీవ్ర భయాందళన వ్యక్తం చేస్తున్నారు.

# తిరుమలపై తెలంగాణకు చెందిన మరో మంత్రి కీలక వ్యాఖ్యలు

**అమరావతి :** తెలంగాణ మంత్రి కొండ సురేఖ తిరుమల దర్శనంపై కీలక వ్యాఖ్యలు చేశారు. గత వైసీపీ ప్రభుత్వం నుంచి నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని విమర్శించారు. శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జున స్వామిని ఆమె శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ తిరుమలలో తెలంగాణ భక్తులకు జరుగుతున్న నిర్లక్ష్యాన్ని ఎండగట్టారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆరోపించారు. తెలంగాణ భక్తుల గురించి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నామని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో మాట్లాడగా సీఎం సానుకూలంగా స్పందించారని అన్నారు. టీటీడీ తెలంగాణ భక్తుల మీద ప్రత్యేక దృష్టి సారించి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పట్లో తమ దురదృష్టం వల్ల శ్రీశైలాన్ని కోల్పోయి ఆంధ్రాకు ఇవ్వాల్సి వచ్చిందని అన్నారు. తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తోందని , టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కల్యాణ మండపాల సహకరించాలని మంత్రి కోరారు.

# కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప మహోన్నతమైన వ్యక్తిని కోల్పోయింది

**వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర సంతాపం**



**వేములవాడ:** కాంగ్రెస్ పార్టీ ఒక గొప్ప మహోన్నతమైనటువంటి వ్యక్తిని కోల్పోయిందని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావి అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ చేసిన సేవలు దేశం ఎన్నటికీ మర్చిపోదని గుర్తు చేశారు. నిజాయితీ, మంచితనం సమర్థంగా పనిచేయడం లాంటివి మన్మోహన్ సింగ్ ను చూసి రాజకీయ నేతలు నేర్చుకోవలసిన అవసరం ఉందన్నారు. ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోని ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ అని ఆయన కొనియాడారు. మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఇలాంటి దుఃఖ సాగరంలో ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని ఆది శ్రీనివాస్ వేడుకున్నారు.

## వేములవాడబద్ది పోచమ్మ గల్లీలోని బొమ్మల షాపులో చొరబడి సామాగ్రి ఎత్తుకు వెళ్ళిన గుర్తుతెలియని యువకుడు

**చోరికి పాల్పడ్డ ఉదాంతం సీసీ కెమెరాల్లో రికార్డు..ఘటన పై పట్టణ పోలీసులకు ఫిర్యాదు**





**వేములవాడ:** నిత్యం భక్తులతో రద్దీగా ఉండే రాజ న్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ పట్టణంలోని బద్దిపోచమ్మ వీధిలోని ఓ షాప్ లో దొంగలు పడి సామాగ్రి ఎత్తుకుపోవడంతో వ్యాపారులు భయాందోళనకు గురవుతున్నారు. పట్టణ బీజేపీ ఆఫీస్ కు ఎదురగా ఉన్న మల్లేశం జనరల్ స్టోర్, బొమ్మలు %ఌ% మిఠాయి దుకాణంలోకి గురువారం రాత్రి 11:45 నిమిషములకు ఎవరో గుర్తుతెలియని యువకుడు ప్రవేశించి, 5000 రూపాయల నగదు, 6000 రూపాయల బొమ్మలు చోరీకి పాల్పడినట్లు దుకాణ యజమాని రంగు మల్లేశం గుర్తించాడు. చోరీ ఉదంతామంతా సీసీ కెమెరాల్లో రికార్డు అయింది. ఘటనపై పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు దుకాణ యజమాని తెలిపారు.

## రాజన్న గోవుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



**వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గోవులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ పరిధిలోని తిప్పాపూర్ గోశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోశాల ఆవరణ, అక్కడ చేపడుతున్న పనులను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. గోశాలలో చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సివిల్ పనులను నిర్ణీత గడువులోగా చేయాలని సూచించారు. గోవుల సంరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. దాణా, ఇతర విషయాల్లో జాగ్రత్త వహించాలని పేర్కొన్నారు. ఇక్కడ జిల్లా పశు సంవర్ధక అధికారి రవీందర్ రెడ్డి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, ఈఈ రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**వేములవాడ**

రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం వేములవాడ పట్టణంలోని మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం ముందు శుక్రవారం సాయంత్రం ప్రొహిబిషనరీ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపినా, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోయినా, వాహన అనుమతి పత్రాలు, లైసెన్స్ లేకపోయినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు. దీంట్లో భాగంగా పలువురు వాహనదారులకు జరిమానాలు కూడ విధించారు. ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



**మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు : టీపీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ ,**

మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాఆర్థిక సంస్కరణలతో దేశాన్ని ప్రపంచంలోనే ఆర్థిక శక్తిగా నిలబెట్టిన ఘనుడు మన్మోహన్ సింగ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ గారికి పరిచయం చేస్తున్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు ఆనాటి జ్ఞాపకం

# వేములవాడ పట్టణంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు



**వేములవాడ**

భారతదేశం ఆర్థిక సంక్షోభం ఉన్న పరిస్థితుల్లో ఆర్థిక సంస్కరణలను ప్రవేశపెట్టి దేశ ఆర్థిక వృద్ధిరేటును పరుగులు పెట్టించిన మహోన్నత వ్యక్తి మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలుపుతూ ఈరోజు వేములవాడ పట్టణం మహంకాళి గుడి (బ్రిడ్జి) దగ్గర మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక శాస్త్రవేత్తగా తన జీవితాన్ని ప్రారంభించిన మన్మోహన్ సింగ్ అంచలంచెలుగా ఎదుగుతూ దేశ ప్రధానిగా రెండు పర్యాయాలు పనిచేసి భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు. తెలుగు జాతి గర్వించదగ్గ ముద్దుబిడ్డ పి.వి. నరసింహారావు ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ సింగ్ ని ఆర్థిక మంత్రిగా నియమించి దేశ ఆర్థిక చరిత్రని మలుపు తిప్పే ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఎకనామిక్స్ ప్రొఫెసర్ గా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి ఆర్బీఐ గవర్నర్ గా విధులు నిర్వర్తించి ఆ తర్వాత కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిగా, అనంతరం 1998 నుండి 2004 మధ్య రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా నుండి 2004 నుండి 2014 వరకు ప్రధానిగా పనిచేసి దేశానికి చేసిన సేవలు అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. నిరాడంబరుడిగా సౌమ్యుడిగా దేశ రాజకీయాల్లో, ప్రజల హృదయాల్లో మన్మోహన్ సింగ్ గారు చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు.

చంద్రశేఖర్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఏర్పడిన ఆర్థిక సంక్షోభం నేపథ్యంలో దేశంలోని బంగారు సంపదను ఇతర దేశాలకు తాకట్టు పెట్టారని, ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ బాధ్యతలు చేపట్టాక పీవీ నరసింహారావు సారధ్యంలో తిరిగి వాటిని దేశానికి తీసుకువచ్చి భారతదేశాన్ని ఆర్థికంగా పటిష్టపరిచారని చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆయన మరణం దేశానికి, కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని చెప్పారు. మన్మోహన్ సింగ్ కుటుంబానికి మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతున్ని కోరారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బింగి మహేష్, కౌన్సిలర్ ఇప్పపుల అజయ్, డైరెక్టర్ సాబీర్, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, పాత సత్యలక్ష్మి, అన్నారం శ్రీనివాస్, పీర్ మహ్మద్, కొక్కుల బాలకృష్ణ, అబ్దుల్ రజాక్, ముప్పిడి శ్రీధర్, పుల్కం రాజు, కోయల్ కార్ మస్తాన్, నాగుల మహేష్, దూలం భూమేష్, ఇన్నారం సాగర్, కుతాడి రాజేశం, వలి, ఆడగట్ల అనిత, ఎలబజిత్, పోతుగంటి వెంకన్న, తిరుపతి పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు

# 2025లో ప్రపంచ మానవాళిని కుదిపేయనున్న పెను సవాళ్లు (నూతన సంవత్సరం-2025కు స్వాగతం పలుకుతూ)

ప్రపంచ జనాభా 2024కు వీడ్కోలు పలుకుతూ రానున్న 2025లోకి కోటి ఆశలతో ప్రవేశిస్తూ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలుపడానికి ఎదురు చూస్తున్నది. ఐక్యరాజ్యసమితి 80వ వ్యవస్థాపక సంవత్సరం–2025లోకి అడుగిడుతున్న సంధికాలంలో ఉన్న ప్రపంచ మానవాళికి పలు ప్రమాదకర విపత్తులు, సంక్షోభాలు వేధించనున్నాయని ఊహించడమే అతి కష్టంగా కనిపిస్తున్నది. 2025 ఏడాదిలో కోప్–30 సదస్సుకు బ్రెజిల్ ముస్తాబు అవుతున్నది. మరో వైపు ఉక్రెయిన్– రష్యా, ఇజ్రాయిల్–పాలస్తీనా యుద్ధాలతో పాటు సిరియా, సుడాన్ సంక్షోభాలు ప్రపంచ జనాభాపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ 2025లోనైనా కాల్పుల విరమణలతో చక్కటి పరిష్కారాలు దొరకాలని ఆశ పడుతున్నది. సుస్థిరాభివృద్ధికి అవసర పెట్టుబడులు, వాతావరణ ప్రతికూల మార్పుల సాధికారత చర్చల వేదికగా కోప్–30 సదస్సు ఏర్పాట్లు, లింగ సమానత్వ సమస్యలను చర్చించే 4వ ప్రపంచ మహిళా సదస్సుకు 2025 నాటికి మూడు దశాబ్దాలు పూర్తి కావడం, రెండవ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన ఐరాసకు 80 ఏండ్లు పూర్తి కావడం 2025 ఏడాది ప్రత్యేకతగా పేర్కొన వచ్చును.

ప్రపంచ శాంతి, భద్రతల సంక్షోభాల పరిష్కారాలు:

అత్యంత ప్రమాదకర మానవ హక్కుల హననాలను పరిచయం చేస్తున్న యుద్ధాలతో గాజాపై ఇజ్రాయిల్ మూకుమ్మడి దాడి, ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకు పడడంతో పాటు సూడాన్, సిరియా లాంటి దేశాల్లో హృదయవిదారక దుస్థితులు నెలకొని ఉన్నాయి. ఉక్రెయిన్ యుద్ధంతో 6.2 మిలియన్లు, గాజా దాడుల్లో 1.4 మిలియన్ల మహిళలు/పిల్లలు/వృద్ధులు శరణార్థులుగా మారడం చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా 110 మిలియన్ల బలవంతపు మానవ వలసలు జరిగాయి. శరణార్థుల్లో 50 శాతం వరకు ఉక్రెయిన్, సిరియా, ఆఫ్ఘనిస్తాన్ అభాగ్యుల ఉన్నట్లు తేలింది. ఈ ప్రాంతాల్లో మానవాళి, ముఖ్యంగా పిల్లలు, మహిళలు అత్యంత దయనీయ పరిస్థితుల్లో ప్రాణాలను అరచేతుల్లో పెట్టుకొని కొన ఊపిరితో బతుకులు ఈడుస్తున్నారు. ఈ సంక్షోభాలతో ప్రపంచ జనాభా గత కొన్ని ఏండ్లు/మాసాలుగా ప్రభావితం కావడం, చమురు/ఆహార ధాన్యాలు/వంట నూనెల ధరలు చుక్కల్లోకి చేరడం గమనిస్తున్నాం. కనీసం 2025లోనైనా ఈ యుద్ధాలు, సంక్షోభాలకు సమాధానాలు దొరికి, ప్రభావిత జనాభా తిరిగి పూర్వపు స్థితికి చేరాలని కోరుకుంటున్నాం. సిరియాలో ఇటీవల అరాచక పాలన అంతం కావడంతో సత్వరమే ఆ దేశంలో న్యాయం, పునర్నిర్మాణం, వ్యక్తిగత స్వేచ్ఛ, సమాన అవకాశాల కల్పన జరగాలని ఎదురు చూస్తున్నాం. 2024లో హైతీ, మయన్మార్, యెమన్‌లలో ఏర్పడిన అస్థిరత్వానికి అంతర్జాతీయ చొరవతో పాటు 2025 చక్కటి పరిష్కారాలు చూపాలి.

వాతావరణ మార్పులకు విరుగుడు చర్యలు – 2025లో కోప్ 30 సదస్సుకు ముమ్మర ఏర్పాట్లు :

వాతావరణ ప్రతికూల మార్పుల కట్టడికి సంబంధించిన కోప్–30 సదస్సును 2025లో బ్రెజిల్, బెలెమ్‌లో నిర్వహించనున్న వేళ ప్రపంచ మానవాళి వేయి కళ్లతో ఎదురు చూస్తున్నది. కార్బన్ ఉద్గారాల కట్టడి, హరిత గృహ వాయువులను తగ్గించడం, భూతాపాన్ని పరిమితుల్లో అదుపు చేయడం,పర్యావరణ హిత వ్యవసాయ పద్ధతులను అనుసరించడం, పారిస్ ఒప్పందం ప్రకారం భూతాపాన్ని 1.5 డిగ్రీల లోపు కట్టడి చేయడం, అత్యధిక కార్బన్ ఉద్గారాలకు కారణమైన దేశాలపై అదుపు బాధ్యతలను పెంచడం, శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గిస్తూ విద్యుత్ వాహనాలను ఉపయోగానికి ప్రాధాన్యం ఇవ్వడం లాంటి అంశాల అమలుకు 2025 వేదిక కావాలి. కలుషిత నీటితో 2.1 బిలియన్ల పేదలు బతుకులు ఈడుస్తున్నట్లు తేలింది.

లింగ సమానత్వ సాధనకు 2025 వేదిక కాగలదా :

పురుషులతో సమానంగా మహిళలు, బాలికలకు ఉచిత నిర్భంధ విద్య, మాతాశిశు బాలికల ఆరోగ్య సంరక్షణ చర్యలు, మహిళలు/బాలికల కదలికలకు సమాన స్వేచ్ఛ ఇవ్వడం, బాలికలను కార్మికులుగా మార్చడాన్ని నిరోధించడం, బాలికలు/మహిళల అక్రమ రవాణాతో పాటు వేశ్య వృత్తిలోకి నెట్టడం, ఉద్యోగ ఉపాధుల్లో లింగ సమానత్వ వేతనాలు చెల్లించడం, మహిళలకు నిర్ణయాధికారాలు ఇవ్వడం, వంటింటి కుందేలును బయటకు రప్పించడం, మహిళా లోకానికి నాయకత్వ బాధ్యతలు అప్పగించడం లాంటి ప్రధాన అంశాల్లో చొరవ చూపడానికి 2025 వేదిక కావాలి.

80 ఏండ్ల ఐరాస చరిత్ర: రెండవ ప్రపంచ యుద్ధం నేర్పిన గుణపాఠాల నేపథ్యంలో 1945లో ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేయడం చూసాం. నాటి నుంచి నేటి వరకు ప్రపంచవ్యాప్తంగా అనేక వాంఛనీయ, అవాంఛనీయ మార్పులు చోటు చేసుకున్నాయి. నేటి ప్రపంచ మానవాళి అవసరాలకు అనుగుణంగా ఐరాస తన పంథాను మార్చుకొని ప్రపంచ శాంతికి బాటలు వేయడానికి 2025లో నాంది పలకాలి. ఇప్పటి వరకు ఐరాస పాత్ర చాలా పరిమితంగానే ఉందని, రానున్న రోజుల్లో అయినా సకారాత్మక మార్పుల దిశగా తన పాత్రను నిర్వహించాల్సి ఉంది. నేడు జరుగుతున్న రెండు భీకర యుద్ధాలను అదుపు చేయడం, పలు దేశాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘన కట్టడి చేయడం లాంటివని తక్షణావసరాలుగా ఐరాస భావించి ముందడుగులు వేయాలి.

# భారత 'జాతి రత్నం' మన రతన్ టాటా

**(28 డిసెంబర్ "రతన్ టాటా" జన్మదినం సందర్భంగా)**

ప్రపంచ ప్రఖ్యాత పారిశ్రామిక వేత్త, టాటా గ్రూప్/టాటా సన్స్ కంపెనీలకు 21 ఏళ్ల పాటు చైర్మన్‌గా పని చేసి, దాతృత్వానికి పెట్టింది పేరుగా నిలిచి, భారతీయులందరికీ గర్వకారణం అయిన రతన్ నవల్ టాటా 28 డిసెంబర్ 1937న సూని టాటా – నవల్ టాటా పుణ్య దంపతులకు ముంబాయిలో జన్మించారు. తన 10వ ఏట తల్లిదండ్రులు విడిపోవడంతో నాన్నమ్మ నవల్‌భాయ్ టాటా వద్ద పెరిగారు. పాఠశాల విద్యను "చాంపియన్ స్కూల్" (ముంబయి), "జాన్ క్యానన్ స్కూల్" (ముంబాయి), "బిషప్ కాటన్ స్కూల్" (సిమ్లా)ల్లో పూర్తి చేశారు. అనంతరం 1962లో తన 17వ ఏట "కార్నెల్ యూనివర్సిటీ"లో ఆర్కిటెక్చర్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందారు. కొంత కాలం జెమ్‌షెడ్‌పూర్ టాటా ఇండస్ట్రీస్‌లో అసిస్టెంట్‌గా ఉద్యోగం చేసిన పిదప 1975లో "హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో మేనేజ్‌మెంట్"లో మేనేజ్‌మెంట్ కోర్సును సహితం పూర్తి చేశారు.

టాటా కంపెనీల ఎదుగుదల ప్రస్థానం:

1991లో 'టాటా సన్స్', 'టాటా గ్రూప్ కంపెనీ'లకు చైర్మన్‌గా నియమింపబడి 2012 వరకు అప్రతిహతంగా టాటా కంపెనీల రెవెన్యూను 40 రెట్లు, లాభాలను 50 రెట్లు పెంచడంలో ప్రధాన భూమిక నిర్వహించారు. తన మరణం వరకు టాటా సన్స్ అండ్ టాటా గ్రూప్ కంపెనీలకు "చైర్మన్ ఎమిరిటస్"గా కొనసాగారు. నాణ్యతకు పెట్టింది పేరుగా టాటా ఉత్పత్తులను భారతీయులకు కాకుండా ప్రపంచ మానవాళికి పరిచయం చేసిన మహోన్నత దేశభక్తిపరుడు మన రతన్ టాటా. తన నేతృత్వంలో "టెట్లీ టీ", "జాగ్వార్ లాండ్ రోవర్స్", "కోరస్" లాంటి ప్రముఖ కంపెనీలను స్వంతం చేసుకొని టాటా గ్రూపులో కలుపగలిగారు. తన జీవితకాలంలో దాదాపు 40 స్టార్ట్ అప్ కంపెనీల్లో వ్యక్తిగత నగదు, టాటా ట్రస్టుల ద్వారా పెట్టుబడులు పెట్టగలిగారు. "టాటా ఇండికా" కారు ప్రజాదరణను చూసిన పిదప దిగువ మధ్య తరగతి భారతీయుల కారు కలలను సాకారం చేయడానికి తక్కువ ధర చేసే బుల్లి 'నానో' కారును తీసుకురావడంతో పాటు ఎలక్ట్రిక్ కార్ల తయారీలో ముందు వరుసలో నిలిచారు.

దాతృత్వానికి చిరునామాగా నిలిచిన రతన్ టాటా:

విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో కోట్ల ధనాన్ని దానం చేసి తనదైన దాతృత్వ గుణాన్ని ప్రదర్శించారు. 1984లో జరిగిన సిక్కుల ఊచకోతలో సర్వస్వం కోల్పోయిన కుటుంబాలకు టాటా కంపెనీ ట్రక్కులను దానం చేయడం, కార్నెల్ యూనివర్సిటీలో భారతీయ యువత విద్యాభ్యాసానికి (ప్రతి ఏట 20 మంది) 28 మిలియన్ డాలర్ల విరాళ నిధి ఏర్పాటు, న్యూ సౌత్ వేల్స్ యూనివర్సిటీకి సురక్షిత నీటి సరఫరాకు మిలియన్ డాలర్ల విరాళం, కాలిఫోర్నియా యూనివర్సిటీలో టాటా హాల్ నిర్మాణానికి 70 మిలియన్ డాలర్ల విరాళం, హార్వర్డ్ యూనివర్సిటీలో "ఎగ్జిక్యూటివ్ సెంటర్ టాటా హాల్" నిర్మాణానికి 50 మిలియన్ డాలర్ల విరాళం, ఐఐటీ ముంబాయిలో "టాటా సెంటర్ ఫర్ టెక్నాలజీ అండ్ డిజైన్" ఏర్పాటుకు రూ: 950 మిలియన్ల విరాళం, ఐఐఎస్‌సిలో "సెంటర్ ఫర్ న్యూరోసైన్స్" ఏర్పాటుకు రూ: 750 మిలియన్ల విరాళం, అమెరికాలోని ఎంఐటీలో "టాటా సెంటర్ ఫర్ టెక్నాలజీ అండ్ డిజైన్" ఏర్పాటుకు పెద్ద మొత్తంలో నగదు విరాళం, కరోనా విపత్తు సమయంలో భారత ప్రభుత్వానికి రూ: 1500 కోట్ల విరాళం లాంటి అనేక విరాళాలను వితరణ చేసి అపర దానకర్ణుడిగా పేరు తెచ్చుకున్నారు.

రతన్ టాటాను వరించిన ప్రధాన పురస్కారాలు :

భారత ప్రభుత్వం చేత 'పద్మ భూషణ్', 'పద్మ విభూషణ్' పౌర పురస్కారాలతో పాటు కాపిటలిజమ్ అవార్డు, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనమిక్స్/రాయల్ అకాడమీ ఆఫ్ ఇంజనీరింగ్/ఓహియో స్టేట్ యూనివర్సిటీ ఫెల్లోషిప్స్, సింగపూర్ గౌరవ పౌర పురస్కారం, బ్రిటీష్ ఆర్డర్ ఆఫ్ ఎంపైర్, ఇటలీ ఆర్డర్ ఆఫ్ మెరిట్, యేల్ యూనివర్సిటీ లీడర్‌షిప్ అవార్డు, కెనడా గ్లోబల్ ఇండియన్ అవార్డు, ఏసియన్ బిజినెస్ లీడర్ అవార్డు, జపాన్ ప్రభుత్వ ఆర్డర్ ఆఫ్ రైజింగ్ సన్ అవార్డు, రాక్‌ఫెల్లర్ జీవన సాఫల్య పురస్కారం, సాయాజీ రత్న అవార్డు, ఫ్రాన్స్ ప్రభుత్వ కమాండర్ ఆఫ్ ది లీజియన్ అవార్డు, ఆఫీసర్ ఆఫ్ ఆర్డర్ ఆఫ్ ఆస్ట్రేలియా, మహారాష్ట్ర ఉద్యోగ్ రత్న, అస్సాం వైభవ్ పురస్కారంతో పాటు అనేక దేశ విదేశ యూనివర్సిటీల గౌరవ డాక్టరేట్లు పొంది భారతీయుల మన్ననలు స్వంతం చేసుకున్నారు.

ఆజన్మ బ్రహ్మచారిగా అతి సాధారణ జీవితం గడిపిన రతన్ టాటాకు ముంబాయిలో ఒక చిన్న ఇల్లు, తనదైన ఒక టాటా సెడాన్ కారు ఉన్నాయి. తన 86వ ఏట 09 అక్టోబర్ 2024న వృద్ధాప్య సంబంధ వ్యాధులతో ముంబాయిలో తుది శ్వాస విడిచారు. తన వీలునామా ద్వారా తన సంపదలో సోదర సోదరీమణులు, యువ స్నేహితుడు శాంతను నాయుడు, పెంపుడు కుక్క, వంట మనిషి, గృహ సేవకులకు వాటా కల్పించి తన మంచి మనసును రుజువు చేసుకున్నారు. వ్యాపారవేత్తగా ప్రపంచ మేటి, దాతృత్వంలో అపర దానకర్ణుడు, వ్యక్తిత్వంలో అణిముత్యం, జీవన ప్రస్థానంలో విలక్షణత లాంటి అత్యుత్తమ గుణాలను ప్రదర్శించిన రతన్ నావల్ టాటా చూపిన దారి మనందరికీ ఆదర్శం కావాలని, ఆయన సాధారణ జీవితం మనకు ప్రేరణ ఇవ్వాలని కోరుకుందాం. భౌతికంగా మన ముందు లేకపోయినా రతన్ టాటా నేటి యువతకు నిరంతర స్ఫూర్తిని నింపాలని కోరుకుందాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# నిబంధనలకు విరుద్ధంగా ఇటుక బట్టీల నిర్వహణ

**ఏలాంటి అనుమతులు లేకుండా యథేచ్ఛగా ఇటుక బట్టీల ఏర్పాటు**

**అనుమతులు లేకుండానే చెరువు కుంటల నుంచి మట్టి తరలింపు**

**బాలకార్మికులతో పని చేయిస్తూ కాసులు దండుకుంటున్న వ్యాపారులు**

**కిష్టంపల్లి తాండ లో 10 ఏళ్ల పిల్లలతో పని చేయించుకుంటున్న వ్యాపారి**



**వికారాబాద్ డిసెంబర్ 27**

అంత మా ఇష్టం.. మనల్ని ఎవరు రా ఆపేది అనే తీరుగా అడ్డూ అదుపు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా సాగుతుంది ఇటుక బట్టీల వ్యాపారం.వికారాబాద్ జిల్లా పరిగి,కుల్కచర్ల,





దోమ,చౌడపూర్,బొంరేస్ పేట్ మండలలాలో ఎక్కడపడితే అక్కడ పుట్టగొడుగుల బట్టీలు వెలుస్తున్నాయి. ప్రజలు నివసించే ప్రాంతాలకు ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుక బట్టీలు తయారు చేయాలని నిబంధనలు ఉన్నా వాటిని వ్యాపారులు తుంగలో తొక్కుతున్నారు. వీరిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మాత్రం చూసీ చూడనట్టు వ్యవహరిస్తున్నారు. మండలలాలోని వివిధ గ్రామాల్లో ఇటుకల వ్యాపారం జోరుగా సాగుతోంది. ఇటుకల విక్రయాలతో ప్రధానంగా వాణిజ్య పన్ను శాఖ సంవత్సరానికి లక్షలలో నష్టపోతూ తమ ఆదాయాన్ని కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

ఒక్కో ఇటుకకు ఆరు నుంచి ఏడు రూపాయల చొప్పున వ్యాపారులు వసూలు చేస్తున్నా చాలామంది వ్యాపారులు ప్రభుత్వానికి నయాపైసా కూడా చెల్లించడం లేదు. వ్యాపారులు ఐదు శాతం (వ్యాట్) చెల్లించడం గాని అనుమతులు పొందడం లాంటివి చేయడం లేదని, దీంతో ప్రభుత్వ ఆదాయానికి పెద్ద మొత్తంలో గండి పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇటుకల తయారీ కోసం కోసం పొలాలు, గుట్టలలో, అటవీ ప్రాంతంలోని మట్టిని తవ్వి ఇటుకలు తయారు చేస్తున్నారు. మట్టిని తవ్వాలంటే భూగర్భ శాఖ, గ్రామ పంచాయతీ అనుమతి కూడా ఉండాలి. మండలాలలో కుప్పలు తెప్పలుగా ఇటుక బట్టీలు వెలిసినా ఏ ఒక్క దానికి అనుమతులు లేనట్లు తెలుస్తోంది. ఇటుకలూ విక్రయించగా అమ్మకం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుత విలువ ఆధారిత పన్ను (వ్యాట్) వీటికి ఐదు శాతం ఉంటుంది. ఈ విక్రయాలకు పన్ను చెల్లించాల్సి ఉన్నా అది కూడా అమలు కావడం లేదు.

**- నిబంధనలకు విరుద్ధంగా బట్టీల నిర్వహణ**

ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీల నిర్వహణ చేయాలంటే గ్రామ పంచాయతీ ,రెవెన్యూ అధికారుల, కార్మిక శాఖ, విద్యుత్ శాఖ, రవాణా శాఖ, ఫారెస్ట్ తదితర శాఖల ద్వారా అనుమతులు పొందాలి. ప్రజా నివాస ప్రాంతానికి కిలోమీటర్ దూరంలో పంట పొలాలకు కనీసం వంద మీటర్ల దూరంలో, ప్రధాన రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి.

ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ బట్టీల నిర్వహణ కొనసాగిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇలా ఎటువంటి నియమాలు పాటించకుండా జనావాసాల మధ్య బట్టీలు ఏర్పాటు చేయడంతో దాని నుంచి వచ్చే కాలుష్యం వలన చాలా ఇబ్బందులు తలెత్తడంతో పాటు ఆరోగ్య సమస్యలు కూడా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు.

**- బట్టీల్లో మగ్గుతున్న బాల్యం..**

6 నుండి 14 సంవత్సరాలలోపు పిల్లలంతా విద్యా హక్కు చట్టం ప్రకారం పాఠశాలలో ఉండాలి. కానీ ఇటుకలు తయారు చేసే కార్మికుల పిల్లలు బాల్యం మట్టిలోనే మగ్గుతోంది. తల్లిదండ్రులతో పాటు పిల్లలు కూడా మట్టి పనిలోనే నిమగ్నమయ్యారు. విద్యాశాఖ, కార్మిక శాఖ అధికారుల పట్టింపు లేని తనంతో వారి బాల్యం బుగ్గి పాలు అవుతుందని కార్మిక సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బాలకార్మికులను పనులలో తీసుకుంటే ఐదు సంవత్సరాల జైలు శిక్షతో పాటు రెండు లక్షల వరకు జరిమానా విధించాలని న్యాయస్థానం కార్మిక శాఖ అధికారులకు హెచ్చరించింది. బాల కార్మిక వ్యవస్థ, నిర్మూలనపై ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలు, వివిధ రకాలుగా అవగాహన కల్పించినా వ్యాపారుల్లో మాత్రం మార్పు రావడం లేదు. బాల కార్మికులతో పని చేయడం నేరం కదా అని ఇటుక బట్టీల వ్యాపారులు ప్రశ్నించగా పిల్లలకు సెలవులు ఉన్నాయి కదా అందుకే పిల్లలు పని చేస్తున్నారని సమాధానం ఇవ్వడం గమనార్హం.

**- అధికారుల చర్యలేవి**

జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు వెలుస్తున్న సంబంధిత అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఇటుక తయారీకి మట్టి కోసం చెరువులు, పొలాలు, గుట్టలను తవ్వుతున్నా అటవీశాఖ అధికారుల్లో చలనం కనిపించడం లేదు. అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్నా బట్టీలపై దాడులు చేసి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు వారికి వచ్చే మామూళ్లతో చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు.ఈ వ్యాపారం జోరుగా సాగుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారు ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు పేర్కొంటున్నారు.

**- కిష్టంపల్లి తండాలో 10 నుండి 15 ఏళ్ల టార్గెట్ గా వ్యాపారం**

చౌడాపూర్ మండలం కిష్టంపల్లి తండాలో ఇటుక బట్టి వ్యాపారం జోరుగా కొనసాగుతుంది.ఈ బట్టిని నిర్వహిస్తున్న కిషన్ నాయక్,10 నుండి 15 సంవత్సరాల పిల్లలతో పని చేయించుకుంటుండాగా ఇది గమనించిన విద్యావంతులు స్పందించి చదువుకున్న పిల్లలతో పని ఎలా చేయిస్తారని వ్యాపారిని అడిగిన వారిపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దురుసుగా ప్రవర్తించినట్లు సమాచారం సంబంధిత అధికారులకు అన్ని విధాలుగా కలుస్తున్నాం అనడం విడ్డూరంగా ఉంది.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా పచ్చని చెట్లను నరికి ఇటుకలు కాల్చేందుకు ఉపయోగిస్తున్నారు.అధికారులు స్పందించి ఎలాంటి అనుమాతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న ఇతికాబట్టిలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గారి మృతి పట్ల శేరి సతీష్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు



**కూకట్ పల్లి(మేడ్చల్ డిస్టిక్)**

ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణం పట్ల కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన క్యాంపు కార్యాలయంలో మన్మోహన్ సింగ్ గారి చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ మన్మోహన్ సింగ్ గారి మరణంతో దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని అన్నారు.వారు ఆర్థిక శాఖ మంత్రిగా ఉన్నప్పుడే దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారని అన్నారు.మన రాష్ట్ర ఆవిర్భావానికి కృషిచేసిన మహానుభావుడు ఆయన అని పేర్కొన్నారు.దేశానికి సేవ చేయడానికి తన జీవితాన్ని అంకితం చేసిన నాయకులు అతను తన జ్ఞానం మరియు భారతదేశ ఆర్థిక అభివృద్ధికి చేసిన అమూల్యమైన కృషి ఎల్లప్పుడూ గుర్తుండిపోతారు అన్నారు.మన్మోహన్ సింగ్ గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి సంజీవరావు, లక్ష్మీనారాయణ, రేష్మ, రాజా ముదిరాజ్, శ్రీధర్ చారి, బాబురావు, రామకృష్ణారెడ్డి, సూరిబాబు, దుర్గా, మరియు పలువురు పార్టీ ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ఎస్సీ వర్గీకరణ అమలుపై చేవెళ్ల ఎంపీ ని కలిసిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ

**వికారాబాద్ డిసెంబర్ 27:** ఎస్సి వర్గీకరణ అమలుపై చేవెళ్ల పాలరమెంటు సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,అదిలాబాద్ పాలరమెంటు సభ్యులు జి నాగేష్,లను కలిసి వివిధ అంశాలపై వారితో చర్చించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణకు మద్దతుగా సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తూ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం అన్యాయం అన్నారు.ఏక సభ్య కమీషన్ పేరిట జాప్యం చేయడం సరియైన పద్ధతి కాదు.. భారతీయ జనతా పార్టీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్టు ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంలో తొందరగా వర్గీకరణ అమలు చేసి ఎస్సీ ఉప కులాలకు లబ్ధి చేకూరేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, రాందేవ్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రెడ్డి, వెంకట్ రెడ్డిలతో కలిసి పాల్గొన్న, వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ జిల్లా దిశ కమిటీ మెంబర్ వడ్ల నందు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నేతకాని ఉద్యోగ సంఘాల జాక్ కమిటీ అధ్యర్యంలో సమత సైనిక్ దల్ రాష్టం నాయకులు దుర్గం నాగేష్ ని సన్మానించారు

**ఏటూరునాగారం,డిసెంబర్27** తెలంగాణ నేతకాని ఉద్యోగ సంఘాల జాక్ ములుగు జిల్లా కమిటీ మరియు కులం పెద్దలు యువకుల అధ్యర్యంలో సన్మానం సమత సైనిక్ దల్ రాష్టం నాయకులు దుర్గం నాగేష్ సమాజంలో కుల మత వర్గ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరు సమానత్వంతో ఎదగాలని బుద్ధుడు అంబేత్కర్ మార్గంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించిన సమత సైనిక రాష్టం నాయకులు మార్షల్ దుర్గం నగేష్ ని గుర్తించి భారతీయ దళిత సాహిత్యాకాడమి వారు డిసెంబర్ 8జాతీయ వార్డు బహుకరించిన విషయం అందరికి విదితమే దీనిని పురస్కరించుకొని నేతకాని ఉద్యోగ మరియు కులం పెద్దలు యువకుల అధ్యర్యంలో ఏటూరునాగారంలో ఘనంగా సన్మానించడం జరిగింది దీనిలో కుమ్మరి వెంకటయ్య సర్వేయర్ మాట్లాడుతూ కరోన కష్టకాలంలో ఎందరికో సహాయం సేసి ఆదర్శనంగా ఉన్నారని కొనియాడారు నాగేష్ మాట్లాడుతూ నేతకాని అందరం ఒక్కటిగా ఉండాలని కోరారు నేతకాని హక్కుల పొరకు ఒక్కటికావాలని కొరారు ఏజెన్సీ



భూమి హక్కుల పైన వివరించారు ఎన్నో కార్యక్రమాలు వివరించారు ఈ సన్మాన కార్యక్రమంలో కుమ్మరి వెంకటయ్య సర్వేయర్ 8374527298 కుమ్మరి రాంబాబు వాజేడు మండలం (మనం రిపోర్టర్)కుమ్మరి సమ్మక్క అంగన్వాడీ టీచర్ కుమ్మరి సమ్మక్క కావిరి రాజమల్లు దుర్గం సాయిరాం కావిరి బాబు గాందేర్ల సత్యం బుట్టాయిగూడెం దుర్గం సారయ్య దేవాదుల సునార్కని శివ కావిరి నవీన్ తదితర నేతకాని కులస్తులు పాల్గొన్నారు

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



**అనంతగిరి డిసెంబర్ 27:** మన్మోహన్ సింగ్ మృతి పట్ల అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంతాపం తెలియజేశారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి నివాళి అర్పించారు. అనంతరం ఆయన కాంగ్రెస్ పార్టీ కి చేసిన సేవలను గుర్తుచేశారు. మాజీ ప్రధాని ఇంకా లేరన్న వార్త కాంగ్రెస్ పార్టీకి చాలా బాధ కలిగించిందన్నారు. రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ నుంచి ఆర్థిక మంత్రిగా ప్రధానిగా దేశ పాలనలో కీలకపాత్ర పోషించారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, చుండూరి వెంకటేశ్వరరావు, దేగ కొండయ్య, ఈదుల కృష్ణయ్య ,జొన్నలగడ్డ కోటేశ్వరరావు, గుర్రం వెంకటరెడ్డి, బాబు నాయక్ వేదాంతరావు, సైదులు నాయక్, వినయ్, బోడపుడి సత్యనారాయణ, కీత లక్ష్మీనారాయణ నాగేంద్రబాబు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు పారదర్శకంగా సర్వే చేపడుతున్న గవర్నమెంట్ ఆఫీసర్స్



**పూడూర్ మండల్, ప్రతినిధి డిసెంబర్ 27**

పూడూరు మండల్ పరిధిలో గొంగుపల్లి గ్రామంలో పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గొంగుపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ఇందిరమ్మ ఇండ్ల సర్వే కార్యక్రమంలో పాల్గొని సర్వే వివరాలను విలేజ్ సెక్రటరీని అడిగే తెలుసుకోవడం జరిగింది ఈ ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా నిజాయితీగా జరగాలని అర్హులైనటువంటి పేదలకు అందించాలని ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూడూరు మండల సొసైటీ చైర్మన్ పి సతీష్ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొనడం జరిగింది

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు



**పూడూరు మండల ప్రతినిధి డిసెంబర్ 27** పూడూరు మండలం పరిధిలో మన్నెగుడా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో ఈరోజు లిమాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ మన్మోహన్ సింగ్‌లి స్వర్గస్తులైనారు కావున మండల కాంగ్రెస్ పార్టీ కమిటీ ఆధ్వర్యంలో ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఘనంగా నీవాళ్ళు అర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా డీసీసీ ఉపాధ్యక్షుడు షకీల్ బాయ్ వికారాబాద్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి శ్రీనివాస్ అజీమ్ పటేల్ పూడూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూడూరు మండల సొసైటీ చైర్మన్ పి సతీష్ రెడ్డి పూడూరు మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కర్ పూడూరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సురేష్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు నరేష్ మోయిన్ పాషా శ్యాంసుందర్ రెడ్డి మహిళా నాయకురాలు బాలమణి వివిధ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## కార్మికుల సమస్యలు సిఐటియులోనే పరిష్కారం: రాజారెడ్డి

**గోదావరిఖని: డిసెంబర్ 27:** గోదావరఖని1, 3 ఇంక్లైన్ పిట్ కార్యదర్శి దాసరి సురేష్ అధ్యక్షతన శుక్రవారం సిఐటియు సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి మాట్లాడుతూ, సింగరేణి చరిత్రలో పోరాటం చేయకుండా ఏ హక్కు రాలేదని పోరాటం తోనే అనేక హక్కులు సాధించబడ్డాయని అన్నారు. సింగరేణి కార్మికుల సొంతింటి పథకం అమలుపై ఎందుకు పోరాటం చేయడం లేదని విమర్శించారు. పైగా సిఐటియు పోరాటం చేస్తే వస్తుందా అని చెప్తున్నా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలు ఎన్నికల సమయంలో మేము గెలిస్తే సొంతింటి పథకం అమలు చేస్తామని కార్మికులకు చెప్పిన విషయం నిజం కాదా?. సింగరేణి కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేయడమే సిఐటియు లక్ష్యం సింగరేణి కార్మికులకు సొంతిల్లు సాధించేవరకు పోరాటం ఆపేది లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికులకు సొంతింటి పథకం అమలు వాగ్దానం నిలబెట్టుకోవాలని సిఐటియుగా డిమాండ్ చేశారు. అనంతరం గని మేనేజర్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేదరి సారయ్య, అధ్యక్ష కార్యదర్శులు ఆరేపల్లి రాజమౌళి, మెండే శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు తోట నరహరి రావు, సిహెచ్ వేణుగోపాల్ రెడ్డి,

## ఆర్థిక సంస్కరణలకు ఆధ్యులు మన్మోహన్ సింగ్ మాజీ ప్రధాని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా: డిసెంబర్ 27,** కాగజ్నగర్ పట్టణం సర్ సిల్క్ లోని సిర్పూర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే నివాసంలో శుక్రవారం రోజున మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ ఆర్థిక వేత్త మన్మోహన్ సింగ్ ని, వారు ఆర్థిక సంస్కరణలు చేపట్టి భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారని కొనియాడారు. ఆర్థిక మంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా ఆయన భారతదేశానికి చేసిన సేవలు ఎనలేనివని తెలిపారు. వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. నివాళులు అర్పించిన వారిలో భాజప జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, మాజీ కౌన్సిలర్ దెబ్బటి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, నాయకులు ఉన్నారు.

## ఏపీలో భూముల విలువ పెంపు నిర్ణయం వాయిదా



**ఆంధ్రప్రదేశ్ :డిసెంబర్ 28,** :ఏపీలో రాష్ట్రంలో భూముల మార్కెట్ విలువలను జనవరి 1నుంచి 10–20 శాతం పెంచాలన్న నిర్ణయంపై కూటమి ప్రభుత్వం పునరాలోచనలో పడింది. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత వస్తుండటంతో అమలును వాయిదా వేసింది. ఈ అంశంపై మరోసారి సమగ్రంగా చర్చించిన తర్వాతే తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ఈ నెల 30న మంగళగిరిలోని సీసీఎల్ఏ కార్యాలయంలో జోనల్ రెవెన్యూ సమావేశం నిర్వహిస్తామని చెప్పారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం



**ఓదెల : డిసెంబర్ 27 :**పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లోని పొత్కపల్లి లో నిరుపేద కుటుంబానికి చెందిన శనిగరపు కుమార్ ఇల్లు షార్ట్ సర్క్యూట్ తో కాలిపోయింది. ఇంట్లో ఎవరులేని సమయంలో జరిగింది ఇంటిలోని టివి,కూలర్, టేబుల్, ఫర్నిచర్, బట్టలు, మొత్తం కాలిపోయినాయి నిరుపేద కుటుంబం ,ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని బీజేపీ నాయకులు శనిగరపు రమేష్ , ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతూ న్నారు.

## ఘనంగా డామన్మోహన్ సింగ్ నివాలులర్పించిన విశ్రాంతఉద్యోగులు



**కాగజ్ నగర్ :డిసెంబర్ 27,** :భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన సందర్భాన్ని పురస్కరించుకొని విశ్రాంత ఉద్యోగుల సంఘం భవనంలో జయదేవఅబ్రహం అధ్యక్షుల ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు చిత్ర పటానికి పూల మాల వే సి ఘనంగా నివాలులు అర్పించారు, వారి అకాల మరణానికి ఒక నిమిషం మౌనం పాటించి నారు. ఈ సందర్భంగా విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతూ దేశము ఆర్థిక క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న పుడు కేంద్ర ఆర్థిక మంత్రిగా చక్కదిద్దడం ప్రధానిగా ఉన్న పుడు ఆధార్, మహిళ రిజర్వేషన్ ను, వ్యాట్ ను ప్రవేశపెట్టడం తొలి మహిళ రాష్ట్రపతిగా ప్రతిభాపాటిల్ పీఠం ఎక్కడం చాలా గొ ప్ప విషయమని కొనియాడారు. తెలంగాణ ఏర్పాటుకు వారు చేసిన కృషి చాలా గొప్పదని, ఆర్థిక సంస్కర్థగా, అనేక పదవులు నిర్వహించారని పేర్కొ న్నారు. ఇట్టి సమావేశంలో జయదేవ అబ్రహం అధ్యక్షత వహించగా కార్యదర్శి శివప్రసాద్ నా యర్, ఏఎస్ఆర్ మూర్తి,బి. నర్సయ్య, సునీల్, కే.పురుషోత్తం,అంకయ్య, వీ.రామయ్య,సత్యనారాయణ యు.నారాయణ, చిన్నయ్య, రాజేంద్రప్రసాద్, విస్తారు,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సంస్కర్తకు అశ్రునివాళులర్పించిన టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ




**హుజూర్నగర్ : డిసెంబర్ 27,** : సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీజేఏ)సూర్యపేట జిల్లా కమిటీ కార్యాలయంలో శుక్రవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణానికి చింతిస్తూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం వహించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 1932 సెప్టెంబర్ 26న పంజాబ్ రాష్ట్రంలో జన్మించి 1991 అక్టోబర్లో తొలిసారిగా రాజ్యసభలో అడుగు పెట్టి 5 సార్లు అసోం నుంచి రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించి 33 ఏళ్ళ పాటు రాజ్యసభ సభ్యునిగా కొనసాగి1991 నుంచి 1996 వరకు పీవీ కేబినెట్లోఆర్థికమంత్రిగా దేశ ఆర్థిక సంస్కరణ రూపశిల్పిగా ఎన్నో ఆర్థిక సంస్కరణలు చేపట్టిన మహో న్నత వ్యక్తి 2004 నుంచి 2014 వరకు ప్రధానిగా పదేళ్ల సేవలందించిన నవ భారత నిర్మాత ఆధార్ కార్డుల జారీ, ఉపాధి హామీ పథకం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం చేసిన దార్శనికుడు చరిత్రలో మన్మోహన్ సింగ్ స్థానం గొప్పది మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని దేశం గర్వించదగిన మాజీ ప్రధాని, ఆర్థిక సంస్కర్త డా.మన్మోహన్ సింగ్ కి తెలంగాణ జర్న లిస్టుల అసోసియేషన్ (టీజేఏ) సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు అశ్రునివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు నవాబ్ జానీ, కొల్లోజు నాగేంద్రా చారి, బయ్యారపు రవీ ంద్ర,నందిగామ నాగేందర్,కొత్తపల్లి మధుసూదన్, గొట్టే వెంకట్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# వేటకోసం వేటగాళ్లు అమర్చిన కరెంట్ వైర్లు తగిలి 2గేదెలు మృతి



**చింతల మానేపల్లి :డిసెంబర్ 27,** :కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం చింతల మానేపల్లి మండలంలోని కోర్సిని గ్రామంలో వేటకోసం వేటగాళ్లు అమర్చిన కరెంట్ వైర్లు లలో చిక్కుకొని గ్రామానికి చెందిన దనూరి ఆశన్న, భూపతి, శంకర్ రైతుల 2గేదెలు మృతి చెందినవి. గ్రామస్తులవివరాల ప్రకారంమేత కోసం గేదెలను నది ఒడ్డు తీరానతీసుకోవెళ్ల గా అక్కడ నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కొన్ని గేదెలు ఇంటికి తిరిగి రాలేదు. మరుసటి రోజు గేదెలను గాలించగా నది తీరనా లిఫ్టరిగేషన్ ఉన్నప్రాంతంలోఅటవీ జంతువులకోసం అమర్చాబడిన కరెంటు వైరులో చిక్కుకొని కనిపించాయి. ఇట్టి విషయం పై ఫారెస్ట్ అధికారులకు, విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వగా సంఘటన స్థలానికి వచ్చి తనిఖీ చేసి మీరు పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయండి అని చెప్పి వెళ్లిపోయారు.కోర్సిని గ్రామస్తులు చింతల మానేపల్లి పోలీస్ స్టేషన్ వెళ్లి పిర్యాదు చేసిన ఇప్పటివరకు అడవి జంతువులకు కరెంటు వైర్లు బిగించిన వేటగాళ్ళను గుర్తించక పోవడం హాస్యాస్పదం.. గత సంవత్సరములో కూడా ఇదే ఉచ్చులో చిక్కుకొని నర్మాల సత్తాక్కా అను రైతు గేదె కూడా చనిపోయిందని, పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసిన ఇప్పటి వరకు ఉచ్చు బిగించిన వ్యక్తులను గుర్తించలేక పోయిన అధికారులు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వేటగాళ్ళను గుర్తించి చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఇట్టి విషయం పై ఫారెస్ట్ అధికారులను చరవాణి ద్వారా వివరణ కోరగాగ్రామస్తులు సహరిస్తే మీకు అన్ని విధాలుగా సహకరిస్తామని,అదే విదంగావిద్యుత్ అధికారులుచరవాణి ద్వారా ఏ ఇ ని వివరణ కోరగా పోలీస్ లు కేసు చేసిన ఎఫ్ ఐ ఆర్ ను బట్టి మీకు న్యాయం చేస్తామని, గ్రామస్తులు సంహరి ంచాలని,చింతన మానేపల్లి ఎస్సై నరేష్ ని చరవాణి ద్వారా వివరణ కోరగాకోర్సిని గ్రామస్తులుపోలీస్ స్టేషన్ కు వచ్చి గుర్తు తెలియని వ్యక్తులు వేటగాళ్ల ఉచ్చులో2 గేదెలు మృతి చెందాయని పిర్యాదు చేసారని, వ్యక్తులను గుర్తించిన తర్వాత కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.

# దోపిడి పాలనపై పోరాటం చేసిన చరిత్ర సిపిఐ పార్టీ



**ఓదెల : డిసెంబర్ 27 :**ఈ దేశంలో దోపిడి పాలనపై పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కి ఉందని సిపిఐ జిల్లా కార్యదర్శి తాంద్ర సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో సిపిఐ పార్టీ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఓదెల మండల కేంద్రం లో శుక్రవారం రోజున ఎర్రజెండాను ఓదెల మండల కార్యదర్శి కోడెం స్వామి అధ్యక్షతన తాంద్ర సదానందం జెండా ను ఎగురవేశారు అనంతరం సీనియర్ నాయకులు ఆది మధుసూదన్ రావు మాజీ సర్పంచ్ మరియు ఈరవేణి శంకరయ్య మాజీ ఎంపీటీసీ మరియు షామ మోహన్ పార్టీ సీనియర్ నాయకులు. తుమ్మల బాపు పార్టీ సీనియర్ నాయకులు. ఓజ్జీత్తుల శంకర్. 100 సంవత్సరాల సందర్భంగా శాలువాలు కప్పి సన్మానం చేశారు. అనంతరం సదానందం మాట్లాడుతూ దేశ స్వాతంత్రంకోసం బలిదానాలు చేసి అనేక పోరాటాలు నిర్వహించిన పార్టీ, త్యాగాలకు నిలయమైంది సిపిఐ మాత్రమేనని అన్నారు. అంతరాలు లేని సమాజం కోసం పేదవాడి రాజ్యం రావాలని, కులాలకు, మతాలకతీతంగా సమసమాజ స్థాపనకై నిత్యం ప్రజల చైతన్యం చేస్తున్న పార్టీ అన్నారు. దేశ స్వాతంత్రం కోసం స్వరాజ్యం కావాలని ఎలుగెత్తి చాటిందని, దున్నేవానికి భూమి కావాలని లక్షలాది ఎకరాల భూమిని దేశవ్యాప్తంగా పేదలకు భూమి పంచిన చరిత్ర సిపిఐ దేనని అన్నారు. సిపిఐ ఆద్వర్యంలో జరిగిన భూ పోరాటాల్లో లక్షలాది మంది పాల్గొన్న చరిత్ర ఉందని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వెట్టి చాకిరీకీ వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా నైజాం రాజ్యంలో దొరల గడీలను కూలదోసి గ్రామాల్లో ప్రజాస్వామ్యంను కాపాడుట కోసం 3000 గ్రామాలను విముక్తి చేసి 10 లక్షల ఎకరాలు భూమిని పేదలకు పంచి 4500 మంది కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకుల బలిదానంతో ఈ ప్రాంత స్వేచ్ఛ వాయువుల కోసం రక్త తర్పణము చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాట చరిత్రను నేటి తరానికి అందించేందుకు పాఠ్యాంశాలలో చరిత్ర చేర్చాలని, నాటి అమరుల స్ఫూర్తి తీసుకొని నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయంపై, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు, నాయకులు ప్రశ్నించే గొంతుగా మారాలని కోరారు. ఈ కార్యక్రమంలోఅఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు ఆరెపల్లి మానస్ కుమార్,ఆళ్ళ శ్రీనివాస్ రెడ్డి మండల సహాయ కార్యదర్శి,పల్లె గట్టయ్య,జిల్లా సమితి సభ్యులు సూత్రల స్వామి, ఓదెల గ్రామ శాఖ కార్యదర్శి,హరిపురం తుమ్మల సదయ్య,రామడుగు వెంకటేష్,తుమ్మల బాపు,ఈరవేణి సమ్మయ్య,పెనుకుల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ పట్టణంలో పెట్రోల్ బంక్ ఏరియా సర్వే నంబర్ 146లో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు

**యాదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు సాగిన పట్టించుకోని మున్సిపల్ కమిషనర్, ప్రభుత్వ అధికారులు**

**అధికారులు చూసి చూడకుండా వ్యవహరిస్తున్న వ్యవహారం**



**కాగజ్ నగర్ :డిసెంబర్ 27,**:కొమురం భీం ఆసాబాద్ జిల్లా కాగజ్నగర్ మండలంలో పెట్రోల్ పంప్ ఏరియాలో సర్వేనెంబర్ 146 లో పెట్రేగిపోతున్న అక్రమార్కులు. ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టి యదేచ్ఛగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపట్టారు కేటుగాళ్లు. అధికారం అడ్డు పెట్టుకుని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ బోగస్ పత్రాలు సృష్టించి మున్సిపాలిటీ అనుమతులు ఉన్నాయంటూ దొడ్డి దారిన నిర్మాణంచేస్తున్నా మునిసిపల్ చట్ట నిబంధనలకు తూట్లు పొడుస్తున్నరని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు గతంలో యాదేచ్ఛగా ప్రభుత్వం నుండి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడితే కూల్చి వేస్తాం అనడంలో ఎలాంటి సందేహం లేదు. బోగస్ పత్రాలు సృష్టిచిన విషయం అధికారులకు తెలిసిన నేటికీ అక్రమ నిర్మాణం కూల్చివేయకపోవడం పై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కాగజనగర్ మున్సిపల్ కమిషనర్ కు, సబ్ కలెక్టర్ కు తెలిపిన నేటికీ అక్రమ నిర్మాణం కూల్చపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు పలువురు సామాజిక వేత్తలు. అక్రమ నిర్మాణం పై ఆసిఫాబాద్ కలెక్టర్ చర్యలు చేపట్టి కాగజనగర్ లో ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ నిర్మిస్తూన్న నిర్మాణం పై దృష్టి సారించక పోవడం అధికారుల అవినీతికి అద్దం పడుతుందనే వాదనలు వినిపి స్తు న్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించిచట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ పోటీలకు కల్లేపు హరిప్రియ, సిద్ధూ ఎంపిక



**చెన్నారావుపేట:27 డిసెంబర్** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం,ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెందిన విద్యార్థులు కల్లేపు హరిప్రియ, సిద్ధూ రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు.ఓ సిటి చింతల్ గ్రౌండ్లో జరిగిన వరంగల్ జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం తేజావత్ జయ తెలిపారు.రాష్ట్రస్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ పోటీలు ఈ నెల 28,29,30,31 తేదీలలో మెదక్ లో జరుగుతాయని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు స్వప్న తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు హరిప్రియ, సిద్ధూ వ్యాయామ ఉపాధ్యాయురాలు వీరగోని స్వప్న లను హెచ్ఎం జయతో పాటు ఉపాధ్యాయులు సునీత, శశిధర్, సంతోష్ కుమార్, బాలాజీ రావు, ఉదయ్, సిహెచ్ మాధవి, ఎల్ మొగిలి, జి.సుందర్, కె.మాధవి, వర్ధెల్లి సతీష్ కుమార్, రమాదేవి, హంస రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ జాహెద్, క్రాఫ్ట్ టీచర్ చింతకింది ఇందిర అభినందించారు.

## సమాచార హక్కు రక్షణ చట్టం 2005 ఆధ్వర్యంలో హుజూర్నగర్ సెషన్స్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించబడిన బొబ్బా కోటి రెడ్డికి ఘన సన్మానం

**బొబ్బ కోటిరెడ్డి అడ్వొకెట్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి**



**కోదాడ : డిసెంబర్ 27, :** కోదాడ పట్టణంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హుజూర్నగర్ కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమింపబడిన బొబ్బా కోటిరెడ్డి అద్వకేట్ ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ బొబ్బ కోటిరెడ్డి అద్వకేట్ ను నియమించడం సంతోషించదగ్గ విషయమని,పేద ప్రజలకు అనేక న్యాయ సలహాలు,సూచనలు ఇచ్చి వారి ఆదుకున్నటువంటి వ్యక్తని, వారిని ప్రభుత్వం వారు పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించడం ఆయా వర్గాల ప్రజలకు సంతోషకరమని, వారి యొక్క సేవలను బాధితులు వినియోగించుకోవాలని, అన్ని రకాల న్యాయ సలహాలు,సూచనలు వినియోగించుకొని సమస్యల పరిష్కారానికి మార్గం ఏర్పాటు చేసుకోవాలని కోరారు. సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, యాదాద్రి జోనల్ ఇన్చార్జి వంగవీటి శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గోవింద నవీన్, బాలేబోయిన రామారావు, అమరబోయిన వీరబాబు,దేవపంగు నిఖిల్(వినోద్),రెడపంగు సతీష్ తదితరులు పాల్గొన్నారు...

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం చాలా బాధాకరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు



**పాలకవీడు : డిసెంబర్ 27, :** సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం జాన్ పహాడ్ గ్రామంలో శుక్రవారం భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల ఆయన చిత్ర పటానికి మండల కమిటీ తరపున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు ఆధ్వర్యంలో వారికి పూలతో ఘన నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆర్థిక రాజనీతిజ్ఞుడుభారతదేశాన్ని క్లిష్ట పరిస్తితుల్లో కాపాడిన నేత తెలంగాణ ఉద్యమాన్ని గౌరవించిన వ్యక్తి నిగర్వి, నిష్కళంకుడు, నిరాడంబరుడు,,వివాదరహితుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం దేశానికి తీరని లోటు..అని వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, ఐటీ సెల్ శేషు, మండల నాయకులు బొల్లగాని సుబ్బు గౌడ్,యూత్ నాయకుడు పి రమేష్, ఎస్సీ నాయకులు ఉబ్బపెల్లి మల్లేష్ మైనార్టీ నాయకులు అల్లాఉద్దీన్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

## మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళి



**ఓదెల : డిసెంబర్ 27 :**భారత మాజీ ప్రధాని, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, భారతదేశ ఆర్థిక చరిత్రను కీలక మలుపు తిప్పి, ఎన్నో సంస్కరణలకు ఆధ్యుడు డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల కోవత్తులతో ఘనంగా నివాళులు అర్పించిన పెద్దపల్లి మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని,భారతదేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు ఆధ్యులలో మన్మోహన్ సింగ్ ఒకరు అని కొనియాడారు.

రిజర్వ్ బ్యాంక్ గవర్నర్, యూజీసీ చైర్మన్, విశిష్ట సేవలందించిన ఆయన ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టారని, మన్మోహన్ సింగ్ హయాంలో చేపట్టిన సంస్కరణల వల్ల మన ఆర్థిక వ్యవస్థ కొత్త పుంతలు తొక్కిందని, ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని, మన్మోహన్ సింగ్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా జాతీయ సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ మచ్చ మధుకర్ నియామకం




**మిర్యాలగూడేం : డిసెంబర్ 27:** నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ అండ్ యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా జాతీయ సంయుక్త కార్యదర్శిగా డాక్టర్ మచ్చ మధుకర్ నియమించబడ్డారు అని శుక్రవారం హైదరాబాద్ లోని ఎల్బీనగర్ ప్రధాన కార్యాలయంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ మరియు యాంటీ క్రైమ్ బ్యూరో ఆఫ్ ఇండియా ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ డాక్టర్ జ్యోతిష్యర్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. తాను గతంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ కరప్షన్ వింగ్ రాష్ట్ర కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడిగా పనిచేశారు. సంస్థలో తాను చేస్తున్న సేవలను గుర్తించి జాతీయ సంయుక్త కార్యదర్శిగా నియమించడం జరిగిందని ఈ సందర్భంగా మచ్చ మధుకర్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘన జరిగినట్లైతే అటువంటివి ఉల్లంఘనలు జరగకుండా అన్ని వేళలా సంస్థ అండగా ఉంటుందని, అంతేకాకుండా ఉచిత న్యాయ సలహాలకు న్యాయ సూచనలకు మిర్యాలగూడ చర్చి రోడ్డు లోని ఉన్న హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో నడపబడుతున్న అడ్వకేట్ ఫర్ జస్టిస్ ది లీగల్ సొసైటీ కార్యాలయంలో సంప్రదించవచ్చు అని అన్నారు.

## దేశంలో నూతన ఆర్థిక సంస్కరణల బాధ్యుడు మన్మోహన్ సింగ్పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి



**హనుమకొండ జిల్లా: ఆత్మకూర్ డిసెంబర్ 27.** ప్రముఖ ఆర్థిక వేత్త, మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణంతో భారత దేశం ఒక గొప్ప నాయకుడిని కోల్పోయిందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సంగెం మండల కేంద్రంలో డాక్టర్ మన్మోహన్ సింగ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.ఒక ఆర్థిక వేత్తగా, ఒక అధ్యాపకుడిగా, రిజర్వు బ్యాంకు గవర్నర్ గా, రాజ్యసభ సభ్యుడిగా, ప్రతిపక్ష నాయకుడిగా, ప్రధానమంత్రిగా దేశానికి ఎనలేని సేవలు అందించారని తెలిపారు. యూపీఏ ప్రభుత్వానికి నాయకత్వం వహించి పదేళ్లపాటు ప్రధానమంత్రిగా వారు దేశంలో అనేక వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని అన్నారు.

మన్మోహన్ సింగ్ సేవలను దేశం ఎప్పుడు గుర్తుంచుకుంటుందని,దేశాన్ని అగ్రస్థాయి ఆర్థిక శక్తిగా మార్చే దిశగా మన్మోహన్ సింగ్ నిత్యం అడుగులు వేశారని గుర్తు చేసుకున్నారు.

## మండల ప్రజలందరికి పుష్పాభిషేకం మరియు దివ్యపడిపూజ కార్యక్రమానికి ఆహ్వానం



పెరుమాండ్ల శ్రీధర్ రెడ్డి

**చెన్నారావుపేట: 27 డిసెంబర్**

వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలం, ఉప్పరపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో శనివారం అనగా 28 డిసెంబర్ 2024న సాయంత్రం 6 గంటలకు బ్రహ్మశ్రీ శ్రీమన్ శ్రీ సి.వెంకటేశ్వర శర్మ కరకమలములచే అంగరంగ వైభవంగా పుష్పాభిషేకం మరియు దివ్యపడిపూజ ఉప్పరపల్లి అయ్యప్ప స్వామి కమిటీ సభ్యులచే నిర్వహించబడుతుంది. కావున మండలంలోని అయ్యప్ప స్వాములకు, భక్తులకు ఇదే ఆహ్వానంగా భావించగలరు.

## లక్షలాది వీరుల త్యాగాల ఫలితమే సిపిఐ నూరు సంవత్సరాల వేడుకలు పోకల వెంకటేశ్వర్లు సిపిఐ మండల కార్యదర్శి



**గరిడేపల్లి డిసెంబర్ 27 :** 1925 డిసెంబర్ 26 న ఉదయించిన భారత కమ్యూనిస్టు పార్టీ,నాటి నుండి నేటి వరకు లక్షలాది మంది వీరులు త్యాగాలు చేసి నిస్వార్థంగా ప్రజల పక్షణ నిలిచి పోరాటాలు నిర్వహించిన ఫలితంగానే మనం నేడూ సిపిఐ నూరు వసంతోత్సవ వేడుకలను నిర్వహిం చుకుంటున్నామని,ఈ సందర్భంగా ఆ వీరులకు మనందరం ఘనంగా నివాళులు అర్పించాలని, పార్టీ శ్రేణులను సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం రోజు గరిడేపల్లి మండలం లోని రంగాపురం గ్రామంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం లో రంగాపురం గ్రామంలో చాలా కీలక పాత్ర పోషించిందని, పోటు యర్రమ్మ, రాఘవయ్య అజ్ఞాత జీవితం గడిపినారని, తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర పుస్తకాలలో కూడా రంగాపురం చరిత్ర నిక్షిప్తమై వున్నదని ఆయన అన్నారు. ఈ నెల 30 వ తారీఖున నల్గొండ లో జరిగే సిపిఐ వంద సంవత్సరాల వేడుకలకు ఈ గ్రామం నుండి కూడా అధిక సంఖ్యలో హాజరై సభను విజ యవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో సిపిఐ గ్రామ కార్యదర్శి తిరగమళ్ళ కిరణ్, కట్టా అశోక్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి మెండే లింగరాజు,బాల షౌరి సతీష్, నవీన్, రాయప్ప, నాగులు, రాజశేఖర్,బాబు,వీరబాబు, యల్లయ్య, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## బైకు లారీ ఢీకొని వ్యక్తికి గాయాలు 108 కి ఫోన్ చేసి మానవత్వం చాటుకున్న సిఐ చరమంద రాజు



**హుజూర్నగర్ డిసెంబర్ 27, :** బైకు లారీ ఢీకొని బైకు నడుపుతున్న వ్యక్తికి గాయాలైన సంఘటన మండల కేంద్రంలోని రైల్వే ఫ్లై ఓవర్ సమీపంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం నాగార్జున సిమెంట్ నుంచి హుజూర్నగర్ బైక్ పై వెళ్తున్న వెళ్తున్న హుస్సేన్ అదే సిమెంట్ ఫ్యాక్టరీలో మెస్ లో వంట మాస్టర్ గా పని చేస్తూ అతని స్వగ్రామం హుజూర్నగర్ మండలం లింగగిరి వెళ్తుండగా మార్గ మధ్యంలో మండల కేంద్రంలో హుజూర్నగర్ నుంచి నాగార్జున సిమెంట్ కి వెళ్తున్న లారీ ఢీకొనడంతో హుస్సేన్ కు తీవ్ర గాయాలు కావడంతో లారీ వెనుకనే ఉన్న సిఐ చరమందరాజు విధులలో భాగంగా మట్టపల్లి రోడ్డు మార్గంలో వెళ్ళుతూ ఉండటంతో లారీ వెనుకనే ఉండటంతో వెంటనే గాయపడిన వ్యక్తిని 108 ద్వారా హుజూర్నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## కల్మలచెర్వులో పిచ్చి తీగతో విధ్యుత్ స్తంభం పట్టించుకోని గ్రామ పంచాయతీ సిబ్బంది



**గరిడేపల్లి : డిసెంబర్ 27,:** సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని కల్మల్ చెరువు గ్రామంలో స్థానిక కోటకింద బజార్లో మాజీ ఎంపీటీసీ అమ్మనబోయిన ముత్తయ్య ఇంటి సమీపంలో ఉన్నటువంటి కరెంటు స్తంభం ఉన్నది. కొన్ని నెలలుగా అట్టి కరెంటు స్తంభానికి పిచ్చి తీగ అనబడే తీగ కరెంటు స్తంభానికి పాకడం జరిగింది. దానిని ఎవరూ కూడా మరమ్మతులు చేయడానికి,గ్రామ పంచాయితీ డిపార్ట్మెంట్ వాళ్లు కాని, విధ్యుత్ డిపార్ట్మెంట్ వాళ్ళు కాని ఎవరూ ముందుకు రావడం లేదని,స్థానిక ప్రజలు ఇట్టి విషయమై పలుమార్లు గ్రామ పంచాయతీ సెక్రటరీకి, సిబ్బందికి తెలియచేసినప్పటికి చూసి చూడనట్లు, పట్టి పట్టినట్టు తూతూమంత్రంగా వ్యవహరిస్తున్నారు. నేటి వరకు గ్రామ పంచాయతీ సిబ్బంది, కరెంటు హెల్పర్స్ ఎలాంటి స్పందన లేదు. ఇప్పటికైనా ఇట్టి విషయమై మండల అధికారులు స్పందించి విధ్యుత్ స్తంభాలకు చుట్టూ పాకి ఉన్న తీగను తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు...

## గరిడేపల్లి మండలం, పరెడ్డిగూడెం గ్రామ దంపతులకు గౌరీ శంకర్ జి యువ పురస్కారం




**గరిడేపల్లి : డిసెంబర్ 27, :** గరిడేపల్లి మండల పరిధిలోని పరెడ్డిగూడెం గ్రామానికి చెందిన కందుల ప్రపూర్ణ కిషోర్ రెడ్డి దంపతులకు గౌరీ శంకర్ జి యువ పురస్కారం అందు కున్నారు. డిసెంబర్ 25 న సిద్దిపేటలో ఏబీవీపీ 43 వ రాష్ట్ర మహాసభల్లో భాగంగా దశాబ్ద కాలంగా వీరు స్థాపించిన ఆశ్రి సొసైటీ తరపున సామాజిక సేవలో పేదలకు అన్న వస్త్ర దానాలు నిత్యవసర సరుకుల పంపిణీపేద విద్యార్థుల చదువులకు వైద్యానికి ఎంతోమందికి ఆర్థిక సహాయం పలు రకాలైన సేవలను అందిస్తున్నందుకు గాను ఈ అవార్డు ను పొందినారు. ఈ అవార్డులో భాగంగా ప్రశంసా పత్రంతో పాటు 50 వేల రూపాయల చెక్కును అందించి సన్మానించారు. ఈ అవార్డు రావడం పట్ల గ్రామస్తులు ఆనందాన్ని వ్యక్తం చేయడమే కాకుండా భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## పేకాట స్థావరం పై పోలిసులు ఆకస్మిక దాడి జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు ఆదేశాల మేరకకు

### కాగజ్ నగర్ రూరల్ ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో



**కాగజ్ నగర్ :డిసెంబర్ 27,:**కొమరం బీమ్ ఆసిఫాబాద్

జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు కాగజ్నగర్ రూరల్ పోలీస్ పరిధిలోని బోరిగాన్ గ్రామ శివారులోని చెట్ల పొదలలో పేకాట ఆడుతునరాన్న పక్క సమాచారం మేరకు కాగజ్నగర్ రూరల్ ఎస్సై సందీప్ , సిబ్బందితో కలిసి ఆకస్మికంగా దాడులు నిర్వహించగా పేకాట ఆడుతున్న ఐదుగురు జూదరులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 5,500/- రూపాయల నగదు, ఐదు బైకులను, పేక ముక్కలు స్వాధీనం చేసుకొని తదుపరి విచారణ నిమిత్తం వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని ఎస్సై సందీప్ తెలియజేశారు.

## ఎస్సి వర్గీకరణను అడ్డుకుందాం అంబేద్కర్ అయశయాలను కొనసాగిద్దాం డా బి ఆర్ అంబేద్కర్ ను అవమానిస్తే ని అంతు చూస్తాం



**పెంచికల పేట్ : డిసెంబర్ 27 :**అంబేద్కర్ ఆశయాలతో మలాలంత ఐకమత్యంతో ఉండాలని మాల మహానాడు అధ్యక్షులు డా పసుల రాంమూర్తి అన్నారు. శుక్రవారం పెంచికలాపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం పెంచికల్ పేట్ మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో పెంచికల్ పేట్ మండల కేంద్రంతో పాటు కొండపల్లి గ్రామములో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జెండా మహోత్సవ కార్యక్రమములో పాల్గొని నీల్ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు డా పసుల రాంమూర్తి మాట్లాడుతూ రాజకీయ లబ్ది కోసం కేంద్ర ప్రభుత్వం ఎస్సి వర్గీకరణ చేపట్టేందుకు అవలంభిస్తున్న తీరును అంబేద్కర్ ఆశయాలతో అడ్డుకునేందుకు మాలలంత ఐకమత్యంతో ముందుకెళ్ళలన్నారు.ఎస్సి వర్గీకరణ జరిగితే రిజర్వేషన్లు కోల్పోయి విద్య ఉద్యోగ అవకాశాలు కొల్పోతమని తెలిపినారు.డా బి ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ లో అవమానిచ్చిన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా అంతు చూస్తామని హేంచారిచ్చారు. రాజ్యాంగం ద్వారా ఎన్నికైన అమిత్ షా తప్పు ఒప్పుకొని డా బి ఆర్ అంబేద్కర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు జూపాక సుధీర్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలతో మన భావితరాలకు బాటలు వేసుకోవడమే లక్ష్యంగా ఎస్సి వర్గీకరణ పట్ల ప్రభుత్వాల తిరుమారే వరకు పట్టుదలతో ఉద్యమించాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీకి పదోన్నతి పత్రలను అందించారు.

మాల మహానాడు సంఘం ఆధ్వర్యంలో జాతీయ, రాష్ట్ర మాల నాయకులను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షులు ముత్తమల పుల్లయ్య,జాతీయ కార్యదర్శి కాసర్ల యాదగిరి, రాష్ట్ర ఉప అధ్యక్షులు సొగల కిష్టయ్య,పురుషోత్తం, రాష్ట్ర కార్యదర్శి దేవరపల్లి మధుబాబు, జిల్లా అధ్యక్షులు దుంద్ర శ్రీనివాస్, మండల అధ్యక్షులు పళ్ళెం పురుషోత్తం, రత్నం సుధాకర్, నాగరాజు ప్రధాన కార్యదర్శి మేకల హన్మంతు మండల కమిటీ నాయకులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

## మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళి



**అనంతగిరి: డిసెంబర్ 27** భారతదేశ మాజీ ప్రధానమంత్రి డాక్టర్ మన్మోహన్ సింగ్ మరణం పట్ల అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ విచారం వ్యక్తం చేస్తూ ,వారి చిత్రపటానికి పూలమాల వేసి మన్మోహన్ సింగ్ కి ఘన నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ భౌతికంగా వారు దూరం అయినా, మన్మోహన్ సింగ్ తీసుకువచ్చిన సంస్కరణలు మరియు చట్టాల రూపంలో భారతదేశ అభివృద్ధిలో సజీవంగా ఉంటారని. నాటి ప్రధాని పీవీ నరసింహారావు నేతృత్వంలో ఆర్థిక మంత్రి గా గొప్ప ప్రణాళికలను రచించి, వాటిని అమలుచేసి, ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించారని,2004 నుండి 2014 వరకు భారత ప్రధానమంత్రిగా ప్రపంచ వేదిక పై భారతదేశాన్ని ఒక మహోన్నత శక్తిగా నిలబెట్టారని,ప్రధానమంత్రిగా తెలంగాణను ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసి, తెలంగాణ ప్రజల కలను సాకారం చేశారని,కేవలం భారతదేశమే కాదు ప్రపంచ ఆర్థిక వ్యవస్థను అర్థం చేసుకున్న గొప్ప మేధావి మన్మోహన్ సింగ్ అన్నారు. శాంతియుత విధానాలు, ప్రగతిశీల దృక్పథం భారతదేశానికే కాదు, ప్రపంచం మొత్తానికి మేలు చేస్తున్నాయని,ఒక రాజనీతిజ్ఞుడు, పండితుడు, మౌన ముని, మేధావి, ఆర్థికవేత్త, దూరదృష్టి గల నాయకుడు, దేశం గర్వించదగ్గ ఒక గొప్ప వారసుడిని కోల్పోయామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ చుందూరి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేగ కొండయ్య, అనంతగిరి మాజీ ఎంపీటీసీ ఈదుల కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మీడియా కమ్యూనికేషన్ స్టేట్ కోఆర్డినేటర్ నెల్లూరి వినయ్, అనంతగిరి పిఏసిఎస్ డైరెక్టర్ బోడిపూడి సత్యనారాయణ, మొగలైకోట గ్రామ శాఖ సింగారెడ్డి కిరణ్ రెడ్డి, వాయిల సింగారం గ్రామ శాఖ కంటూ వేణు, బొజ్జగూడెం తండా గ్రామ శాఖ ధరావత్ సైదులు, ఖానాపురం గ్రామ శాఖ కనగాల వీరయ్య, యూత్ మండల ప్రధాన కార్యదర్శి నాగేంద్రబాబు, యూత్ కార్యదర్శి ఆకారపు నరేంద్ర, మండల కార్యదర్శి గద్దె రామారావు, కీతా లక్ష్మీనారాయణ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రామీణ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే ఆటల పోటీలుఇవాంజలిస్ట్ వి మధు



**గరిడేపల్లి : డిసెంబర్ 27, :**గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ క్రీడా పోటీలను ప్రభుత్వం నిర్వహిస్తోందని ఇవాంజలిస్ట్ వి మధు అన్నారు. రామచంద్రపురంలోని అంగాన్వాడి పాఠశాల మైదానంలో కబడ్డీ కోకో దస్తి కబడ్డీ మొదలైన పోటీలలో గెలు పొందిన చిన్నారులకు బహుమతులు అంది ంచారు. ఈ సందర్భంగా ఇవాంజలిస్ట్ వి మధు మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీ య స్థాయిలో క్రీడాకారులను తీర్చిదిద్దాలన్న సంకల్పంతో రామచంద్రపురం అంబేద్కర్ కాలనీ లో గేమ్స్ నిర్వహిస్తోందన్నారు. స్వతహాగా ఫుట్‌బాల్ క్రీడాకారుడైన సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలను, క్రీడాకారుల ను ప్రోత్సహించడంలో భాగంగా రాష్ట్రంలో క్రీడా యూని వర్సిటీని సైతం ఏర్పాటు చేయబోతున్నారన్నారు. గత టిఆర్ఎస్ బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను పూర్తిగా విస్మరిం చిం దన్నారు. క్రీడలకు, క్రీడాకారులకు నిలయంగా రామచంద్రపురం గ్రామం పేరుగావించాలని నేడూ ఎంతో మంది ఈ క్రీడల ద్వారా ఉద్యోగ అవశాశాలు పొందారన్నారు. అందులో భాగ ం గానే నేడూ రామచంద్రపురం గ్రామంలోని అంబేద్కర్ కాలనీలో విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని ఆ విధంగా రాష్ట్ర స్థాయిలో సత్తా చాటాలని ఇవాంజలిస్ట్ వి మధు అన్నారు.

## ఎంపికైన లబ్ధిదారులకు ఎస్టీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి



**గార్ల: డిసెంబర్ 27:** శుక్రవారం గార్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కు వినతి పత్రం అందజేసిన అనంతరం బహుజన సమాజ్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు అజ్మీర వెంకన్న నాయక్ మాట్లాడుతూ ఇల్లెందు నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ఐదు మండలాలలో ఆయా గ్రామ పంచాయతీలలో లక్కీ లాటరీ ద్వారా నియామకమైన ట్రైకార్లోన్ లబ్ధిదారులకు యూనిట్ ప్రకారం రుణాలు వెంటనే మంజూరు చేయాలని,గత ప్రభుత్వ హయాంలో పట్టించుకోని సందర్భాలు చూశాం.. కనీసం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా నిర్లక్ష్యం వహించకుండా వెంటనే రుణాలందే విధంగా చేయాలని, లేనియెడల వచ్చే స్థానిక ఎన్నికలలో ఓటు రూపంలో గుణపాఠం ప్రజలు చెపుతారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే స్థానికంగా ఉన్నటువంటి గార్ల ఎంపీడీవో దృష్టికి ఎన్నోసార్లు తీసుకెళ్లినప్పటికీ నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇప్పటికైనా ఈ విషయంలో చొరవ తీసుకొని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే మంజూరు అయ్యేవిధంగా సహకరించాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య ను కోరారు. ఈ కార్యక్రమంలో సంపత్, నరేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆస్ట్రేలియా భారత్ నాలుగో టెస్టులో భారత్‌కు మళ్లీ దెబ్బ..

మెల్‌బోర్న్ వేదికగా భారత్, ఆస్ట్రేలియా మధ్య బాక్సింగ్ డే టెస్టు కొనసాగుతోంది. ఇరు జట్ల మధ్య ఐదు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌లో ఇది నాలుగో టెస్టు. ఈ క్రమంలో శుక్రవారం రెండో రోజు మ్యాచ్ కొనసాగుతుండగా, ప్రస్తుతం సిరీస్ 1-1తో సమంగా ఉంది.ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్ 474 పరుగుల వద్ద ముగిసింది. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా జట్టులో తొలి ముగ్గురు బ్యాట్స్‌మెన్ హాఫ్ సెంచరీలు సాధించారు. దీని తర్వాత స్టీవ్ స్మిత్ తన టెస్టు కెరీర్‌లో 34వ సెంచరీని నమోదు చేశాడు. కెప్టెన్ పాట్ కమిన్స్ 49 పరుగులతో ఇన్నింగ్స్ ఆడాడు. రెండో రోజు ఆస్ట్రేలియా ఆరు వికెట్లకు 311 పరుగుల వద్ద ఆట ప్రారంభించింది.ఈరోజు నాలుగు వికెట్ల కోసం భారత బౌలర్లు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. ఈరోజు ఆస్ట్రేలియా 163 పరుగులు చేసి, నాలుగు వికెట్లు కోల్పోయింది. 140 పరుగుల వద్ద స్మిత్ ఔటయ్యాడు. భారత్ తరఫున జస్ప్రీత్ బుమ్రా అత్యధికంగా నాలుగు వికెట్లు పడగొట్టాడు. కాగా, రవీంద్ర జడేజాకు మూడు వికెట్లు దక్కాయి. ఆకాశ్‌దీప్‌కి రెండు వికెట్లు లభించగా, సుందర్‌కు ఒక వికెట్



దక్కింది.టీమిండియాకు మొదటి దెబ్బఈ క్రమంలోనే మళ్లీ ఆటకు దిగిన భారత్ ఆటగాళ్లకు ఎనిమిది పరుగుల స్కోరులో తొలి దెబ్బ తగిలింది. ఓపెనర్‌గా రోహిత్ శర్మ విఫలమయ్యాడు. ఈ మ్యాచ్‌కు యశస్వితో కలిసి ఓపెనింగ్ చేశాడు. రెండో ఓవర్‌లో పాట్ కమిన్స్ వేసిన బంతికి బోలాండ్ క్యాచ్ ఔట్ అయ్యాడు. రోహిత్ మూడు పరుగులు మాత్రమే చేశాడు. రోహిత్ ఓపెనింగ్ కారణంగా శుభ్‌మన్ గిల్‌ను జట్టు నుంచి తప్పించారు. అయితే హిట్‌మ్యాన్ ఇప్పుడు ఫ్లాప్ అని మరోసారి రుజువైంది. ఈ క్రమంలోనే మూడో స్థానంలో బ్యాటింగ్‌కు దిగిన రాహుల్ 24 పరుగులు చేసి ఔటయ్యాడు. దీంతో ప్రస్తుతం క్రీజులో యశస్వి ఉండగా, టీమిండియా స్కోర్ రెండు వికెట్ల నష్టానికి 51 పరుగులు.గొడవ జరిగిందా.తొలిరోజు మైదానంలో విరాట్ కోహ్లి, సామ్ కాన్‌స్టాస్ మధ్య గొడవ జరిగింది. కానీ కాన్స్టాస్ పెద్దగా పట్టించుకోలేదని, ఆస్ట్రేలియన్ ఇన్నింగ్స్ పదో ఓవర్ తర్వాత ఆటగాళ్లు ఎదురుగా వెళుతుండగా కోహ్లీ, కాన్స్టాస్ భుజాలు ఢీకొన్నాయని చెప్పాడు. ఆట ముగిసిన అనంతరం కాన్స్టాస్ మాట్లాడుతూ.. కోహ్లి తనను ఉద్దేశ్యపూర్వకంగా ఢీకొట్ట లేదని చెప్పాడు. విరాట్ కోహ్లి అనుకోకుండా నన్ను ఢీకొట్టాడని వెల్లడించారు. క్రికెట్‌లో ఇదంతా సాధారణంగా జరుగుతూనే ఉంటుందన్నారు.టిక్కెట్ల సేల్..బాక్సింగ్ డే టెస్ట్‌లో మొదటి రోజు రికార్డు స్థాయిలో 87242 మంది ప్రేక్షకులు మెల్‌బోర్న్ క్రికెట్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. రెండు జట్ల మధ్య టెస్టు క్రికెట్‌లో వన్డే హాజరు కావడం కొత్త రికార్డు. నాలుగో టెస్టు తొలిరోజు టిక్కెట్లు మ్యాచ్‌కి రెండు వారాల ముందే అమ్ముడుపోయాయి.

## జైస్వాల్, కోహ్లీ, ఆకాశ్ ఔట్.. ఇండియా 164/5



**మెల్‌బోర్న్:** మెల్‌బోర్న్ టెస్టు రెండో రోజు మూడవ సెషన్‌లో అనూహ్య పరిణామం చోటుచేసుకున్నది. ఆఖరి క్షణాల్లో వరుసగా ఇండియా మూడు వికెట్లను కోల్పోయింది. హాఫ్ సెంచరీ చేసిన జైస్వాల్ రనౌట్ అయ్యాడు. ఆ తర్వాత బోలాండ్ బౌలింగ్‌లో కోహ్లీ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. 153 రన్స్‌కు రెండు వికెట్లు కోల్పోయి.. స్థిరంగా ఆడుతున్నట్లు కనిపించిన ఇండియా అకస్మాత్తుగా మరో రెండు వికెట్లను చేజార్చుకున్నది.
నైట్‌వాచ్‌మెన్‌గా వచ్చిన ఆకాశ్ దీప్ కూడా పెవిలియన్ బాటపట్టాడు. 13 బంతులు ఆడిన అతను డకౌట్ అయ్యాడు. ప్రస్తుతం పంత్, జడేజా క్రీజ్‌లో ఉన్నారు.మూడవ వికెట్‌కు కోహ్లీ, జైస్వాల్ మధ్య 102 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. జైస్వాల్ రనౌట్ అయిన కొన్ని బంతుల తేడాలోనే కోహ్లీ ఔటయ్యాడు. జైస్వాల్ 82, కోహ్లీ 36 రన్స్ చేసి నిష్క్రమించారు. నైట్‌వాచ్‌మెన్ ఆకాశ్ దీప్ డకౌట్ అయ్యాడు. బోలాండ్ అతన్ని ఔట్ చేశాడు. టీ బ్రేక్‌కు ముందు రాహుల్, రోహిత్ ఔటయ్యారు. ఆస్ట్రేలియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 474 రన్స్ స్కోర్ చేసిన విషయం తెలిసిందే. దీంతో రెండో రోజు ఆట ముగిసే సమయానికి.. ఇండియా 5 వికెట్ల నష్టానికి 164 రన్స్ చేసింది. పంత్ 6, జడేజా 4 రన్స్‌తో క్రీజ్‌లో ఉన్నారు.

# పంతం నెగ్గించుకున్న ఆసీస్.. 11 మంది కలసి మరీ..



ఆస్ట్రేలియా జట్టు పంతం పడితే వదలదు. టార్గెట్ చేసి మరీ కొట్టడం కంగారూల స్టైల్. మరోసారి ఇది రుజువైంది. తాము గురిపెడితే వదలమని, గుంపుగా వెళ్లైనా కొట్టేస్తామని ప్రూవ్ చేసింది ఆసీస్. ఓ భారత స్టార్ బ్యాటర్‌ను భయపెట్టి ఔట్ చేసింది. ఆ బ్యాటర్ మరెవరో కాదు.. కేఎల్ రాహుల్. బాక్సింగ్ డే టెస్ట్‌లో రాహుల్‌ను లక్ష్యంగా చేసుకొని కంగారూ ఆటగాళ్లంతా సమష్టిగా ముందుకు కదిలారు. ఇతర వికెట్ల కంటే అతడ్నే మెయిన్ ఫోకస్ చేశారు. రాహుల్ పెవిలియన్ చేరే వరకు వాళ్లు విశ్రమించలేదు. ఆ తర్వాత హమ్మయ్యా.. అంటూ రిలాక్స్ అయ్యారు. అంతలా రాహుల్‌ను ఆసీస్ టార్గెట్ చేయడానికి రీజన్ ఏంటి? అనేది ఇప్పుడు చూద్దాం..
సైంధవుడిలా అడ్డుపడతాడని..బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ ఆసాంతం ప్రతి భారత బ్యాటర్‌కు వేర్వేరు స్కెచ్‌లు వేసుకొని గ్రౌండ్‌లోకి దిగుతోంది ఆస్ట్రేలియా. ఆ ప్లాన్స్‌ను పర్ఫెక్ట్‌గా ఎగ్జిక్యూట్ చేస్తూ అనుకున్నది సాధిస్తోంది. ఉదాహరణకు విరాట్ కోహ్లీకి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీస్, రిషబ్ పంత్‌కు బౌన్సర్లు, రోహిత్ శర్మకు హార్డ్ లెంగ్త్ డెలివరీస్ వేస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నారు. అలాగే రాహుల్ కోసం భారీ వ్యూహాలు పన్నారు. అయితే అతడు కంగారూల వ్యూహాలను ఎక్కడికక్కడ చిత్తు చేస్తూ వస్తున్నాడు. తొలి టెస్టులో రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి 100కు పైగా పరుగులు చేశాడు. ఓవరాల్‌గా ఈ సిరీస్‌లో 259 పరుగులతో సెకండ్ హయ్యెస్ట్ స్కోరర్‌గా కొనసాగుతున్నాడు. సిరీస్ ఇంకా ఆసీస్ వశం కాకుండా సైంధవుడిలా అడ్డుపడుతున్నాడు. అందుకే ఇవాళ ఆసీస్ టీమ్‌లోని 11 మంది కలసి రాహుల్‌ను టార్గెట్ చేశారు.పుట్టి ముంచుతాడనే భయం!రాహుల్‌ను క్రీజులో కుదురుకోనివ్వకుండా ఆసీస్ ఆటగాళ్లు తీవ్ర ప్రయత్నాలు చేశారు. ఓపెనర్‌గా రాణిస్తున్నా నిన్ను వన్‌డౌన్‌లోకి ఎందుకు పంపారంటూ నాథన్ లియాన్ అతడ్ని స్లెడ్జ్ చేశాడు. కమిన్స్ బౌలింగ్‌లో కేఎల్ ప్యాడ్స్‌కు బంతి తగలగానే.. ఔట్ అంటూ కంగారూ ప్లేయర్లంతా గట్టిగా అప్పీల్ చేశారు. ఇలా కేఎల్ ఆడుతున్నంత సేపు అటు బౌలర్లు నిప్పులు చెరిగే బంతులు, ఇటు ఫీల్డర్లు అప్పీల్స్, స్లెడ్జ్ చేసుకుంటూ అతడ్ని తీవ్రంగా ఇబ్బంది పెట్టారు. ఎట్టకేలకు అనుకున్నది సాధించారు. రాహుల్ 24 పరుగులు చేసి పెవిలియన్ చేరగానే సంతోషంలో మునిగి పోయారు. అతడు క్రీజులో ఉంటే భారత్‌ను కాపాడతాడని, తమ పుట్టి ముంచుతాడని తెలిసే టార్గెట్ చేసి మరీ కొట్టారు కంగారూలు.

## మన్మోహన్ సింగ్‌కు టీమ్‌ఇండియా ఘన నివాళి.. నల్ల బ్యాండ్‌లతో బరిలోకి



భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖులు మాజీ ప్రధాని మృతి పట్ల సంతాపం తెలియజేస్తున్నారు. ప్రస్తుతం మెల్‌బోర్న్‌లో ఉన్న భారత క్రికెట్ జట్టు సైతం మన్మోహన్‌కు నివాళులర్పించింది.ఆయన గౌరవార్థం మెల్‌బోర్న్ టెస్ట్‌లో రెండో రోజు టీమ్ ఇండియా ఆటగాళ్లంతా చేతికి నల్లబ్యాండ్‌లు ధరించి బరిలోకి దిగారు. ఈ మేరకు ఆటగాళ్లు నల్ల బ్యాండ్‌లతో ఉన్న ఫొటోలను బీసీసీఐ ఎక్స్ వేదికగా పోస్టు చేసింది. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతోంది.మెల్‌బోర్న్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ రెండో రోజు టీమ్ ఇండియా రెండు వికెట్లు కోల్పోయి 103 పరుగులు చేసింది. ఓపెనర్ జైశ్వాల్ ఆఫ్ సెంచరీ చేశారు. ఆస్ట్రేలియా 474 రన్స్‌కు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఆలౌటైంది.

# వాటే షాట్ కోహ్లీ.. కడుపు నిండిపోయింది బంగారం

కవర్ డ్రైవ్.. క్రికెట్‌లో అత్యంత క్లిష్టమైన షాట్లలో ఒకటి. తోపు క్రికెటర్లు కూడా తడబడే షాట్ ఇది. సచిన్ టెండూల్కర్ లాంటి కొందరు దిగ్గజాలు మాత్రమే గొప్పగా ఆడే షాట్. కవర్ డ్రైవ్ అంటే ఆషామాషీ కాదు. బంతి వేగం, స్వింగ్, లెంగ్త్, గాలిలో దాని దశను పర్ఫెక్ట్‌గా అంచనా వేసి ఆడాల్సి ఉంటుంది. బ్యాట్‌తో పాటు శరీరాన్ని బంతికి దగ్గరగా తీసుకెళ్లి ఫీల్డర్ల మధ్య సందులో నుంచి బౌండరీ లైన్ దాటించాలి. బంతిని బాదేటప్పుడు బ్యాట్, బాడీ సమతూకంతో ఉండాలి. బ్యాట్ అండ్ ఐ కో-ఆర్డినేషన్, పోస్టర్ అన్నీ పర్ఫెక్ట్‌గా ఉండాలి. ఇవన్నీ కుదిరితే కవర్ డ్రైవ్ క్లాసిక్‌గా మారుతుంది. ఈ షాట్ కొట్టడంలో తనకు ఉన్న టాలెంట్‌ను మరోమారు ప్రూవ్ చేశాడు టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. బాక్సింగ్ డే టెస్ట్‌లో స్టన్నింగ్ కవర్‌డ్రైవ్‌తో అందర్నీ మెస్మరైజ్ చేశాడు.
వాటే టైమింగ్..ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్ ఓవర్‌లో కోహ్లీ బ్యూటిఫుల్ కవర్ డ్రైవ్ బాదాడు. బంతి పడిన వెంటనే తన



శరీరాన్ని కాస్త ముందుకు వంచి దానికి చేరువగా తీసుకెళ్లాడు. బాల్‌ను నిశితంగా గమనిస్తూ పర్ఫెక్ట్ టైమింగ్‌తో ఫోర్‌గా మలిచాడు. ఆ సమయంలో బంతి మీద అతడి ఫోకస్, టెక్నిక్, బాడీ బ్యాలెన్స్ హైలైట్ అనే చెప్పాలి. ఈ మ్యాచ్‌లో ఈ షాట్‌తో పాటు మరో మూడ్నాలుగు మంచి షాట్లు ఆడాడు విరాట్. అయితే ఈ కవర్ డ్రైవ్ ఇన్నింగ్స్‌కు హైలైట్‌గా నిలిచింది. ఇది చూసిన నెటిజన్స్ వాటే షాట్.. కడుపు నిండిపోయింది బంగారం అంటూ కింగ్‌ను మెచ్చుకుంటున్నారు.వింటేజ్ విరాట్‌లా..కవర్ డ్రైవ్ అంటే ఇదీ.. ఇలాగే కొట్టాలి అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఒక్కసారిగా వింటేజ్ విరాట్‌ను గుర్తుచేశాడని ప్రశంసిస్తున్నారు. కెరీర్ పీక్ ఫామ్‌లో ఉన్న సమయంలో ఆఫ్ సైడ్ పడిన బంతుల్ని అతడు కవర్ డ్రైవ్‌లుగా మలిచే తీరు గుర్తుకొస్తోందని అభిమానులు అంటున్నారు. అయితే మెల్‌బోర్న్ టెస్ట్‌లో విరాట్ 36 పరుగులు చేసి ఔట్ అవడం నిరాశపర్చిందని చెబుతున్నారు. బిగ్ నాక్‌కు అంతా రెడీ అనుకున్న టైమ్‌లో బోలాండ్‌కు వికెట్ సమర్పించుకున్నాడని.. అప్పటిదాకా పడిన కష్టం అంతా బూడిదలో వేసిన పన్నీరులా మారిందని కామెంట్స్ చేస్తున్నారు. సెకండ్ ఇన్నింగ్స్‌లో విరాట్ ఫుల్ ఫామ్‌ను చూస్తామని ఆశిస్తున్నారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న పీవీ సింధు దంపతులు



తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని భారత స్టార్ బ్యాడ్మింటన్ ప్లేయర్ పీవీ సింధు దర్శించుకున్నారు. తన భర్త వెంకట దత్తసాయి ఇతర కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం ఉదయం శ్రీవారి సేవలో పాల్గొన్నారు. ఉదయం ఆలయానికి చేరుకున్న సింధు దంపతులకు తితిదే అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా సింధు దంపతులు స్వామి వారి అభిషేక సేవలో పాల్గొన్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వారికి పండితులు ఆశీర్వచనం చేశారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు, చిత్రపటం అందజేశారు.కాగా, పీవీ సింధు వెంకట దత్తసాయి వివాహం ఈనెల 22న ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. రాజస్థాన్ ఉదయ్‌పూర్‌లోని ఓ సరస్సులో 21 ఎకరాల్లో విస్తరించిన ఒక దీవిలో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో
ఈ జంట ఒక్కటైంది. ఇక పెళ్లికి సంబంధించిన ఫొటోలను కూడా సింధు సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో గ్రాండ్‌గా రిసెప్షన్ కూడా జరిగింది. పెళ్లి, రిసెప్షన్‌కు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

## కేఎల్ రాహుల్ క్లీన్‌బౌల్డ్..



**మెల్‌బోర్న్:** బాక్సింగ్ డే టెస్టు రెండో రోజు భారత్ .. రెండో సెషన్‌లో రెండు వికెట్లు కోల్పోయింది. టీ బ్రేక్‌కు ముందు చివరి బంతికి కేఎల్ రాహుల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. అప్పటి వరకు మంచి షాట్లు ఆడిన రాహుల్.. ఒక్కసారిగా తన వికెట్లను సమర్పించుకున్నాడు. ప్యాట్ కమ్మిన్స్ వేసిన స్ట్రెయిట్ బంతిని రాహుల్ ఆడలేకపోయాడు. 42 బంతుల్లో మూడు ఫోర్ల సహాయంతో 24 రన్స్ చేశాడు రాహుల్. మెల్‌బోర్న్ టెస్టులో ఓపెనింగ్ వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ కేవలం మూడు వికెట్లకే నిష్క్రమించాడు. మూడవ సెషన్‌లో ఇండియా ప్రెజర్‌లో పడిపోయే అవకాశం ఉన్నది. అయితే మరో ఓపెనర్ జైస్వాల్ మాత్రం 23 రన్స్ చేసి క్రీజ్‌లో ఉన్నాడు.

# టీమిండియా కొంపముంచిన జైస్వాల్.. ఆసీస్ నెత్తిన పాలు పోశాడు

భలే ఆడుతున్నారు, కంగారూలను చావబాదుతున్నారు.. ఇక మ్యాచ్ మనదే అని అంతా అనుకున్నారు. మనల్ని ఎవడ్రా ఆపేది అంటూ కాలర్ ఎగరేశారు. కానీ ఒకే ఒక్క తప్పుతో భారత్ పుట్టి ముంచాడు యశస్వి జైస్వాల్. అన్నీ సవ్యంగా సాగుతున్న సమయంలో ఆస్ట్రేలియా నెత్తిన పాలుపోశాడు. దీంతో బాక్సింగ్ డే టెస్ట్ రెండో రోజు ఆటలో పైచేయిగా ఉన్న టీమిండియా కాస్తా గేమ్ ముగిసేసరికి దిక్కుతోచని స్థితికి చేరుకుంది. చేతిలోకి వచ్చిన మ్యాచ్ దాదాపుగా జారిపోయింది. ఏదైనా అద్భుతం జరిగితే తప్ప రోహిత్ సేనను ఓటమి బారిన పడకుండా కాపాడటం క్లిష్టతరంగా మారింది. అసలు జైస్వాల్ చేసిన ఆ కాస్ట్లీ మిస్టేక్ ఏంటి అనేది ఇప్పుడు చూద్దాం..
సమన్వయ లోపం భారత్‌కు శాపంమెల్‌బోర్న్ టెస్ట్‌లో ఓపెనర్‌గా వచ్చిన కెప్టెన్ రోహిత్ శర్మ (3) త్వరగా ఔట్ అయ్యాడు. వన్‌డౌన్‌లో దిగిన కేఎల్ రాహుల్ (24) క్రీజులో



సెటిల్ అయ్యాక వికెట్ పారేసుకున్నాడు. దీంతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాల్సిన బాధ్యత సీనియర్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (36)తో పాటు మరో ఓపెనర్ జైస్వాల్ (82) మీద పడింది. వీళ్లిద్దరూ బాధ్యతాయుతంగా ఆడుతూ మూడో వికెట్‌కు 102 పరుగులు జోడించారు. దీంతో 2 వికెట్లకు 153 పరుగులతో పటిష్ట స్థితిలో కనిపించింది టీమిండియా. ఈ సమయంలో సమన్వయ లోపం మెన్ ఇన్ బ్లూకు శాపంగా మారింది. అవసరం రన్‌కు ప్రయత్నించి జైస్వాల్ జట్టు ఫ్లిక్ చేసిన జైస్వాల్ రన్ కోసం ప్రయత్నించాడు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# హరిహరవీరమల్లులో పాట పాడిన పవన్ కల్యాణ్.. సాంగ్ లాంచ్ టైం ఫిక్స్..!



టాలీవుడ్ యాక్టర్ పవన్ కళ్యాణ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ హరిహరవీరమలు. పవన్ కళ్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న ఈ చిత్రానికి జ్యోతికృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ మూవీలో ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ మూవీ రెండు పార్టులుగా రానుండగా.. హరిహరవీరమల్లు పార్ట్ 1 మార్చి 28న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. కాగా న్యూ ఇయర్ కానుకగా మేకర్స్ ఏదైనా అప్‌డేట్ అందిస్తారేమోనని చూస్తున్న అభిమానులు, మూవీ లవర్స్ కోసం అదిరిపోయే వార్త నెట్టింట వైరల్ అవుతోంది. హరిహరవీరమల్లు ఫస్ట్ సింగిల్‌ను జనవరి 1న మధ్యాహ్నం 12 గంటలకు లాంచ్ చేయబోతున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు ఈ పాటను పవన్ కళ్యాణ్ పాడటం విశేషం. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లో కూడా పవన్ కళ్యాణ్ వాయిస్‌తో పాట ఉండబోతుందట. ఇప్పటికే పవన్ కళ్యాణ్ పాడిన పాటలు సూపర్ హిట్‌గా నిలువడమే కాదు.. బాక్సాఫీస్ వద్ద సూపర్ హైప్ క్రియేట్ చేశాయి.మరి పీరియాడిక్ డ్రామాకు స్టార్ యాక్టర్ వాయిస్ ఎలాంటి బజ్ క్రియేట్ చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ మూవీలో బాలీవుడ్ నటుడు, దర్శక నిర్మాత అనుపమ్ ఖేర్, అర్జున్ రాంపాల్, నర్గీస్ ఫక్రీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లెజెండరీ మ్యూజిక్ డైరెక్టర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.క్లైమాక్స్‌లో వచ్చే రెడ్ డ్రెస్ ఫైట్‌ను 42 రోజులపాటు చిత్రీకరించినట్టు ఇప్పటికే వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఇక ఇంట్రో సాంగ్, టైగర్ ఫైట్, మహల్ యాక్షన్ పార్ట్, కుస్తీ ఫైట్ సీన్, చార్మినార్ యాక్షన్ సన్నివేశాలు, ప్రీ ఇంటర్వెల్, ఇంటర్వెల్ భారీ యాక్షన్ సీక్వెన్స్, క్లైమాక్స్ వార్ సీన్ అభిమానులకు గూస్ బంప్స్ తెప్పించబోతున్నాయట.

## మహిళలెవరూ సీఎం సమావేశానికి అవసరం లేదు.. హాట్ టాపిక్‌గా పూనమ్ కౌర్ కామెంట్స్



ఇండస్ట్రీలో ఉన్న సమస్యలపైనే కాకుండా సామాజిక అంశాలపై ఎప్పుటికపుడు గొంతు వినిపించే నటీమణుల్లో టాప్‌లో ఉంటుంది పూనమ్ కౌర్ సోషల్ మీడియాలో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉందని తెలిసిందే. ఈ భామ ఎప్పుడు ఏదో ఒక కామెంట్ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. మహిళలెవరూ సీఎం సమావేశానికి వెళ్లేంత ముఖ్యమేం కాదంటోంది పూనమ్ కౌర్. ఈ మేరకు పూనమ్ కౌర్ ఎక్స్‌లో ట్వీట్ చేసింది.సీఎంతో సమావేశానికి మహిళలెవరూ కూడా ముఖ్యమైన వ్యక్తులుగా పరిగణించబడలేదు. ఎందుకంటే మహిళలకు ఎలాంటి సమస్యలుండవు. వ్యాపార సంబంధ విషయాలు, హీరోకు సమస్యలు వచ్చినప్పుడు మాత్రం పరిశ్రమ నిలబడుతుంది. కానీ మహిళలెవరికీ సమస్య ఉండదు.. అంటూ తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించింది పూనమ్ కౌర్. ఈ కామెంట్స్ సినీ ప్రముఖులతో భేటిను ఉద్దేశించి చేసినవేనంటూ పలువురు నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. మరి ఈ కామెంట్స్‌పై ఎవరెలా స్పందిస్తారనేది చూడాలి.

# మాస్ యాక్షన్ డ్రామా.. కిచ్చా సుదీప్ మ్యాక్స్ ఎలా ఉందంటే..?

కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన, కబ్జా సినిమాల తర్వాత నటించిన సినిమా మ్యాక్స్ ఈగ సినిమాతో తెలుగులో సూపర్ ఫ్యాన్ బేస్ సంపాదించుకున్న ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ కబ్జా సినిమా తర్వాత మ్యాక్స్‌తో తెలుగు ప్రేక్షకుల ముందుకొచ్చాడు. విజయ్ కార్తికేయన్ డైరెక్షన్ (డెబ్యూ)లో యాక్షన్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ మూవీ తెలుగు వెర్షన్ నేడు గ్రాండ్‌గా విడుదలైంది. మరి సుదీప్ అభిమానులు, యాక్షన్ మూవీ లవర్స్‌కు కావాల్సిన ఎలిమెంట్స్ ఉన్నాయా..? ఇంతకీ సినిమా నెటిజన్లు ఏమంటున్నారో ఓ లుక్కేస్తే..బలమైన మాస్ యాక్షన్ డ్రామా..డెబ్యూ విజయ్ కార్తికేయన్ బలమైన మాస్ యాక్షన్ డ్రామాను అందించాడని.. గ్రిప్పింగ్‌గా సాగే స్క్రీన్ ప్లేతో కథను నడిపించాడని అంటున్నారు. సినిమాటోగ్రఫీ, సంగీతం, నిర్మాణ విలువలు, పర్‌ఫెక్ట్ ఎడిటింగ్‌తో హద్దులు దాటకుండా తీసిన వినోదభరితమైన యాక్షన్ సినిమా అని చెబుతున్నారు. కిచ్చా సుదీప్ నుండి సాలిడ్ పెర్ఫార్మెన్స్‌తో వచ్చిన డీసెంట్ యాక్షన్ డ్రామా. మాస్ యాక్షన్ సినిమాలను ఇష్టపడే




ప్రేక్షకులు చూడదగ్గ సినిమా. యాక్షన్ ప్రియులకు విజువల్ ఫీస్ట్‌లా ఉంటుందని నెటిజన్ల టాక్.ఈ సినిమాలో కిచ్చా సుదీప్ యాక్టింగ్, స్క్రీన్ ప్రజెంటేషన్, విజయ్‌కార్తికేయ డైరెక్షన్, స్క్రీన్‌ప్లే అజనీష్ బి లోక్‌నాథ్ బీజీఎం స్టోరీ టెల్లింగ్, స్క్రీన్ టైం పాజిటివ్ అంశాలు.. నెగెటివ్ అంశాలు ఏం లేవు. బాద్ షా బ్యాంగ్‌తో కమ్ బ్యాక్ ఇచ్చాడని ఓ నెటిజన్ కామెంట్ పెట్టాడు.ఒక రాత్రి జరిగే కథ. ఫస్ట్ హాఫ్ గ్రిప్పింగ్‌గా సాగుతుంది. సెకండాఫ్‌లో కిచ్చా సుదీప్ సాలిడ్ అండ్ మాస్ పర్‌ఫార్మెన్స్‌తో వన్ మ్యాన్ షోలా నడుస్తుంది. ట్విస్టులు, మలుపులు. మాస్ సాంగ్ అద్భుతంగా ఉన్నాయి. క్లైమాక్స్ సెగలు పుట్టించడం ఖాయం. అజనీష్ బీ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ టాప్ ప్లేస్‌లో ఉంటుందని మరో యూజర్ ట్వీట్ చేశాడు.మాస్ యాక్షన్ థ్రిల్లర్. ఫస్ట్ హాఫ్ మేకింగ్ బాగుంది. సెకండాఫ్‌లో సుదీప్ నుండి ప్రేక్షకులు ఆశించే ఫుల్‌మీల్స్ ఉంటాయి. సినిమాలో సస్పెన్స్ బాగా వర్కవుట్ అవడమే కాకుండా ప్రేక్షకులకు థ్రిల్లింగ్‌గా అనిపించేలా సాగుతుంది.పూర్తిగా ఖైదీ సినిమా స్ఫూర్తిగా తీసుకున్న తీసిన సినిమా ఇది. కనీసం 50 శాతం అయినా మ్యాచ్ అవ్వాలంటూ ఓ నెటిజన్ కామెంట్ పోస్ట్ చేశాడు.డైరెక్టర్ విజయ్ కార్తికేయన్‌కు ఇది డెబ్యూ సినిమా అంటే ఎవరూ నమ్మరు. కంటెంట్, ప్రజెంటేషన్‌తోపాటు ఎగ్జిక్యూషన్ బాగుంది.అభిమానులకు విజువల్ ఫీస్ట్‌లా అనిపించే సినిమా. ఎపిక్ యాక్షన్ సన్నివేశాలతో అభిమానులకు కనువిందులా అనిపించే సినిమా.


## థియేటర్లలో అదిరిపోయే రెస్పాన్స్.. ఓటీటీలోకి ఆర్‌ఆర్‌ఆర్ బిహైండ్ అండ్ బియాండ్

స్టార్ డైరెక్టర్ రాజమౌళి డైరెక్ట్ చేసిన ఆర్‌ఆర్‌ఆర్ గ్లోబల్ బాక్సాఫీస్‌ను ఏ రేంజ్‌లో షేక్ చేసిందో తెలిసిందే.. జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లీడ్ రోల్స్‌లో నటించగా.. బాలీవుడ్ బ్యూటీ అలియా భట్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది. అజయ్ దేవ్‌గన్, శ్రియా కీలక పాత్రల్లో నటించారు. కాగా ఈ మాగ్నమ్ ఓపస్‌పై జక్కన్న టీం డాక్యుమెంటరీ ఆర్‌ఆర్‌ఆర్ బిహైండ్ అండ్ బియాండ్ రూపొందించగా.. ఇప్పటికే విడుదల చేసిన ట్రైలర్ నెట్టింట వైరల్ అవుతోంది.ప్రేక్షకులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చింది. ఈ డాక్యుమెంటరీ ఇండియా వైడ్‌గా డిసెంబర్ 20న ఎంపిక చేయబడ్డ థియేటర్లలో విడుదలైంది. గంట 37 నిమిషాల రన్ టైంతో సాగే ఈ డాక్యుమెంటరీలో రూపొందించిన బిహైండ్ ది సీన్స్ కంటెంట్‌ను ఫుల్ ఎంజాయ్ చేస్తున్నారు మూవీ లవర్స్. కాగా ఇక పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా ఎంట్రీ ఇచ్చేసింది. ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్‌లో




స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మంచి స్పందన రాబట్టుకుంటున్న ఈ చిత్రం మరి నెట్‌ఫ్లిక్స్‌లో ఎలాంటి రెస్పాన్స్ తెచ్చుకుంటుందనేది ఆసక్తికరంగా మారింది.సినిమా కోసం తారక్, రాంచరణ్, జక్కన్న అండ్ టీం ఎంతలా కష్టపడిందో తెలియాలంటే డాక్యుమెంటరీ చూడాల్సిందే. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ నుంచి 2021లో విడుదలైన ఈ చిత్రం సూపర్ హిట్ బ్లాక్ బస్టర్‌గా ఇండస్ట్రీ రికార్డులను కొల్లగొడటమే కాకుండా ఆస్కార్ అవార్డును గెలుచుకుంది. ఆర్‌ఆర్‌ఆర్ మేకింగ్ స్టైల్ కొత్త దర్శకులకు ఎంతో స్ఫూర్తిగా నిలువనుందనడంలో ఎలాంటి సందేహం లేదు.

# మనం చేయగలం.. ట్రెండింగ్‌లో సమంత మార్నింగ్ మోటివేషన్




కష్టతర సమయాల్లో ఎలా ఉండాలో కొంతమంది సెలబ్రిటీలను చూసి నేర్చుకోవచ్చు. అలాంటి వారి జాబితాలో టాప్‌లో ఉంటుంది చెన్నై సుందరి సమంత సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఎప్పటికప్పుడు ఏదో ఒక పోస్ట్‌తో ఫాలోవర్లు, అభిమానుల్లో జోష్ నింపుతూంటుంది. తాజాగా ఉదయాన్నే మోటివేషన్ క్లాసులు చెబుతోంది.తాజాగా ఇన్‌స్టాగ్రామ్‌లో పెట్టిన పోస్ట్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. మార్నింగ్ మోటివేషన్.. మనం చేయగలం సామ్ మీ కలలను ఫాలో అవండి.. వాటికి మార్గం తెలుసు.. కొటేషన్‌ను హైలెట్ చేస్తూ.. బహుశా చూస్తూ కూర్చోవడం మంచిది. లేదంటే కాసేపు వేచి ఉండవచ్చు. బిజీ ప్రపంచంలో మీకు కావలసిందల్లా సాధారణ జీవితం. ప్రణాళిక లేకపోవడమనేది కూడా ప్రణాళికలో భాగమే కావచ్చు.. చక్కర్లు కొట్టడానికి.. హ్యాపీ హాలీడేస్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది.సమంత ఓ వైపు బెడ్‌పై దుప్పటి కప్పుకొని హాయిగా నిద్రపోతున్న స్టిల్.. మరోవైపు వర్కవుట్ స్టిల్‌ను షేర్ చేయగా.. ఇప్పుడీ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గతేడాది శాకుంతలం, ఖుషి సినిమాలతో ప్రేక్షకుల ముందుకొచ్చింది సామ్. ఆ తర్వాత హిందీలో వరుణ్ ధవన్‌తో సిటడెల్ వెబ్‌సిరీస్‌లో నటించింది.

## రెండు పార్టులుగా విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్.!





టాలీవుడ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండ, జెర్సీ ఫేమ్ గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్ లో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. 'వీడీ12' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రానుండగా విజయ్ దేవరకొండ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ సినిమా తెరకెక్కుతుంది. సితార ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై నాగవంశీ ఈ సినిమాను నిర్మిస్తున్నాడు.అయితే ఈ సినిమాకు సంబంధించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు నిర్మాత నాగవంశీ. ఆయన మాట్లాడుతూ.. వీడీ12 ప్రాజెక్ట్ రెండు పార్టులుగా రాబోతుందని ప్రకటించాడు. ఈ ఆలోచన సినిమా తీస్తున్న టైంలో రాలేదని.. షూటింగ్ స్టార్ట్ అవ్వకముందే ఈ ఆలోచన వచ్చినట్లు తెలిపాడు. అయితే ఈ రెండు పార్టులలో రెండు వేరు వేరు కథలు ఉంటాయని నాగవంశీ చెప్పుకోచ్చాడు. మరోవైపు ఈ సినిమాను వచ్చే ఏడాది మార్చిలో తీసుకురావడానికి ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాడు. ఒకవేళ ఆ టైంలో పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు ఉంటే తమ సినిమాను వాయిదా వేయనునట్లు చెప్పుకోచ్చాడు.

# సల్మాన్ ఖాన్ సికందర్ టీజర్ వాయిదా.. కారణమిదే..!

బాలీవుడ్ స్టార్ యాక్టర్ సల్మాన్ ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమాల్లో ఒకటి 'సికందర్' కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా 2025 ఈద్ కానుకగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. మేకర్స్ ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్‌ను ఇవాళ ఉదయం 11:07 నిమిషాలకు లాంచ్ చేయాల్సి ఉంది.

అయితే మాజీ ప్రధాని, ప్రముఖ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి కన్నుమూసిన విషయం తెలిసిందే. దేశమంతా సంతాపం ప్రకటిస్తున్న ఈ సమయంలో ఆయన మృతికి సంతాపంగా టీజర్ లాంచ్ ఈవెంట్‌ను వాయిదా వేస్తున్నాం. టీజర్‌ను రేపు ఇదే (ఉదయం




11:07) సమయానికి లాంచ్ చేస్తామని అధికారిక ఖాతాలో ట్వీట్ చేసింది నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్. సికిందర్‌లో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని నడియాద్వాలా గ్రాండ్‌సన్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సాజిద్ నడియాద్వాలా నిర్మిస్తుండగా.. సత్యరాజ్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. సమాజంలోని అవినీతి, నేరాలకు వ్యతిరేకంగా పోరాడే వ్యక్తి కథ నేపథ్యంలో ఈ సినిమా ఉండబోతుందని ఇన్‌సైడ్ టాక్.

## అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా



సంధ్య థియేటర్ ఘటనలో టాలీవుడ్ యాక్టర్ అల్లు అర్జున్ రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణ చేపట్టింది. ఈ విచారణకు అల్లు అర్జున్ వర్చువల్‌గా హాజరయ్యాడు. ఈ వ్యవహారంలో కౌంటర్ దాఖలు చేసేందుకు పీపీ కోర్టును సమయం కోరారు. ఈ కేసులో తదుపరి విచారణను కోర్టు వచ్చే సోమవారానికి వాయిదా వేసింది.గతంలో విధించిన 14 రోజుల రిమాండ్ నేటితో ముగియనుంది. అయితే ఇదే కేసులో అల్లు అర్జున్‌కు హైకోర్టు ఇప్పటికే మధ్యంతర బెయిల్ ఇచ్చింది.

పుష్ప2 సినిమా బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొకిసలాట ఘటనపై అరెస్టయిన అల్లు అర్జున్‌కు ఈ నెల 13న హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. నాలుగు వారాలపాటు ఈ బెయిల్‌ను మంజూరుచేసిన కోర్టు రూ.50 వేల వ్యక్తిగత బాండ్లు చంచల్‌గూడ జైలు సూపరింటెండెంట్‌కు సమర్పించాలని ఆదేశించింది.తొక్కిసలాటలో మరణించిన మహిళ భర్త ఫిర్యాదు మేరకు చిక్కడపల్లి పోలీసులు నమోదు చేసిన కేసులో అరెస్టు చేయకుండా బెయిల్ మంజూరు చేయాలంటూ అల్లు అర్జున్ దాఖలు చేసిన క్వాష్ పిటిసన్‌పై జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ఎదుట సుదీర్ఘ వాదనలు జరిగాయి. అల్లు అర్జున్‌తోపాటు సంధ్య థియేటర్ యజమానులు ఇద్దరికి మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. ఇంకా అరెస్ట్ కాని ఇతర నిందితుల్లో నలుగురు సంధ్య థియేటర్ యజమానులపై కఠిన చర్యలు తీసుకోరాదని పోలీసులకు ఉత్తర్వులను జారీచేశారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861